

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

వైఎస్ జగన్ మొదట చెప్పిన తమ విధ్వంస విధానాన్నే తాను, తన ప్రభుత్వం నిత్యం పాటిస్తున్నారు.మొదటి రోజు ప్రజా వేదిక కూల్చివేత నిర్ణయంతో మొదలైన రాష్ట్ర విధ్వంసం, నాలుగేళ్లు పూర్తి చేసుకుని 5వ ఏట అడుగు పెట్టింది.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# నేరాలు.. ఘోరాలు.. విద్వేషం.. విధ్వంసం

## నాలుగేళ్ల వైసీపీ పాలనపై టిడిపి ప్రజా చార్జ్‌షీట్

నేరస్తుల్ని కాపాడుతున్న జగన్ రెడ్డికి సిఎంగా కొనసాగే అర్హత లేదు

టిడిపి అధినేత చంద్రబాబు పై పలుమార్లు దాడులకు పాల్పడిన వైనం

రూ.2,27,500 కోట్ల ప్రజాధనం లూటీ

నాలుగేళ్లలో ప్రతి కుటుంబం పై రూ.7,86,413ల భారం

టిడిపి సోషల్ మీడియా కార్యకర్తలపై 150 పైగా అక్రమ కేసులు

365 మంది టిడిపి నేతలపై అక్రమకేసులు, కష్టోడియల్ టార్చర్

టిడిపి కేంద్ర కార్యాలయం పై దాడి

వివేకా హత్యకు సంబంధించి 'నీలి' మీడియా లో వికృత రాతలు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పై అసత్య ప్రచారాలు

ఎడారి, శ్మశానం అన్న అమరావతిలో సెంటు స్థలాలంటూ పేదలను మోసగిస్తున్న వైనం

చార్జ్‌షీట్ ను విడుదల చేసిన టిడిపి సీనియర్ నాయకులు





వైసీపీ అధికారం చేపట్టి సరిగ్గా నాలుగు సంవత్సరాలు పూర్తయింది. అదే రోజు రాష్ట్ర మనుగడకు ముప్పువాటిల్లే ధ్వంసరచనకు బీజం పడింది. భావితరాల భవిష్యత్ అగమ్యగోచరం అయింది. తెలుగుజాతి మనుగడ కత్తిమొనపై వుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నడూ చూడని విద్వేషం పురుడుపోసుకున్నది. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ స్వీయ రాజ్యాంగంతో రాజ్యాంగ వ్యవస్థలపైనే దాడి మొదలైంది. ఫలితంగా వ్యవస్థలు నిర్వీర్యమై రాజ్యాంగ ప్రసాదిత హక్కుల హననం నిత్యకృత్యమైంది. కుల, మత రహితంగా, నిష్పక్షపాతంగా పాలన చేస్తామని ప్రమాణం చేసిన బాధ్యతాయుత స్థానాలలో వున్న నాయకులే కులాల కుంపట్లు రాజేశారు. ప్రభుత్వానికి, రాజకీయానికి మధ్య వున్న లక్ష్మణ రేఖా చెరిగిపోయింది. రాజధాని (2లో)

(చార్జ్‌షీట్ పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

# కష్టాలు చూశా.. కన్నీళ్లు తుడుస్తా..



## నారా లోకేష్ భరోసా

ప్రజల కన్నీళ్లు తుడవడానికే భవిష్యత్తుకు గ్యారంటీ

పూర్తి మ్యానిఫెస్టో వస్తే వైసిపి దుకాణం బంద్

సంపద సృష్టికర్త చంద్రన్న, హామీలను అమలుచేస్తాం

అధికారంలోకి వచ్చాక కడప స్టీల్ ప్లాంట్ పూర్తిచేస్తాం

అయన డాక్టర్ కాదు. యాక్టర్ సుధీర్ రెడ్డి

జమ్మలమడుగు బహిరంగ సభలో నారా లోకేష్

యువగళం పాదయాత్రలో ప్రజల కష్టాలు చూసాను. కన్నీళ్లు తుడుస్తాను. నేను చూసిన ప్రజల కష్టాలను చంద్రన్న దృష్టికి తీసుకెళ్లాను, మీరు పడుతున్న ఇబ్బందుల గురించి తెలుసుకొని మహానాడులో భవిష్యత్ కు గ్యారెంటీ పేరుతో మన చంద్రన్న సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి (3లో)

చైతన్యరథం
https://www.telugudesam.org/



జగనాసురుడి విధ్వంసానికి నాలుగేళ్లు పూర్తి అయ్యిందని, ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన అరాచక పాలన, స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం జగన్ ఆడుతున్న జగన్నాటకంలో ఆంధ్రప్రదేశ్ అదోగతిపాలైంది

– బొండా ఉమామహేశ్వరావు, పొలిట్ బ్యూరో సభ్యులు

# థ్యాంక్యూ చంద్రన్నా..



తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల పండుగ అయిన మహానాడు వేధిక మీదుగా.. అధికారంలోకి వస్తే బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామని జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడంపై రాష్ట్ర వ్యాప్తంగా బీసీలు సంతోషం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితుల రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ బీసీ సెల్, బీసీ సాధికార సమితుల ఆధ్వర్యంలో 'థ్యాంక్యూ చంద్రన్న' పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా మహాత్మా జ్యోతీరావుపూలే, ఎన్టీఆర్, చంద్రబాబుకి పాలాభిషేకాలు నిర్వహించి కృతజ్ఞత తెలియజేశారు. రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకునే మేనిఫెస్టో తొలి విడతలోనే బీసీల కోసం నిర్ణయం తీసుకోవడం, బీసీల పట్ల తెలుగుదేశం పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. బీసీలకు ఆది నుండి అండగా నిలుస్తున్నది తెలుగుదేశమే. ఇప్పటికీ ప్రోత్సహించి ముందుండి నడిపిస్తున్నదీ తెలుగుదేశం, నారా చంద్రబాబు నాయుడే. ఎన్టీఆర్, చంద్రబాబు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తే జగన్ రద్దు చేశాడు. బీసీల కోసం ప్రత్యేకంగా సబ్ ప్లాన్ ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే. ఆదరణ లాంటి పథకాలతో చేతి వృత్తుల వారికి అండగా నిలుస్తున్నదీ తెలుగుదేశమే. జనగణన చేయాలని, కేంద్రంలో మంత్రిత్వ శాఖ ఏర్పాటు కావాలని తీర్మానించినదీ తెలుగుదేశం ప్రభుత్వమే. అదే స్ఫూర్తితో బీసీలపై జరుగుతున్న దాడుల నుండి రక్షణ కల్పించడం, వారికి వెన్నుదన్నుగా నిలవాలనే లక్ష్యంతో రక్షణ చట్టం ఏర్పాటుకు తీర్మానించడం హర్షణీయం అంటూ నేతలు కొనియాడారు.



## చరిత్ర సృష్టించనున్న చంద్రన్న బీసీ రక్షణ చట్టం : కొనకళ్ల నారాయణ రావు

మహానాడు వేదికగా బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం రూపొందిస్తామని నారా చంద్రబాబునాయుడు ప్రకటించడం చరిత్రలో నిలిచిపోనుందని మచిలీపట్టణం మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణరావు పేర్కొన్నారు. మచిలీపట్టణం పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో బీసీ నాయకులతో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ... చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ ప్రభుత్వంలో బీసీలపై దౌర్జన్యాలు దాడులు, అక్రమ కేసులు పెట్టడం పెరిగిపోయాయన్నారు. వందలాది బీసీ నేతలపై అక్రమకేసులు బనాయించడం, ఆర్థికంగా ఇబ్బదులకు గురిచేయడం, కక్ష సాధింపులకు పాల్పడుతుండటం పరిపాటుగా మారిందన్నారు. గతంలో అనేకమంది ముఖ్యమంత్రులు ఈ రాష్ట్రాన్ని పాలించినప్పటికీ ఇలాంటి కక్ష పూరిత పరిపాలన ఎప్పుడు చూడలేదు. అధికారంలోకి వచ్చిన దగ్గరనుండి నాలుగేళ్లుగా బీసీలను అణిచివేయడమే లక్ష్యంగా జగన్ రెడ్డి ప్రభుత్వం పెట్టుకుందని, గతంలో ఏ ప్రభుత్వం కూడా బీసీల పట్ల ఇంత క్రూరంగా వ్యవహరించలేదన్నారు. 28 మంది బీసీలను జగన్ ప్రభుత్వం హత్య చేయించిందన్నారు. 2600 మంది బీసీలపై తప్పుడు కేసులు పెట్టారు. 8 వేల ఎకరాలు బీసీల భూములు గుంజుకొన్నారు. బీసీలకు ఉన్న రిజర్వేషన్లను 34 శాతం నుండి 24 శాతానికి తగ్గించి బీసీలు 16,800 లకు పైగా పదవులు కోల్పోయ్యేలా చేశారు. బీసీలు పట్ల నిలువెల్లా విషం నింపుకొన్న ముఖ్యమంత్రిని తొలిసారి చూస్తున్నాము. జగన్ పాలనలో బీసీలు అత్యంత గడ్డు పరిస్థితులు ఎదురొంటున్నారు. పోలీసులే దొంగల్లా బిసి నాయకుల ఇళ్లపై పడి గోడలు దూకి తలుపులు పగలగొట్టి అరెస్టులు చేయడం దారుణమన్నారు. బీసీలు చేసిన నేరం ఏమిటి? ప్రభుత్వ ఆస్తులు దోచుకోలేదే? ఎవరిని మర్డర్ చెయ్యలేదే? ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షాల విధి అని అన్నారు. బీసీలను భయభ్రాంతులకు గురి చేస్తూ వందలాది మంది బీసీలపై దాడులు చేసి బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రతిపక్ష బీసీ నాయకులను వేధించడం జగన్ ప్రభుత్వానికి ఒక వికృత క్రీడగా మారిందని నారాయణరావు ధ్వజమెత్తారు. మాకు ఎదురులేదు, తిరుగులేదు అని విర్రవీగిన వారు కాలగర్భంలో కలిసిపోయిన వాస్తవాలు గుర్తించాలి. ఇలాంటి పరిస్థితులనుండి బీసీ లను రక్షించేందుకు నారా చంద్ర బాబు నాయుడు మహానాడు వేదికగా బీసీ ప్రత్యేక చట్టం తెచ్చి భవిష్యత్తులో బీసీలకు రక్షణ కల్పిస్తారనే నమ్మకం ఉందన్నారు. ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్న చంద్రబాబుకు తాము కృతజ్ఞాతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆంధ్ర రాష్ట్రంలోని బీసీల అభ్యున్నతి చంద్రబాబు నాయుడు పాలనతోనే సాధ్యమవుతుందని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు తమ అభిమాన నేత చంద్రబాబు కు పాలాభిషేకం చేశారు. జన రంజకమైన మేనిఫెస్టోను విడుదల చేసిన తమ అభిమాన నాయకుడు చంద్రబాబు నిర్ణయానికి సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ తమ అభిమాన నాయకుడు యువనేత డాక్టర్ కోడెల శివరాం ఆదేశాలతో ముప్పాళ్ళ మండలం తొండపి గ్రామంలో స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, టిడిపి పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. రాబోయే రోజుల్లో తమ అభిమాన నాయకుడు డాక్టర్ కోడెల శివరామ్ ను శాసనసభకు పంపించి తీరుతామని బీసీ నాయకులు తెలిపారు. అధినేత చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోలో బీసీల అభ్యున్నతికి పెద్దపీట వేయటం స్వాగతించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో తొండపి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు వల్లెపు వెంకటేశ్వరరావు,ఓర్పు వాసు, వల్లెపు నాగరాజు, తెలుగు మహిళా తెలుగు యువత కార్యకర్తలు పాల్గొన్నారు.



జగనాసురుడి విధ్వంసానికి నాలుగేళ్లు పూర్తి అయ్యిందని, ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన అరాచక పాలన... స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం జగన్ ఆడుతున్న జగన్నాటకంలో ఆంధ్రప్రదేశ్ అదోగతిపాలైందని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు నగరంలోని గుప్తా పార్క్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పాదయాత్రలో ఇచ్చిన మోసపు హామీలను నమ్మి ప్రజలు అధికారం కట్టబెట్టారని, వ్యవస్థలన్ని సర్వనాశనం చేశారని అన్నారు. సీఐడిని అడ్డుపెట్టుకుని కక్ష సాధింపు చర్యలు పాల్పడుతున్నారని, పరిశ్రమలను వెల్లగొట్టడంతో పాటు, జే బ్రాండ్స్‌తో ప్రజల ప్రాణాలు తీస్తున్నారని అన్నారు. గంజాయి విచ్చలవిడిగా లభ్యం కావడంతో యువత డ్రగ్స్‌కు బానిసలౌతున్నారని, రాష్ట్రం 12 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందని అన్నారు. టీడీపీ మహానాడు వేదికగా ప్రకటించిన మేనిఫేస్టోతో వైసీపీ నాయకులకు వెన్నులో వణుకు పుట్టిందన్నారు. ఇది జస్ట్ టీజర్ మాత్రమేనని రాబోయే రాబోయే రోజుల్లో అసలు సినిమా ముందు ఉందన్నారు. పన్నుల భారంతో అధిక ధరలతో పేదల నడ్డి విరుస్తున్నారని అన్నారు. ప్రజా ఆగ్రహంలో జగన్ రెడ్డి మంటగలిసిపోవడం ఖాయమన్నారు.



రాజమహేంద్రవరం మహానాడులో ప్రవేశపెట్టిన తెలుగుదేశం తొలివిడత మేనిఫెస్టోను చూసి వైసీపీ నేతలకు మైండ్ బ్లాంక్ అయ్యిందని, రైతులు, మహిళలు, యువతకు ఇలా అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని మేనిఫేస్టో ప్రవేశ పెట్టడం జరిగిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎం.దారునాయక్ పేర్కొన్నారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... టీడీపీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోపై వైసీపీ నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని, ఇది జస్ట్ ట్రైలర్ మాత్రమేనని, అసలు సినలు సినిమా ముందుందన్నారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశమైందని, విధ్వసం, అరాచకం తప్ప అభివృద్ధి ఎక్కడా కన్పించడం లేదన్నారు. అయినా వైసీపీ నేతలు ఏదో సాధించేశామని గొప్పగా సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీ మహానాడు వేదికగా విడుదల చేసిన మేనిఫేస్టోపై ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, మహిళా శక్తి పేరిట మహిళలకు ప్రత్యేక పథకాలు తీసుకురావడం జరిగిందన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన, రైతన్నలకు ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయం, తల్లికి వందనం పేరుతో ఇంట్లో చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి 15 వేల చొప్పున ప్రోత్సాహం... దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం అందించడంతో పాటు... రూరల్ ప్రాంతాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. బీసీ రక్షణ చట్టం, పేదలను సంపన్నలుగా మార్చే లక్ష్యంగా టీడీపీ పనిచేస్తోందని మేనిఫేస్టోలో చెప్పడం జరిగిందన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



> రోజురోజుకీ పెరుగుతున్న మహిళలపై, చిన్నారులపై నేరాలు, దౌర్జన్యాలు, అత్యాచారాలు అరికట్టడంలో వైసిపి ప్రభుత్వం విఫలం. జగన్ మహిళా పక్షపాతి అని చెప్పడంలో అవివేకం తప్ప వివేకం లేదు.
>
> – బండారు సత్యానందరావు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు

# తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో లో మహిళలకు పెద్ద పీట.. హర్షం వ్యక్తం చేస్తూ చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

### ముఖ్యఅతిథిగా జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా జగ్గంపేటమే 30: మహానాడు లో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మొదటి ఫేస్ మేనిఫెస్టో మహిళలకు పెద్దపీట వేయటంతో జగ్గంపేట నియోజకవర్గం మహిళలు జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హర్షం వ్యక్తం చేస్తు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో వైస్సార్సీపీ ప్రభుత్వ అసమర్ధ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి మొదటి విడతగా మహిళలకు, రైతులకు ఒక అద్భుతమైన ప్రజా రంజక మేనిఫెస్టోను విడుదల చేయటం జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమ్మకు వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అంతమంది పిల్లలకు సంవత్సరానికి పదిహేను వేల రూపాయల చొప్పున తల్లులు ఖాతాలో జమ చేస్తారని, 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు వారికి ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి నెలకు పదిహేను వందల రూపాయల చొప్పున వారి ఖాతాల్లో వేస్తారని. ప్రస్తుత ప్రభుత్వం లో గ్యాస్ 1200 రూపాయలకు పెరిగిపోవడంతో చాలామంది మహిళలు ఆర్థిక భారంతో గ్యాస్ కొనుగోలు చేయలేక కట్టెల పొయ్యిలతో వంట చేసుకుంటున్నందున మహిళల కష్టాన్ని దృష్టిలో పెట్టుకుని సంవత్సరానికి మూడు సిలెండర్లు ఉచితంగా ఇస్తారని, రైతులకు సంవత్సరానికి అన్నదాత పథకం ద్వారా ఇరవై వేలరూపాయలు రైతుల ఖాతాల్లో వేస్తారని, ఈ నాలుగు సంవత్సరాల కాలంలో బి సి ల పై జరుగుతున్న దాడులు, కక్ష సాధింపులను దృష్టిలో పెట్టుకుని వెనుకబడిన కులాల రక్షణ కొరకు బీసీ రక్షణఅనే ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేటమండల మహిళా అధ్యక్షురాలు సకిరెడ్డి సూర్యవతి, రాష్ట్ర అంగన్వాడి ఉపాధ్యక్షురాలు పోలినాటి ధర్మానందకుమారి, మాజీ ఎంపిటిసి మండల నండ్ల పార్వతి, గుమ్మల్ల అనంతలక్ష్మి, తుమ్మల సంధ్య, ఎల్లాటి అమ్మాజీ, గన్ రెడ్డి కనకరత్నం, దార్ల దుర్గాదేవి, కిర్లంపూడి ఎంపీటీసీ ఎస్ కుమారి, కిర్లంపూడి ఎంపిటిసి ఆళ్ల శ్రీలక్ష్మి, గుండుపల్లి సుజాత, ఆకుల అమ్మాజీ, జీరి రవణమ్మ, పోలేపల్లి అమ్మాజీ, తుండూరి అన్నపూర్ణ, గడదాసు సత్యవతి, పల్లా ఈశ్వరమ్మ, పల్లా వెంకటలక్ష్మి, పిడిమి నూకమ్మ, రాష్ట్ర నాయకులు ఎస్ వి ఎస్ అప్పలరాజా, మండల పార్టీ అధ్యక్షులు మారిశెట్టి భద్రం, తదితరులు పాల్గొన్నారు.

## సుద్దముక్క పై ఎన్టీఆర్ శతజయంతి



మహానాడు తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం తీపర్రు గ్రామానికి చెందిన అబ్దుల్ కలాం సేవాసమితి అధ్యక్షులు మరియు ఎంబిఏ విద్యార్థి కోడూరి నాగ సూర్య రాఘవేంద్ర బాబు సుధముక్క పై ఎన్టీఆర్ శతజయంతి రాజమండ్రిలో జరుగుతున్న మహానాడు సందర్భంగా






మహానాడు వంటివి సుద్దుమక్క పై చక్కరూ. ఈ సందర్భంగా రాఘవేంద్ర బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పట్ల ఉన్న అభిమానంతో ఇలా చక్కని తెలిపారు రాబోయే రోజుల్లో పార్టీకి మరింత సేవ చేస్తానని తెలిపారు

## వైసిపికి ఇవే చివరి సంబరాలు

దేవతోటి నాగరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి



ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు అవుతుందని వైసీపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు.ఇవే మీకు చివరి సంబరాలు అని గుర్తుంచుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దేవతోటి నాగరాజు హెచ్చరించారు. టిడిపి మొదటి దశ మేనిఫెస్టో చూసి వైసిపి నేతలకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. మొత్తం మేనిఫెస్టో చూస్తే గుండెలు ఆగిపోతాయి. ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి దిశగా టిడిపి పథకాలు.. పాలన ఉండబోతున్నాయి.చంద్రబాబు సారథ్యం రాష్ట్రానికి చారిత్రాత్మక అవసరం.





తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సంక్షేమ పథకాలను తెనాలి లో ఇంటింటికీ తిరిగి వివరిస్తున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, టిడిపి నాయకులు

చైతన్యరథం
https://www.telugudesam.org/

సంక్షేమం, అభివృద్ధిని దేశానికి పరిచయం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది, ఎన్టీఆర్, చంద్రబాబుది. సంపద సృష్టించగల నాయకుడు చంద్రబాబు. అది చేయలేక చతికిల పడిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి.
– దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి



## ఘనంగా వైవీబీ బర్త్‌డే వేడుకలు



ఉయ్యూరు పట్టణ వ్యాప్తంగా టిడిపి అభిమానులు, కార్యకర్తల ఆధ్వర్యంలో టిడిపి సీనియర్ నేత వై.వి.బి రాజేంద్ర ప్రసాద్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రాజకీయంగా ఈ స్థాయికి చేరానంటే ఉయ్యూరు ప్రజల భిక్షే అని అన్నారు.

## తమ్మినేని మాటలు బాధాకరం

చట్టసభలకు ఉన్న గౌరవాన్ని ఔనిత్యాన్ని మంట కలిపే విధంగా స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడటం బాధాకరమని శాసనమండలి మాజీ అధ్యక్షులు ఎం.ఏ.షరీఫ్ అన్నారు. రాజకీయాలకతీతంగా తన పదవీ బాధ్యతలను నిర్వహించవలసిన స్పీకర్ ఈరోజు తనకున్న హద్దులను పరిధులను అతిక్రమించి చంద్రబాబు నాయుడు గారిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడి, ప్రజాస్వామ్య విధానాలకు, చట్టసభల సాంప్రదాయాల విలువలకు తీవ్ర విఘాతం కలిగించినారు. చంద్రబాబు నాయుడు గారికి రోజురోజుకు పెరుగుతున్న ప్రజలలో ఆదరణ చూసి ఓర్వలేక, అహంతో, రాజకీయ అక్కసుతో వెళ్ళ కక్కిన మాటలు తప్ప మరొకటి కాదు. చంద్రబాబు నాయుడు గారి ఉన్నా జెడ్ ప్లస్ రక్షణ తొలగిస్తే చంద్రబాబునాయుడు గారు "ఫినిష్ "అని ఒక శాసనసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న స్పీకర్ మాట్లాడే మాటలు కావు. వారు తన స్థాయిని మరిచి గల్లి లీడర్గా కంటే హీనంగా మాట్లాడి ప్రజల ఛీత్కారానికి ఆయన గురి అవుతున్నారు అనే విషయాన్ని వారు గమనిస్తే మంచిదన్నారు.

## మీ పతనం మొదలైంది



పవన్ కళ్యాణ్, చంద్రబాబు, లోకేష్, రామోజీరావు, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ, టీవీ5 చైర్మన్ బి.ఆర్ నాయుడుని అవమానిస్తూ వైసీపీ ఇష్టారాజ్యంగా ఫ్లెక్సీలు వేయడం దారుణమని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. ఇప్పటికే మీ పతనం మొదలైందని, పతనం అంచున ఉన్నారని, ఎన్నికలు ఎప్పుడు జరిగినా మీరు ఇంటికి పోవడం ఖాయంమని అన్నారు. "పొత్తుల విషయంలో ఆ రాజకీయ పార్టీల ఇష్టం పొత్తులు పెట్టుకోవడమనేది. దానికి మీరెవరు వైసిపి పార్టీ చెప్పడం. పొత్తులు పెట్టుకోవాలా లేకపోతే వద్దా, లేకపోతే విడివిడిగా పోటీ చెయ్యండి లేకపోతే ఇంకో రకంగా పోటీ చెయ్యండి, ఇవన్నీ చెప్పే హక్కు మీకు లేదు. మీ పార్టీ వ్యవహారం మీరు చూసుకోండి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా మిమ్మల్ని గద్దె దింపడమే మా అందరి లక్ష్యం. మనోభావాలు దెబ్బతినే విధంగా ఫ్లెక్సీలు వేస్తే చూస్తూ ఊరుకోం. కలసికట్టుగా పోరాడుతాం. నిన్న పిడుగురాళ్లలో జనసేన నాయకులపై పోలీసులు ప్రవర్తించిన తీరు కూడా సరిగా లేదు. మేం కూడా అలాంటి ఫ్లెక్సీలు మీ మీద వేసి కడితే, మీరు ఏ విధంగా ఊరుకుంటారో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. మహానాడు తర్వాత చంద్రబాబు నాయుడు గారు విడుదల చేసిన మ్యానిఫెస్టోని చూసిన తర్వాత పూర్తి ఆందోళనలో, నిరాశ నిస్పృహలలో వైసీపీ క్యాడర్ ఉన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా మీరు ఇంటికి పోవడం ఖాయం. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, రేపు జరగబోయే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం తప్పకుండా మంచి నిర్ణయం తీసుకుంటారు. మీకు ఘోరీ కడతారు. మీకు డిపాజిట్లు లేకుండా కూడా ఓడిస్తారని" అన్నారు.

# అధినేతకు అభిషేకాలు

జనరంజక మేనిఫెస్టోను విడుదల చేసిన చంద్రబాబు నిర్ణయానికి స్వాగతం పలుకుతూ రాష్ట్రవ్యాప్తంగా వాడవాడలా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకి మంగళవారం పాలాభిషేకాలు నిర్వహించారు. టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### చంద్రబాబుకు పాలాభిషేకం



నారా చంద్రబాబునాయుడు ఇటీవల జరిగిన మహానాడులో రాష్ట్రంలో ఉన్న రైతులకు, మహిళలకు, యువతకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ తొలి విడత"మేనిఫెస్టోను" విడుదల చేసిన సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలో నియోజకవర్గ నేతలు హర్షం వ్యక్తం చేస్తూ నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు కన్నా లక్ష్మీ నారాయణ, మంగళవారం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. చంద్రబాబు హామీలతో పేద ప్రజలకు అభివృద్ధిపై ఆశలు చిగురించాయని ఓర్వలేక వైసిపి నేతలు ప్రజలను ఏమార్చ డానికి నోరు పారేసుకుంటూ దుష్ప్రచారాలు చేస్తున్నారన్నారు.

### సత్తెనపల్లిలో



సత్తెనపల్లి తెలుగుదేశం కార్యాలయంలో మంగళవారం తెలుగు మహిళ నాయకుల సమక్షంలో అధినేత నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పేదవాడి గుండె చప్పుడు తెలిసినా తమ అధినేత నారా చంద్రబాబునాయుడు మహానాడులో ప్రవేశపెట్టిన మేనిఫెస్టో చూసి ప్రత్యర్థి వైసీపీలో ముసలం మొదలైందని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు.




### జి. కొండూరులో...

మైలవరం నియోజకవర్గం జి. కొండూరు మండల కేంద్రంలో మహానాడులో చంద్రబాబు నాయుడు మహిళలకు ప్రకటించిన వరాలపై జలవనరుల శాఖ మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వర రావు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. తెలుగు మహిళలు, మండల పార్టీ నేతలతో కలిసి ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) ఆదేశాల మేరకు ఎంఎస్ బేగ్, సారిపల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం స్థాని పార్టీ కార్యాలయంలో టీడీపీ అధినేత చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక అమలు చేసే పథకాలపై భవిష్యత్‌కు గ్యారెంటీ పేరుతో పలు పథకాలపై మహానాడులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటన చేయడం చాలా ఆనందగా ఉందని వారు అన్నారు. మహానాడులో చంద్రబాబు నాయుడు ఒక భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చారని అన్నారు.

## నాలుగేళ్లలో చేసింది 9%.. ప్రచారం 99%



నాలుగేళ్లలో జనరంజక పాలన చేశానని 99% శాతం హామీలు పూర్తి చేశామని వందల కోట్ల ప్రకటనలకు ఖర్చు పెట్టే వైసిపి ప్రభుత్వం 999 అబద్ధాలు చెప్పిందని 99 హామీల అమలులో వైసిపి వైఫల్యం చెందిందని ప్రజలను నమ్మించి మోసం చేసిన జగన్ మోహన్ రెడ్డి విద్వేషం, విధ్వసం, విషాద పాలనకు నేటికీ 4 ఏళ్లని జగన్ పాలనకు చరమగీతం పాడటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని "భవిష్యత్ కు భరోసా" నింపుతున్న తెలుగుదేశం వైపే అన్ని వర్గాల అన్ని రంగాల ప్రజల మద్దతని అందుకు ఇటీవల కాలంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు , కుంభమేళాను తలపించిన రాజమహేంద్రవరం మహానాడులే నిదర్శనమని అగ్నిగుడంలా ఉన్నా , ఉరుములు కుండపోత వర్షం పడినా నారా చంద్రబాబు నాయుడు " భవిష్యత్ కు భరోసా" ప్రకటన కోసం ప్రజలు స్వచ్ఛందంగా లక్షలాదిగా తరలి రావడం శుభ సూచకమని రైతు , యువత, మహిళ,త్రాగు నీరు, పేదరిక నిర్మూలనల మీద టిడిపి ప్రకటన చేసిన మొదటి దశ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజల్లోకి వేగంగా వెళ్లి హర్షం వ్యక్తం చేస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ అన్నారు. 100 అబద్ధాలు ఆడి ఒక పెళ్లి చెయ్యటం విన్నాం కానీ అధికారం కోసం1000 అబద్ధాలు చెప్పటం తెలుగు ప్రజలు మొదటి సారిగా చూస్తున్నామని జగన్ మోహన్ రెడ్డి అబద్ధాలు ప్రచురించాలంటే ఓ పేజీ సరిపోదని ఒక సంచిక కావాలని పెందుర్తి ఎద్దేవా చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



రాబోయే రోజులలో మహిళలు ఆలోచించి ఈ సైకో పాలనకు
స్వస్తి చెప్పి చంద్రన్నకు మనమందరం పట్టం కట్టాలి

- సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి

# కపట హామీలు ఇవ్వడం జగన్ నైజం.. ఇచ్చిన హామీలను నెరవేర్చడం చంద్రన్నకే సాధ్యం: మట్టం శ్రావణిరెడ్డి



తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గంలోని తెలుగు మహిళలు, తిరుపతి పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి ఆధ్వర్యంలోతెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా జాతీయ అధ్యక్షులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు ఎలెక్షన్ మ్యానిఫెస్టో లో భాగముగా రాష్ట్రంలోని మహిళలకు రేపు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహాశక్తి అనే పేరుతో మహిళలకు అందించే వరాలను మహానాడు వేదికగా ప్రకటించినందుకు కృతజ్ఞతగా థాంక్యూ సీ బి ఎన్ అనే నినాదంతో పట్టణంలోని పార్టీ కార్యాలయం నందు ఎన్టీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన తెలుగుమహిళలు.అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ మహానాడు వేదికగా నిన్న చంద్రబాబు నాయుడు మా మహిళల కోసం వరాలను ప్రకటించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. మా కోసం 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వయసున్న మహిళలకు నెలకు రూ. 1500 ఇంట్లో ఈ వయసున్న మహిళలు ఎంత మంది ఉంటే అంత మందికి ఆడబిడ్డ నిధి పేరుతో అందిస్తామన్నారు. అమ్మకి వందనం పేరుతో ఇంట్లో చదువుకోనే పిల్లలు ఎంతమంది ఉన్నా అందరికీ సంవత్సరానికి ఒక్కొక్కరికి 15 వేలు చొప్పున ప్రోత్సాహకం అందిస్తామని. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస సిలిండర్లు ఉచితంగా అందిస్తామని. ఉచితం బస్సు ప్రయాణం కింద - మహిళలు జిల్లాలో ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణించిన ఆర్టీసీ బస్సుల్లో ఉచితమని, మహిళలకి ఏదైనా మేలు జరిగింది అంటే అది తెలుగుదేశం ప్రభుత్వ హయంలోనే సాధ్యమన్నారు.

# ఇంకొల్లులో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



మహిళలకు పెద్దపీట వేస్తూ మేనిఫెస్టో ప్రకటించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఇంకొల్లు మండల తెలుగు మహిళా కమిటీ ఆధ్వర్యంలో పాలభిషేకం నిర్వహించారు. మహానాడు మేనిఫెస్టోలో మహిళల కోసం మహాశక్తి కార్యక్రమాన్ని ప్రకటించడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పర్చూరు నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు జరుగుల సంధ్య మాట్లాడుతూ మహిళా అభ్యున్నతే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు మేనిఫెస్టో రూపొందించారన్నారు.మహిళా శక్తికి అండగా నిలిచిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మహిళా ఎదుగుదలకు అనేక కార్యక్రమాలకు చంద్రబాబు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కరి నాగేంద్రమ్మ,మహిళా నేతలుకందిమళ్ల అనంతలక్ష్మి, గోరంట్ల రమాదేవి, వలేరు శారద, ఎండ్లూరి శాంతి, బత్తుల కళ్యాణి, అంబటి రాజ్యలక్ష్మి, స్వరూపారాణి, మద్దినేని బుజ్జి, మద్దినేని పద్మ, మల్లీశ్వరి పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర పునర్నిర్మాణం: ఏలూరి



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు మహానాడులో ప్రకటించిన తొలి మేనిఫెస్టో తెలుగు ప్రజల కల స్వర్ణాంధ్రప్రదేశ్ సాకారం సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా తొలి విడత విడుదల చేసిన మేనిఫెస్టో నేపథ్యంలో ఒక ప్రకటన విడుదల చేశారు. తారక రాముని ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే లక్ష్యంతో ఒక అద్భుత కార్యక్రమాలకు రూపకల్పన చేశారన్నారు. మహిళా శక్తి పేరుతో 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500, తల్లికి వందన పేరుతో చదువుకునే ప్రతి బిడ్డకు ఏడాదికి రూ.15వేలు, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు వంటి పథ కాలన్నీ రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తాయన్నారు.అధినేత చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి ఒక సూచికమన్నారు. నాలుగేళ్లుగా వెనుకబడిన రాష్ట్రాన్ని తిరిగి అన్ని రంగాలలో అభివృద్ధి చేసే సత్తా చంద్రబాబుకే ఉందన్నారు. రాజమండ్రిలో ప్రకటించిన టీడీపీ మేనిఫెస్టో పట్ల మహిళలు, రైతులు, యువకులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని దీనికి తార్కాణమే రాజమండ్రి మహానాడుకు వచ్చిన లక్షలాదిమంది ప్రజలే నిదర్శనం అన్నారు.వైసిపి ప్రభుత్వ హయాంలో కుప్పకూలిన రంగాలన్నీటిని మళ్లీ పునర్నిర్మాణం చేయాలని చంద్రబాబు అద్భుతమైన మేనిఫెస్టో కు రూప కల్పన చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజల నుంచి చంద్రబాబుకు జేజేలు పలుకుతున్నారని, ఇదే రాష్ట్ర ప్రగతికి మలుపన్నారు.



### యర్రగొండపాలెంలో

మహానాడు వేదికగా విడుదల చేసిన మేనిఫెస్టోలో భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ప్రధానంగా మహిళలకు వరాల జల్లు కురిపిస్తూ మహాశక్తి పథకం ప్రకటించిన శుభ సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగు మహిళల ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మహాశక్తి పథకం ద్వారా ప్రతి స్త్రీకి 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు ప్రతి నెల 1500 రూపాయలను అందిస్తారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా నియోజకవర్గ నాయకురాలు వి. రవణమ్మ, తెలుగుమహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### వేమూరు నియోజకవర్గంలో

మహానాడు వేదికగా మహిళలకు తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మొదట మ్యానిఫెస్టో విడుదల చేసిన సంధ్బంగా వేమూరు లోని ఎన్టీఆర్ పుర వేదిక దగ్గర గౌరవనీయులు జొన్నలగడ్డ విజయబాబు (వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి) ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడుకి పాలాభిషేకం నిర్వహించారు.



### సంతనూతలపాడులో

సంతనూతలపాడు మండల తెలుగుదేశం పార్టీ ఆఫీసులో సంతనూతలపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు ఆధ్వర్యంలో మండల తెలుగు మహిళలు మహానాడు రోజు విడుదల చేసిన మేనిఫెస్టోకు మద్దతుగా మహిళలు హర్షం తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు చిత్రపటం కు పాలాభిషేకం నిర్వహించారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా మేనిఫెస్టో: రమాదేవి



మహానాడులో టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన తొలి మేనిఫెస్టో తెలుగు ప్రజల భవిష్యత్తుకు భరోసా అని తెలుగుదేశం పార్టీ మార్టూరు మండల మహిళా అధ్యక్షురాలు అధ్యక్షురాలు ఉప్పుటూరి రమాదేవి అన్నారు. మార్టూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు జై తెలుగుదేశం జై చంద్రబాబు జై ఏలూరి జోహార్ ఎన్టీఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోతో రాష్ట్రాభివృద్ధి బాటలు పడతాయన్నారు. అధినేత చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో తో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్ళు, మహిళలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకుంటున్నారన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు.



నాలుగేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశమైందని, విధ్వంసం, అరాచకం తప్ప అభివృద్ధి ఎక్కడా కన్పించడం లేదు

– పరిటాల శ్రీరామ్, మాజీ మంత్రి

# చరిత్ర సృష్టించిన శతజయంతి ఉత్సవాలు:గొల్ల



'బిసిలకు రక్షణ చట్టం' కల్పిస్తామని మహానాడు నందు ప్రకటించిన సందర్భంగా తిరుపతి బాలాజీ కాలనీ కూడలివద్ద బిసిల ఆధ్వర్యంలో చంద్రబాబు, ఎన్టీఆర్, మహాత్మజ్యోతీరావు పూలే చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కార్యక్రమంలో టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహయాదవ్ పాల్గొని అనంతరం మీడియా పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, ఆనాడు తెలుగుజాతి ఆత్మగౌరవానికై ముఖ్యంగా వెనుకబడిన వర్గాలవారిని ఆదుకొనేందుకు ఎన్టీఆర్ తెలుగుదేశంపార్టీని స్థాపించి చరిత్ర సృష్టించిన శతజయంతి సందర్భంగా బిసిలను, అణగారినవర్గాల వారిపై అక్రమకేసులను బనాయించి మానసి కక్షోభకు గురిచేస్తున్న అభినవ రాక్షసుడైన జగన్ నియంతృత్వ పరిపాలన నుండి బిసిలకు రక్షణకవచంగా క్రొత్తచట్టాన్ని తెచ్చి బడుగు బలహీనవర్గాలను ఆదుకొంటామని మహానాడు నందుప్రకటించి బిసిల పక్షపాతిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన చంద్రన్నకు బిసివర్గాలతరపున కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. చంద్రన్న ముఖ్యమంత్రిగా వున్న పాలనలో బిసిలకు ఎక్కువశాతంమందికి ఉన్నతపదవులు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదే అదేవిధంగా బిసిలకు కార్పొరేషన్ లను ఏర్పాటు చేసి సబ్సిడీ ఋణాలందించి ఆదుకన్న చంద్రబాబుకి బిసిలు ఎప్పుడూ పార్టీకి అండగావుంటారని తెలియజేశారు.

# మహిళలకు చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోపై అభినందనలు



తెలుగుమహిళల ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం మహానాడులో మహిళలకు చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోపై శ్రీకాళహస్తి నియోజకవర్గం పట్టణ కార్యాలయం లో మహిళలు చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు. నారా చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. " మహాశక్తి పథకం" పేరుతో మహిళలకు వరాల జల్లు కురిపించిన చంద్రన్న థ్యాంక్యూ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ తెలుగుమహిళ అధ్యక్షురాలు చక్రాల ఉష, పట్టణ అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలందరికీ టికెట్టు లేని సౌకర్యం కల్పిస్తారని చెప్పారు. యువతకు మేలు జరిగేవిధంగా , రైతుల కష్టాలు తీరే విధంగా, బీసీలను ఆదుకుని, అండగా నిలిచి, అభ్యున్నతి వైపు అడుగులు వేయించే చంద్రన్నను అందరం కలిసి గెలుపించుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# మహానాడు విజయవంతం కావడంతో వైసిపికి మతిభ్రమించింది: సోమిశేట్టి



రాజమహేంద్రవరంలో తెలుగుదేశం పార్టీ నిర్వసించిన మహానాడు విజయవంతం కావడంతో వై.సి.పి.నాయకులకు మతిభ్రమించి ఇష్టం వచ్చినట్లు టిడిపి అదినేతపై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారనీ కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆరోపించారు. జిల్లా పార్టీ కార్యాలయం నుండి విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చి, జగన్ ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టిన తర్వాత ప్రజలకు, మహిళలకు భద్రత కరువైందనీ, అభద్రతా భావంతో ఉన్నారనీ అభద్రతాభావంలో ఉన్నటువంటి రాష్ట్ర ప్రజలకు ధైర్యాన్నిచ్చేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు జిల్లాలలో పర్యటించడం.. నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర నిర్వహిస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. ఇటీవల రాజమహేంద్రవరంలో నిర్వహించిన తెలుగుదేశంపార్టీ మహానాడు ఎన్టీఆర్ శతజయంతి వేడుకల సందర్భంగా రాష్ట్రంలోని నలుమూలల నుండి ప్రజలు లక్షలాధిగా తరలివచ్చి సభను విజయవంతం చేశారు. ఈ సందర్భంలో చంద్రబాబునాయుడు 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఒక భాగం ప్రకటించారు. ఇందులో మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పించారన్నారు.

# నందికొత్తూరు నియోజకవర్గంలో ఆనందోత్సాహంలో మహిళలు




టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, టిడిపి నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి నాయకత్వంలో అల్లూరు స్వగ్రామం నందు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, సర్పంచ్ చిన్న నాగ లక్ష్మయ్య, జయసూర్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 100వ శతజయంతి వేడుకల్లో, మహానాడులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రవేశ పెట్టినటివంటి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా, ఫేజ్ ఫస్ట్ మేనిఫెస్టోలో మహిళలకు అగ్రతాంబూలాన్ని అందించిన చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతగా తెలుగు వీర మహిళలు నాయకులు కార్యకర్తలు అల్లూరు గ్రామంలో అధినాయకుడు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి 2024లో వచ్చే ఎన్నికలకు ఈ సైకో జగన్ కి, తగిన బుద్ధి చెప్తామని అన్నారు.



టిడిపి మహానాడులో నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో మీద హర్షం వ్యక్తం చేసి పీలేరు టౌన్ బండ్లవంకలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన టిడిపి మహిళా కార్యకర్తలు.

# ఒక్క ఛాన్స్‌తో రాష్ట్రం సర్వనాశనం చేశారు



సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండల కేంద్రంలోని కార్యాలయం నందు విలేకరులతో తెదేపా రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి సవితమ్మ మాట్లాడుతూ నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఏమి అభివృద్ధి చేశారని సంబరాలు చేసుకుంటున్నారు. ఎన్నికల ముందు ఒక ఛాన్స్ అంటూ ప్రజలకు ముద్దులు పెట్టుకుంటూ తీరా అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సర్వనాశనం చేశారని వైసిపి నాలుగేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు నరకం అంటే ఏంటో ప్రత్యక్షంగా చూపించారు. ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో మహానాడుకు కనీ విని ఎరుగని రీతిలో లక్షలాదిమంది ప్రజలందరూ విశేషంగా తరలి రావడంతో వైసీపీ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత ఏందో స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మహానాడు వేదికగా తొలి మేనిఫెస్టోను విడుదల చేసిన అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారని. 2024లో తాము అధికారంలోకి వస్తే, అమలు చేయబోయే 6 ప్రధాన హామీలను మహానాడు వేదిక మీదుగా ప్రకటించారు చంద్రబాబు నాయుడు. బీసీలు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, యువతను ఆకర్షించేలా ఈ 6 హామీలు ఉన్నాయన్నారు.

# బీసీలకు రక్షణ చట్టం కల్పించడంపై డోన్ ప్రజలు హర్షం వ్యక్తం



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 2024 ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా మహానాడు వేదికపై మేనిఫెస్టో . అదేవిధంగా మేనిఫెస్టోలో బీసీలకు రక్షణ చట్టం కల్పిస్తామని ప్రకటించడంపై సంతోషం వ్యక్తం చేస్తూ డోన్ పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తెలుగుదేశంపార్టీ నాయకులు. ఈ కార్యక్రమం డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ హాజరయ్యారు. అనంతరం స్పీకర్ తమ్మినేని సీతారాం నారా చంద్రబాబు నాయుడుపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు ఆర్.ఈ.నాగరాజు, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, డోన్ నియోజకవర్గ టిడిపి బిసి సెల్ అధ్యక్షులు ఎర్రమల నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# రాష్ట్రీయం



రాష్ట్రంలోని నాలుగేళ్లుగా కాంట్రాక్టర్లకు లక్షకోట్లకి పైగా బిల్లుల పెండింగ్‌లో పెట్టారు. బిల్లులు రావని భావించి ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. మీ చేతగాని పాలనతో ఎంతమంది కాంట్రాక్టర్లను బలి తీసుకుంటావు ముఖ్యమంత్రి జగన్. - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## నగరిలో చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం



నగరి పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలుగుదేశం పార్టీ మహానాడులో మేనిఫెస్టో ప్రకటించింది. వాటిలో మహాశక్తి పేరిట మహిళా శక్తికి భవిష్యత్తు గ్యారెంటీ మేనిఫెస్టోలో వరాల జల్లు కురిపించిన టిడిపి అధినేత చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాస్టర్స్ గౌరవ వేతనాలను వెంటనే విడుదల చేయాలి: ఈటె స్వామి దాస్



రాష్ట్రంలో ఉన్న ప్రతి పాస్టర్‌కి గౌరవ వేతనం ఇవ్వాలని క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పాస్టర్స్ గౌరవ వేతనానికి నిధులు వెంటనే విడుదల చేయాలని క్రిస్టియన్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మస్తాన్ వలీ కీ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈటె స్వామిదాసు మాట్లాడుతూ పాస్టర్స్ గౌరవేతనం గత మూడు నెలలుగా పాస్టర్స్ కి రావడం లేదని. నెల నెల ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండవ దఫాలో పాస్టర్స్ గౌరవేతననికీ ఆన్లైన్ చేసుకొని 9 నెలలు అవుతున్న ఇంతవరకు ఒక నెల గౌరవ వేతనం కూడా ఇవ్వలేదని వాపోయారు. 9 నెలల గౌరవ వేతనం వెంటనే విడుదల చేయాలని కోరారు. చర్చిఉన్న ప్రతి పాస్టర్ కి గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో 60వేల మంది పాస్టర్లు ఉంటే కేవలం 5196 మంది పాస్టర్స్ కు మాత్రమే ఇస్తున్నారని అదికూడా సక్రమంగా ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో ఈ ప్రభుత్వం ఉందిపన్నారు.గౌరవ వేతనాని కి నిధులు మంజూరు చేయక పోతే రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నాలు చేస్తామని హెచ్చరించారు

## ఆటోనగర్ లో పర్యటించిన టిడిపి ఇంచార్జ్ జెసి అస్మిత్ రెడ్డి

తాడిపత్రి రూరల్ పరిధిలోని ఆటోనగర్‌లో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జెసి అస్మిత్ రెడ్డి మంగళవారం పర్యటించారు. ఆటోనగర్‌లోని ప్రతి షాపు, దుకాణాల వద్దకు వెళ్లి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆప్యాయంగా పలకరిస్తూ షాపు యజమానులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కార మార్గం చూపడం జరుగుతుందన్నారు.

## పూర్ టు రిచ్ ద్వారా పేదల భవిష్యత్తు మారుతుంది: దేవినేని

పూర్ టు రిచ్ పథకం కింద పేదలందరికీ భవిష్యత్తు ముఖచిత్రం మారడానికి వీలుకలుగుతోందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. గొల్లపూడి పార్టీ కార్యాలయం నుండి వన్ సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వరకు పార్టీ శ్రేణులతో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ బొమ్మ వద్ద చంద్రబాబు చిత్రపటానికి మహిళలు, యువత, రైతులు, పేదలు, బీసీ వర్గాలు క్షీరాభిషేకం నిర్వహించారు. అదును చూసి విసిరిన పథకాల బాణాలు వైసీపీని చిత్తు చిత్తు చేస్తాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకాలకు కచ్చితంగా పట్టం కట్టితీరుతారని అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ... మహానాడు వేదిక టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు పేద ను ధనవంతులుగా చేస్తానని తొలిరోజు వెల్లడించారన్నారు. ఆంక్షలు, నిబంధనల సాకులు లేకుండా ఎంతమంది పిల్లలుంటే అంత మందికి తల్లికి వందనం కింద ఏడాదికి రూ.15వేలు వేయడం హర్షదాయకమన్నారు. మహాశక్తి పథకం కింద 18ఏళ్లు నిండిన మహిళలకు ఏడాదికి రూ.18వేలు, పెరిగిన గ్యాస్ ధరలు, చదువుల భారంతో సతమతమవుతున్న పేద కుటుంబాలు తాజా పథకాలతో ఒడ్డున పడడమే కాకుండా జీవితాలను బాగుచేసి తీరుతాయన్నారు. రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగం మరింతగా అభివృద్ధి చెందుతుంది. రైతులకు రూ.20వేలు అందిస్తే పెట్టుబడులకు సహకారం అందించినట్లు అవుతుందన్నారు. యువతకు ఉద్యోగం వచ్చేవరకు మహానాడు మేనిఫెస్టోలో నిరుద్యోగ భృతి ప్రకటించడం చాలా ఆనందంగా ఉందన్నారు. యువతలో దాగి ఉన్న శక్తిని టీడీపీ గుర్తించింది. నెలకు రూ.3వేల నిరుద్యోగ



భృతి యువతకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టాల కల్పనకు టీడీపీ మ్యానిఫెస్టోలో నిర్ణయించడం వల్ల కొండంతఅండ లభించినట్లు అయిందన్నారు. పూర్ టు రిచ్ పథకం కింద పేదలందరికీ భవిష్యత్తు ముఖచిత్రం మారడానికి వీలుకలుగుతోందన్నారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో అన్ని వర్గాలు తీవ్రస్థాయిలో విసుగెత్తిపోయాయన్నారు. ప్రతి రోజు గొల్లపూడి బ్రాంది షాపుల్లో 2వేల నోట్లు మారుస్తున్నారు ఐదు మండలాలకు డబ్బులు పంపేందుకు గొల్లపూడిలో సన్నాసులు డబ్బులు మారుస్తున్నారు వారెవరో పట్టుకోమని అధికారులకు ఛాలెంజ్ విసురుతున్నా.. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చంద్రబాబు రివార్డు ప్రకటిస్తారన్నారు. అధికారులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు తొత్తులుగా పనిచేయొద్దు అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడాలని హితవు పలికారు. గొల్లపూడిలో 26కోట్లతో ఇంటింటికీ కుళాయి పనులు చేపడితే వాటిని క్యాన్సిల్ చేసి ఏడుకోట్లతో రేపు శంకుస్థాపన చేస్తామని బయలుదేరుతున్నారు వారందరినీ తరిమి కొట్టాలని హెచ్చరించారు.

## చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో అందరిని ఆకట్టుకుంది

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు భరోసా కల్పించే ఏకైక పార్టీ తెలుగుదేశం అని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ పేర్కొన్నారు. పిఠాపురం పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వేమగిరిలో మహానాడు కనివినీ ఎరుగని రీతిలో జరిగిందని, లక్షల మంది అభిమానులు, ప్రజలు సభకు వచ్చారంటే వైసిపిపై వ్యతిరేకతే కారణమని వ్యాఖ్యానించారు. చంద్రబాబు ప్రకటించిన మొదటి మేనిఫెస్టో అందరిని ఆకట్టుకుందన్నారు. ఆయా పథకాలతో రాబోయే రోజుల్లో తెదేపా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మహానాడు రెండ్రోజుల వేడుక టిడిపి కార్యకర్తలు, నాయకుల్లో మరింత ఉత్సాహాన్ని పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అల్లుమల్లు విజయ్కుమార్, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి కొండేపూడి సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా స్వాలంబనకు చంద్రబాబు పెద్దపీట

మహానాడు సందర్భంగా తమ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోలో మహిళా స్వాలంబనకు పెద్ద పీట వేశారని డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ టిడిపి కోనసీమ జిల్లా మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి అన్నారు. అమలాపురంలో మంగళవారం టిడిపి మహిళా నాయకురాళ్లు చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ "తల్లికి వందనం" అంటూ ప్రవేశ పెట్టె పథకం మహిళల ఆర్థిక స్థితిని మరింత బలోపేతం చేస్తుందన్నారు. అమలాపురం టిడిపి ఇంచార్జి అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ మేనిఫేస్టో లోని అంశాలను విశదీకరించారు. ఇది చూసి తట్టుకోలేక వైసీపీ పే టీమ్ బ్యాచ్ కారు కూతలు కూస్తుందన్నారు. రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు స్వగృహంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో పలువురు నేతలు మాట్లాడరు. ఈ సమావేశం లో మాజీ ఎమ్మెల్యే దిల్లా జగదేశ్వరి, అధికారి జయలక్ష్మి, మాకినీడి అన్నపూర్ణ, గుమ్మడి నాగమణి, పేరూరి జయలక్ష్మి, గంధం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యువత కోసం ఉద్యోగాల ప్రకటన : రాఘవయాదవ్



మహానాడులో చంద్రబాబు మేనిఫెస్టోలో రాష్ట్రంలో యువత కోసం 20 లక్షల ఉద్యోగాలు అలాగే ఉద్యోగం వచ్చేవరకు నెలకు 3 వేల రూపాయల నిరుద్యోగ భృతి అమలు చేస్తాను అని హామీ ఇచ్చిన చంద్రబాబుకు మా యువ నాయకులు నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు తెలుగు యువత అధ్యక్షులు రాఘవయాదవ్ అన్నారు. 2024 ఎన్నికల్లో యువతకు 40 శాతం సీట్లు ఇస్తానని చెప్పటంచాలా సంతోషకరమైన విషయమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే యువతదే భవిష్యత్తు అనే విధంగా చంద్రబాబు, లోకేష్ మేనిఫెస్టో తయారుచేసి యువతకి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న యువత అందరూ కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతు కృషిచేసి పార్టీని అధికారంలోకి తీసుకోవచ్చి మన భవిష్యత్తుకు భరోసా కల్పించుకునే విధంగా చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిని చేసే వరకు యువత అందరం కూడా పోరాటం చేయాలన్నారు. మేనిఫెస్టో చూసి వైసీపీకి కాలం చెల్లింది అని గ్రహించిన అంబటి రాంబాబు నోటికి పని చెప్పారన్నారు. అంబటి ప్రతిపక్షాల మీద బుద్ధి జ్ఞానం లేకుండా మాట్లాడినంత మాత్రాన ప్రజలు మీకు ఓట్లు వేయరు మీరు అధికారంలో ఉన్నారు కాబట్టి ప్రజలకు ఏదో ఒక మంచి పనులు చేయాలని సూచన చేశారు.

# జమ్మలమడుగులో జనసంద్రంగా మారిన యువగళం

- అడుగడుగునా యువనేతకు బ్రహ్మరథం పట్టిన జనం
- నేడు ప్రొద్దుటూరు నియోజకవర్గంలోకి ప్రవేశించనున్న పాదయాత్ర

యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా జమ్మలమడుగు జనసంద్రంగా మారింది. 111వరోజు యువగళం పాదయాత్ర జమ్మలమడుగు శివారు బైపాస్ రోడ్డు నుంచి సాయంత్రం ప్రారంభమైంది. కనీవినీ ఎరుగని విధంగా జనం లోకేష్ ను చూసేందుకు రోడ్లపైకి రావడంతో ప్రధాన రహదారి కిక్కిరిసిపోయింది.




రోడ్లన్నీ జనంతో నిండిపోవడంతో భవనాలపైకి ప్రజలు యువనేతకు అభివాదం తెలిపారు. లోకేష్ ని చూసేందుకు మహిళలు, వృద్ధులు, రైతులు భారీగా రోడ్లపైకి తరలివచ్చారు. యువనేత లోకేష్ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. తనని కలవడానికి వచ్చిన ప్రజలతో యువనేత ఓపిగ్గా ఫోటోలు దిగడంపై స్థానికులు ఆనందం వ్యక్తంచేశారు. జమ్మలమడుగు సెంటర్ లో నిర్వహించిన బహిరంగసభకు పెద్దఎత్తున జనం హాజరుకావడంతో నాయకుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. యువనేత ప్రసంగిస్తున్నంతసేపు యువకులు కేరింతలతో సభాప్రాంగణం హోరెత్తింది. బహిరంగసభ అనంతర జమ్మలమడుగులో నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా విద్యుత్ అధికారులు కరెంటు తీసేశారు. చీకట్లోనే నారా లోకేష్ పాదయాత్ర కొనసాగించారు. జమ్మలమడుగు శివారు నుంచి ప్రారంభమైన పాదయాత్ర పెదపసుపుల మోటు, సంజాముల మోటు, జమ్మలమడుగు పాతబస్టాండు, కన్నెలూరు క్రాస్, శేషారెడ్డిపల్లి మీదుగా దేవగుడి చేరుకుంది. దారిపొడవునా వివిధ వర్గాల ప్రజలు యువనేతను కలిసి సమస్యలను విన్నవించారు. కన్నెలూరు స్థానికులు వినతిపత్రం సమర్పిస్తూ తమ గ్రామంలో హైస్కూలు కావాలి, టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు అందజేయాలని, డ్రైనేజి బాగు చేయాలని కోరారు. రాబోయే చంద్రన్న ప్రభుత్వం అన్ని సమస్యలను పరిష్కరిస్తుందని భరోసా ఇస్తూ ముందుకు సాగారు. 111వరోజున యువనేత లోకేష్ 12.1 కి.మీ. దూరం నడిచారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1435.1 కి.మీ. మేర కొనసాగింది. బుధవారం సాయంత్రం యువగళం పాదయాత్ర ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించనుంది.

### నారా లోకేష్ ను కలిసిన కన్నెలూరు గ్రామస్తులు

జమ్మలమడుగు నియోజకవర్గం కన్నెలూరులో గ్రామస్థులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామంలో గతంలో యూపీ స్కూల్ ఉండేది. దాన్ని ప్రైమరీ స్కూల్ గా మార్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక హైస్కూల్ గా మార్చాలి. మా గ్రామంలోని పాఠశాలకు ఆటస్థలం ఏర్పాటు చేయాలి. అర్హతలున్న వితంతువులకు పెన్షన్లను పునరుద్ధరించాలి. అధికారంలోకి వచ్చాక టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందించాలి. వైసీపీ అధికారంలోకి వచ్చాక వీధి దీపాలు చెడిపోతే కొత్తవి









పేరుకుపోయి దోమలు అధికమయ్యాయి. డ్రైనేజీలు నిర్మించాలి.

**నారా లోకేష్ స్పందిస్తూ...**

జగన్మోహన్ రెడ్డి పాలనలో విద్యావ్యవస్థ సర్వనాశనమయ్యింది. పాఠశాలల విలీనంతో విద్యార్థులను గందరగోళానికి గురిచేసి పేద విద్యార్థులను విద్యకు దూరం చేశారు. ఖాళీస్థలాలను వైసీపీ నేతలు కబ్జా చేయడం తప్ప పాఠశాలల్లో సౌకర్యాలకు వినియోగించడంలేదు. గ్రామీణాభివృద్ధిని గాలికొదిలేయడమేగాక, పంచాయతీల నిధులు రూ.8,600కోట్లను దోచుకున్నారు. గత టీడిపి ప్రభుత్వంలో 25వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 30లక్షల వీధి దీపాలు, డ్రైనేజీలు నిర్మించాం. మేం అధికారంలోకి వచ్చాక కన్నెలూరులో హైస్కూలు ఏర్పాటుచేస్తాం. ఇంటింటికీ తాగునీటి కుళాయితోపాటు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాలను కల్పిస్తాం. వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన పెన్షన్లను పునరుద్ధరిస్తాం.



చైతన్యరథం

# వైసీపీ పాలనపై టిడిపి ప్రజా చార్జ్‌షీట్

## నాలుగేళ్ల మోసకారి పాలనలో...

## నేరాలు-ఘోరాలు, లూటీలు-విధ్వంసాలు, విద్వేషాలు-అబద్ధాలు

నవ్యాంధ్ర ప్రజల వర్తమానం, భవితలపై గత నాలుగేళ్లుగా జగన్ రెడ్డి ముప్పేట దాడి చేయిస్తున్నారు. బాదుడే బాదుడుతో సామాన్యుడి నడ్డి విరిగింది. మహిళల ప్రాణాలు, మానాలకు రక్షణ లేకుండా పోయింది. రైతన్న దివాలా తీశాడు. యువత నైరాశ్యంలో కుంగిపోయింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు దగాకు గురయ్యాయి. సంక్షేమ పథకాలు సంక్షోభంలో పడ్డాయి. మౌలిక వసతుల రంగం కుదేలైంది. కేవలం నేరాలు-ఘోరాలు, లూటీలు, విధ్వంసాలు, విద్వేషాలు, అబద్ధాలతో ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేకుండా పోయింది. వివేకానందరెడ్డి క్రూరహత్యలో నేరస్థుల్ని కాపాడుతున్న జగన్ రెడ్డికి సీఎంగా కొనసాగే నైతిక అర్హత కోల్పోయాడు.

పౌరుల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండాలంటే జగన్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేసి, న్యాయ విచారణకు సహకరించాలని మొదటి అంశంగా ఛార్జ్ షీట్ లో డిమాండ్ చేస్తున్నది.

### 1. నాలుగేళ్లలో నేరాలు - ఘోరాలు

- 70 ఏళ్ల వయసు పైబడి, గుండె ఆపరేషన్ చేయించుకొని ఉన్న పెద్దమనిషి వైయస్ వివేకానందరెడ్డిని రాత్రి ఒంటిగంట, రెండు గంటల మధ్య గుండెలపై పిడిగుద్దులు గుద్ది, గొడ్డలితో నరికి, అతి కిరాతకంగా హత్య చేయించారు. జగన్ రెడ్డి అనుమతి లేకుండా అంతఃపురంలో వారి చిన్నాన్నను ఎవరో వచ్చి హత్య చేయడం అసాధ్యం కాదా? వివేకా హత్య బయటి ప్రపంచానికి తెలియక ముందే జగన్ రెడ్డికి తెలుసునని సిబిఐ అఫిడెవిట్‌లో పేర్కొంది. హత్య అనంతరం తెల్లవారుజామునే అవినాష్ రెడ్డి నుండి జగన్ రెడ్డి, భారతి రెడ్డి పీఏల ఫోన్ల ద్వారా అవినాష్ రెడ్డి తన ఫోన్ ద్వారా జగన్ రెడ్డి, భారతి రెడ్డితో మాట్లాడినట్లు రుజువైంది. ఆ సమయంలో హత్య గురించి కాకపోతే మరేం మాట్లాడి ఉంటాడు? హత్య జరిగిన ప్రదేశంలో రక్తపు మరకలు కడిగించేయడంతో పాటు, ఇతర ఆనవాళ్లను ధ్వంసం చేయించినట్లు సిబిఐ అవినాష్ రెడ్డి పై రుజువుల్ని చూపింది. వివేకానందరెడ్డికి గుండెపోటు అని సిఐ శంకరయ్య రికార్డుల్లో నమోదు చేయాలని అవినాష్ రెడ్డి సీఐని బెదిరించినట్టు రుజువైంది. అవినాష్ రెడ్డి అంతరంగికులు డి శివశంకర్ రెడ్డి, జి ఉదయ్ కుమార్ రెడ్డి హత్యా నేరం క్రింద అరెస్టు చేయబడి జైలులో ఉన్నారు. ఘోరమైన హత్యానేరంలో విధుల నిర్వహణలో విఫలమైన సిఐ శంకరయ్యకు సీఎం ఆశీస్సులు లేకుండా వుంటాయా? సీఐ శంకరయ్య సస్పెన్షన్ ను ఎత్తివేసి ప్రమోషన్ ఇవ్వడం నేరంలో పాలుపంచుకోవడమే అవుతుంది. సీఎం ఆశీస్సులు లేకుండా పులివెందల పోలీసులు సిబిఐ ఎస్పి పై కేసు పెట్టడం సాధ్యమా? అసెంబ్లీలోనే అవినాష్ రెడ్డికి సీఎం క్లీన్ చిట్ ఇవ్వడం నేరస్తుని సమర్థించడం కాదా? వివేక క్రూర హత్యకు అవినాష్ రెడ్డి సూత్రధారి అని గూగుల్ టేక్ అవుట్ తో సహా అనేక రుజువులు ఉన్నాయి. సామాన్యులు సైతం బహిరంగంగా చూసి నమ్ముతున్నప్పుడు, పులివెందుల అంతా కోడై కూస్తున్నా జగన్

**జగన్‌రెడ్డి ఖజానా కళకళ... జనం బతుకులు వెలవెల**

# వైసీపీ పాలనపై టిడిపి ప్రజా చార్జ్‌షీట్

రెడ్డి నిందితుడు అవినాష్ రెడ్డిని ఎందుకు సమర్థిస్తున్నారు? ఎందుకు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడు? తన, తన భార్య పాత్రను కప్పి పెట్టుకోవడానికి కాకుంటే అవినాష్ రెడ్డిని ఎందుకు అంతగా సీఎం సమర్థిస్తున్నారు? తల్లి, చెల్లితోపాటు వైఎస్ రాజశేఖర్ రెడ్డి సొంత తమ్ముడి కుటుంబాన్ని కాదని అవినాష్ రెడ్డిని సమర్థించడం, కాపాడటం చూస్తే తన పాత్రను అవినాష్ బయట పెడతారేమోనని భయం కాకపోతే మరేమిటి? నరహంతకుల్ని సమర్థించే సీఎం అధికారంలో ఉంటే రాష్ట్రంలోని పౌరుల ప్రాణాలకు రక్షణ ఉండదు. కాబట్టి పౌరుల ధన, మాన, ప్రాణ, ఆస్తులకు రక్షణ ఉండాలంటే జగన్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేసి, విచారణకు సహకరించాలని మొదటి అంశంగా చార్జిషీట్ డిమాండ్ చేస్తోంది.

## 2. లూటీలు

### జగన్ రెడ్డి కుటుంబ లూటీ (2019-23)

| | | |
|---|---|---|
| 1 | మద్యం కమీషన్లు | రూ.41,000 కోట్లు |
| 2 | మైనింగ్ దోపిడి | రూ.35,000 కోట్లు |
| 3 | ఇసుక దోపిడీ | రూ.12,000కోట్లు |
| 4 | సిలికా మరియు బీచ్ శాండ్ | రూ.10,000కోట్లు |
| 5 | భారతి సిమెంట్, సిమెంట్ సిండికేట్ లో కమీషన్లు | రూ.12,000 కోట్లు |
| 6 | భూ కుంభకోణాలు | రూ.40,000 కోట్లు |
| 7 | సాగునీటి ప్రాజెక్టుల్లో కమీషన్లు | రూ.2,500 కోట్లు |
| 8 | విద్యుత్ ఒప్పందాల్లో కమీషన్లు వగైరా | రూ.10,000 కోట్లు |
| 9 | పోర్టుల్లో కమీషన్‌లు | రూ.4,000 కోట్లు |
| 10 | అముల్ లో కమీషన్ | రూ.1000 కోట్లు |
| 11 | ప్రభుత్వ కొనుగోళ్లలో కమీషన్ | రూ.10,000కోట్లు |
| 12 | ఎర్రచందనం దోపిడీ | రూ.25,000 కోట్లు |
| 13 | గంజాయి, డ్రగ్స్ | రూ.10,000కోట్లు |
| 14 | లేపాక్షి భూ కుంభకోణం, సరస్వతి పవర్, సూట్ కేస్ కంపెనీలు | రూ.15,000 కోట్లు |
| | | **రూ.2,27,500 కోట్లు** |

| | | |
|---|---|---|
| 1. | 2004-09 మధ్య సీబీఐ గుర్తించిన అక్రమ ఆస్తులు | రూ.43,000 కోట్లు |
| | సీబీఐ గుర్తించకుండా వదిలేసిన అక్రమ ఆస్తులు | రూ.60,000 కోట్లు |
| | | **రూ.3,30,500 కోట్లు** |

**జగన్‌రెడ్డి ఖజానా కళకళ... జనం బతుకులు వెలవెల**

చైతన్యరథం

# వైసీపీ పాలనపై టిడిపి ప్రజా చార్జ్‌షీట్

- 2004లో కేవలం రూ. కోటి 73 లక్షల ఆస్తి మాత్రమే కలిగి, హైదరాబాద్ లో ఉన్న ఇల్లు కూడా అమ్ముకునే స్థితిలో వున్న జగన్ రెడ్డి కేవలం 18 ఏళ్లలోనే 3 లక్షల కోట్లకు పైగా ఆస్తికి ఎలా అమాంతం ఎగబాకగలిగారు?
- బహిరంగంగా 16 కెంపెనీలకు, రహస్యంగా 50 సూట్ కేసు కంపెనీలకు, వేలాది ఎకరాలకు, 5 నగరాలలో అదిరిపోయే ప్యాలెస్ లకు అధిపతి ఎలా అయ్యారు? ఇది లూటీ కాకపోతే మరేమిటి?
- నాలుగేళ్లలో ఒక్కొక్క కుటుంబంపై పెరిగిన ధరల భారం రూ.2,40,000
- నాలుగేళ్లలో ఒక్కో కుటుంబంపై పెరిగిన పన్నుల భారం రూ.1,52,413
- నాలుగేళ్లలో ఒక్కో కుటుంబంపై పెరిగిన అప్పుల భారం రూ.3,94,000
- నాలుగేళ్లలో ఒక్కో కుటుంబంపై పడిన మొత్తం భారం రూ.7,86,413
- 6 లక్షల కోట్లు అప్పులు తెచ్చి అందులో రూ.2 లక్షల కోట్లు సంక్షేమ పథకాలకు ఇచ్చారు. మిగిలిన రూ. 4 లక్షల కోట్లు ఏమయ్యాయి? పెంచిన పన్నులు, ధరలు, ఛార్జీల ద్వారా వచ్చిన నిధులు ఏమయ్యాయి?. అభివృద్ధి ఏమాత్రం లేదు, వచ్చిన నిధులు జగన్ రెడ్డి, ఆయన ముఠా లూటీకి బలయ్యాయి. రాష్ట్రం అప్పుల ఊబిలోకి పోవడానికి జగన్ రెడ్డి అవినీతి, అసమర్థతలే కారణం కాదా? అని ఛార్జిషీట్ నిలదీస్తోంది. ఇలాంటి దోపిడీదారులు అధికారంలో కొనసాగే నైతిక హక్కు ఏమాత్రం లేదు.

## 3. విధ్వంసాలు

- నాలుగున్నరేళ్ల జగన్ విధ్వంసకర పాలనలో రూ.2 లక్షల కోట్ల విలువైన అమరావతిని నిర్వీర్యం చేయడం, 26 జిల్లాల జీవనాడైన పోలవరాన్ని అటకెక్కించడం, 3వేల మంది రైతులపై అక్రమ కేసులు పెట్టారు, రైతన్నలకు బేడీలు వేసి విధ్వంసకరాంధ్రప్రదేశ్ గా మార్చారు.
- రూ.5లకే నిరుపేదలకు కడుపు నిండా అన్నం పెట్టే అన్నక్యాంటీన్ లు విధ్వంసం చేసి పేదల కడుపు కొట్టారు.
- రాష్ట్రంలో దేవుళ్లకే రక్షణ లేకుండా పోయింది. 4 ఏళ్లల్లో 286 దేవాలయాలు ధ్వంసం చేసి కోట్లాది మంది హిందువుల మనోభావాలు దెబ్బతీశారు.
- ప్రజలకు ఉపయోగపడే ప్రజావేదికను కూల్చివేతతో విధ్వంసకర పాలనకు నాంది పలికారు.
- స్థానిక సంస్థల ఎన్నికల్లో విధ్వంస రాజకీయాలకు పాల్పడ్డారు. ప్రతిపక్ష పార్టీ నాయకులపై 2వేలకు పైగా దాడులకు పాల్పడ్డారు. రిగ్గింగ్, కిడ్నాప్ లు, ఆస్తుల ధ్వంసం, బలవంతపు ఏకగ్రీవాలతో చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు.
- కోవిడ్ సమయంలో ఎన్నికలు వాయిదా వేసి ప్రజల ప్రాణాలు కాపాడిన రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఇసి) నిమ్మగడ్డ రమేష్ పై దాడులకు పాల్పడ్డారు.
- చీకటి జీవో నెం.1ని తెచ్చి ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేశారు.
- ప్రజలకు వాస్తవాలు చెప్పే పత్రికలు, మీడియాలపై ఉక్కు పాదం మోపేందుకు జీవో నెం. 2430ని తెచ్చారు. టీవీ-5, ఏబీఎన్, ఈనాడులపై విద్వేషాలు రెచ్చగొడుతున్నారు.
- చట్టసభల్లో ప్రతిపక్షాలపై భౌతికంగా, మౌకికంగా దాడులకు పాల్పడ్డారు. మండలి ఛైర్మన్ ను నువ్వు సాయిబుకే పుట్టావా అంటూ అవమానపాలు చేశారు.

**జగన్‌రెడ్డి ఖజానా కళకళ... జనం బతుకులు వెలవెల**

# వైసీపీ పాలనపై టిడిపి ప్రజా చార్జ్‌షీట్

- జగన్ రెడ్డి నాలుగేళ్లలో ఉత్తరాంధ్ర విధ్వంసానికి పాల్పడ్డాడు. రుషికొండను బోడిగుండుగా మార్చారు. సహజ వనరులను కొల్లగొట్టుతూ జీవన విధ్వంసం, పర్యావరణ విధ్వంసంకు పాల్పడుతున్నారు. ఏజెన్సీలో గంజాయిసాగు,అక్రమ మైనింగ్ విశాఖలో 40వేల కోట్ల రూపాయల విలువైన భూములను దోచుకున్నారు. భోగాపురం, విభజన హామీలను నిర్వీర్యం చేశారు.
- 4 ఏళ్లల్లో రాయలసమీలో పెనువిధ్వంసం ప్రాజెక్టులను గాలికొదిలేశారు. హంద్రీనీవా, గాలేరు నగరిని అటకెక్కించారు. న్యాయబద్ధమైన నదీజలాల హక్కులను రాబట్టుకోలేకపోయారు. వలసలు పెరిగిపోతున్నా పట్టించుకోలేదు. అప్పరభద్రను ప్రశ్నించలేకపోవడంతో రాయలసీమ ద్రోహిగా మిగిలిపోయారు.
- ప్రభుత్వ అడ్డగోలు, అప్రజాస్వామిక నిర్ణయాలను, అసంబద్ధ ఉత్తర్వులను రద్దు చేశారన్న అక్కసుతో న్యాయవ్యవస్థపైనే దాడికి దిగారు.
- గుడ్డి సంతకాలు పెట్టని ఉన్నతాధికారులపై బెదిరింపులకు పాల్పడుతున్నారు. నిజాయితీగా పని చేస్తున్న ఏ.బి. వెంకటేశ్వరరావు, పిన్నమనేని ఉదయ్ బాస్కర్ వంటి అధికారులను మనోవేదనకు గురి చేశారు.
- పోలీస్ వ్యవస్థను జగన్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా మార్చుకొని చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడేలా చేస్తున్నారు.
- ప్రధాన ప్రతిపక్ష పార్టీ కేంద్ర కార్యాలయాన్ని ధ్వంసం చేసి రాక్షసానందం పొందారు. గన్నవరం, మాచర్లలో పార్టీ కార్యాలయాలకు నిప్పు పెట్టారు.
- నాణ్యమైన విద్యను బోధించే గీతం యూనివర్సిటీపై జేసీబీలతో దాడులకు పాల్పడ్డారు.
- భూముల దోపిడీ కోసం స్వాతంత్ర్యం నుండి సేవలందిస్తున్న ఎయిడెడ్ విద్యా వ్యవస్థను సర్వనాశనం చేశారు.
- కొత్త రోడ్లు వేయకపోగా ఉన్న రోడ్లు ధ్వంసం అవుతున్నా మరమ్మత్తులు చేయకుండా చోద్యం చూస్తున్నారు.
- జే ట్యాక్స్ కమీషన్ల కోసం పరిశ్రమలు, పారిశ్రామిక వేత్తలపై బెదిరింపులకు పాల్పడటంతో పక్క రాష్ట్రాలకు పారిపోతున్నాయి.
- నాలుగేళ్లలో కొమ్మారెడ్డి పట్టాభిరాం, అయ్యన్నపాత్రుడు, జూలకంటి బ్రహ్మారెడ్డి, సబ్బంహరి, పల్లం శ్రీనివాస్ రావు వంటి నాయకుల ఇళ్లపై దాడులు చేసి మారణహోమం సృష్టించారు.

## 4. విద్వేషాలు

- అర్హతలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అందించకుండా కులం, మతం, ప్రాంతం, పార్టీల ఆధారంగా విద్వేష రాజకీయాలకు పాల్పడుతున్నారు. పెన్షన్లు 6 లక్షల మందికి తొలగించారు. రైతు భరోసాకు కులాలు ఆపాదించారు.
- జగన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు పెట్టడం ప్రతి ఒక్కరి హక్కు అని అన్నారు. అధికారంలోకి వచ్చాక సోషల్ మీడియాలో పోస్టు పెడితే అక్రమ కేసులు నమోదు చేస్తున్నారు.
- ప్రజల భావ ప్రకటన హక్కుపై ముప్పేట దాడి చేస్తున్నారు. దేశ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను హరిస్తున్నారు.
- 100 మంది టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై సీఐడీ పోలీసులు 150 పైగా అక్రమ కేసులు నమోదు చేశారు.

**జగన్‌రెడ్డి ఖజానా కళకళ... జనం బతుకులు వెలవెల**

# వైసీపీ పాలనపై టిడిపి ప్రజా చార్జ్‌షీట్

- టీడీపీ మీడియా కో-ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, సీనియర్ జర్నలిస్టులుకోగంటి శ్రీనుబాబు, కొల్లాఅంకబాబు, రమ్య దాసరి, పరుచూరి కోటి వంటి వారిని అక్రమంగా అరెస్టు చేశారు.
- 60 ఏళ్ల వయసున్న రంగనాయకమ్మపై అక్రమ కేసు బనాయించారు.
- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అరాచకాలు, దందాలను సోషల్ మీడియాలో బయట పెట్టినందుకు టీడీపీ కార్యకర్త చేనేత వర్గానికి చెందిన అడ్వకేట్ నందం సుబ్బయ్యను దారుణంగా హత్య చేశారు.
- టీడీపీ కార్యాలయంలో పని చేసే సాంబ, వేణు, శ్రీకాకుళం ఐటీడీపీ కోఆర్డినేటర్ గార్లపాటి వెంకటేశ్‌లకు సంబంధం లేని పోస్టుల విషయంలో అరెస్టు చేసి కస్టోడియల్ టార్చర్ చేశారు.
- జగన్ రెడ్డి ప్రజావ్యతిరేక పాలనను ఎండగడుతున్నారనే విద్వేషంతో టీవీ 5, ఏబీఎన్ ఛానళ్లపై వేధింపులకు పాల్పడుతున్నారు. ఆయా ఛానళ్ల ప్రసారాలను సైతం నిలిపివేశారు.
- ప్రజావేదిక కూల్చివేశారు- రకరకాల కారణాలు చూపి ప్రతిపక్షం గొంతును నొక్కేస్తున్నారు. జడ్ ప్లస్ క్యాటగిరీ సెక్యూరిటీ కలిగిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై వైసీపీ గూండాలు పదే పదే దాడికి యత్నిస్తున్నారు.
- చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, నారాయణగారిపై అక్రమ కేసులు పెట్టారు.
- నాలుగేళ్లలో 365 మంది టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి కస్టోడియల్ టార్చర్‌కు పాల్పడ్డారు. ఎంపీ రఘురామకృష్ణంరాజుపై కస్టోడియల్ టార్చర్ చేశారు.
- టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడికి పాల్పడ్డారు- గన్నవరం టీడీపీ కార్యాలయాన్ని దహనం చేశారు- మాచర్లలో బ్రహ్మారెడ్డి ఇంటిని ధ్వంసం చేశారు.
- ఎన్నికల ఏర్పాట్ల పరిశీలనకు వెళ్లిన బొండా ఉమామహేశ్వరరావు, బుద్దా వెంకన్న, లాయర్ కిషోర్‌పై హత్యా యత్నం- పుంగనూరులో రామచంద్ర యాదవ్ గృహధ్వంసం -పల్లా శ్రీనివాస్ వాణిజ్య సముదాయ కూల్చివేతలు
- గంటా సుబ్బారావు, లక్ష్మీ నారాయణపై అక్రమ కేసులు- అయ్యన్న పాత్రుడిపై కక్ష గట్టి ఇంటి ప్రహరీలు కూల్చారు- గీతం యూనివర్శిటీపై కక్షగట్టి ఆస్తులు ధ్వంసం చేశారు-సబ్బం హరి ఇంటిని కూల్చేందుకు ప్రయత్నించారు.
- పాదయాత్రలో నారాలోకేశ్‌కు సమస్యలు చెప్పిన రజకవర్గానికి చెందిన మహిళ టిఫిన్ షాపు కూల్చారు.
- గౌతు లచ్చన్న వారసురాలు గౌతు శిరీష అమ్మఒడి పథకంలోని అక్రమాలను ప్రశ్నించినందుకు సీఐడీ కేసు పెట్టి, విచారణ పేరుతో వేధింపులకు దిగారు.
- ఈఎస్ఐ కేసులో విజిలెన్స్ ఎన్ ఫోర్సుమెంట్ కేసులో అచ్చెన్నాయుడు పేరు లేకపోయినా అక్రమంగా కేసు పెట్టి 78 రోజులు రిమాండ్ విధించారు.
- మోకా భాస్కర్ రావు అనే వైసీపీ నేత హత్య కేసులో సంబంధం లేకుపోయినా మాజీ మంత్రి కొల్లు రవీంద్రపై కేసు పెట్టి 52 రోజులు జైల్లో పెట్టారు.
- టీడీపీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబుపై అక్రమంగా సీఐడీతో కేసు నమోదు చేయించి అరెస్టు చేశారు.
- గంజాయి స్మగ్లింగ్‌పై ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు టీడీపీ నేత పట్టాభి ఇల్లు, టీడీపీ జాతీయ కార్యాలయంపై దాడికి పాల్పడ్డారు.

## జగన్‌రెడ్డి ఖజానా కళకళ... జనం బతుకులు వెలవెల

# వైసీపీ పాలనపై టిడిపి ప్రజా ఛార్జ్‌షీట్

- ఓ వివాహానికి హాజరైనందుకు మాజీ మంత్రులు యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చిన్నరాజప్పపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు పెట్టారు.
- స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో మాచర్ల వెళ్లిన బోండా ఉమామహేశ్వరరావు, బుద్ధా వెంకన్న, పారా కిశోర్‌పై కారుపై వైసీపీ కార్యకర్త తురకా కిషోర్ (మాచర్ల మున్సిపల్ ఛైర్మన్) మాచర్లలో దాడికి పాల్పడ్డాడు.
- నాలుగేళ్లలో 73 మంది టీడీపీ కార్యకర్తలను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. వేలాది మంది నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టారు.
- ఎస్సీ, ఎస్టీలపై  అట్రాసిటీ కేసులు పెట్టి చట్టాన్ని నీరుగార్చుతున్నారు.
- మద్యం అక్రమాలు, ఇసుక అక్రమాలను ప్రశ్నించిన వారిని కిరాతకంగా చంపేశారు. ఇసుక అక్రమ రవాణాను ప్రశ్నించిన వరప్రసాద్ అనే యువకుడిని పోలీస్ స్టేషన్లోనే గుండుకొట్టి అవమానించారు.

## 5. అబద్ధాలు

- వివేకానందరెడ్డి హత్యలో చంద్రబాబు సహా టీడీపీ నేతల ప్రమేయం ఉందని, కేసు సీబీఐకి అప్పగించాలని ప్రతిపక్ష నేతగా డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చాక సీబీఐ విచారణ వద్దంటూ పిటిషన్ ఉపసంహరించుకున్నారు. వివేకా హంతకుల కొమ్ము కాస్తున్నారెందుకు? తాడేపల్లి గుట్టు రట్టవుతుందనా?
- 15-03-2019 తెల్లవారుజామునే వివేకా హత్య గురించి తెలిసి కూడా గొడ్డలివేటును గుండెపోటుగా సాక్షిలో ప్రచారం చేశారు. 'జగనాసుర రక్త చరిత్ర'ను కప్పిపెట్టుకోవడానికి నారాసుర రక్త చరిత్ర అంటూ సాక్షిలో వికృత రాతలు రాయించారు.
- అమరావతిలో ఇన్ సైడర్ ట్రేడింగ్ జరిగిందంటూ నిందలేసి అమరావతి ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్రలు చేశారు. ఇన్ సైడర్ ట్రేడింగ్ పై ఎటువంటి రుజువులు చూపనందున హైకోర్టు కొట్టివేసింది.
- పోలవరాన్ని ఏటీఎంగా వాడుకున్నారని దుష్ప్రచారం చేశారు. పోలవరంలో అవినీతి జరగలేదని ఢిల్లీ హైకోర్టులో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అఫిడవిట్ సమర్పించింది.
- హాయ్ ల్యాండ్ భూములు నారా లోకేశ్ కొట్టేశారని అబద్ధాలు ప్రచారం చేశారు. హైకోర్టు అటాచ్ మెంట్‌లో ఉన్న హాయ్ ల్యాండ్ భూముల్ని ఎలా కొట్టేయ్యగలరు అనే ఇంగిత జ్ఞానం లేకుండా అడ్డంగా నిందలేశారు.
- తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి పింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఉందని అభాండాలు వేశారు. టీటీడీ రికార్డుల్లో అసలు పింక్ డైమండ్ అనేదే లేదని టీటీడీ ఈవో ధర్మారెడ్డ ప్రకటించారు. దీనిపై కోర్టులో కేసును టీటీడీ ఉపసంహరించుకొన్నది.
- ఎన్టీఆర్‌కు వెన్నుపోటు అంటూ పదేపదే నిందలేస్తున్నారు. ఎన్టీఆర్‌కు ప్రక్కపోటు పొడిచిన లక్ష్మీపార్వతిని జగన్ రెడ్డి చేరదీశారు. బాబాయిపై గొడ్డలివేటు వేసిన అబ్బాయి అబద్ధాలకు హద్దు లేకుండా పోయింది. ఎన్టీఆర్ కన్న బిడ్డలందరూ ఆనాడు చంద్రబాబుతో ఉన్నారన్న ఇంగితాన్ని మరచి పదేపదే అబద్ధపు ప్రచారం చేస్తున్నారు.
- వ్యవసాయం దండగ అన్నారనేది పెద్ద అబద్ధం. రుజువు చేయమని అసెంబ్లీలో నిలదీస్తే పారిపోయారు.
- నాది పేదల కులం అన్న మాట సందర్భంలో చెప్పిన మాటను వక్రీకరించి దళితుల్ని మోసం చేస్తున్నారు. అలాగే లోకేశ్ గారి మాటల్నీ వక్రీకరించారు.

**జగన్‌రెడ్డి ఖజానా కళకళ... జనం బతుకులు వెలవెల**

చైతన్యరథం

# వైసీపీ పాలనపై టిడిపి ప్రజా చార్జ్‌షీట్

- టీడీపీ మేనిఫెస్టో వెబ్‌సైట్ నుండి తొలగించారని అబద్దపు ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ వెబ్ సైట్‌లో ఉన్నదనే విషయాన్ని జగన్ రెడ్డి తెలుసుకోవాలి.
- అధికారంలోకి వస్తే అమరావతినే రాజధానిగా కొనసాగిస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు రాజధానులంటూ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు.
- పోలవరం నిర్వాసితులకు ఎకరానికి రూ.19 లక్షలు ఇస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చారు. తర్వాత హామీ ఇవ్వలేదని మాట మార్చారు.
- ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని చెప్పారు. 4 ఏళ్లల్లో ఒక్క డీఎస్సీ నిర్వహించలేదు. ఏపీలో 45,355 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎలిమెంటరీ స్థాయిలో 39,008, సెకండరీ స్థాయిలో 6,347 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.
- అధికారంలోకి వస్తే ధరలు, పన్నులు, ఛార్జీలు పెంచమని చెప్పారు. కానీ నాలుగేళ్లలో ఒక్కో కుటుంబంపై రూ.7,86,413 భారం మోపారు.
- అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యపాన నిషేదం చేస్తానని మహిళలను నమ్మించి ఓట్లు వేయించుకున్నాడు. నాన్న బుడ్డీలో రూ.70 వేలు కొట్టేస్తూ మద్యం ధరలు పెంచి రూ.42 వేల కోట్లు దోచుకున్నాడు.
- ప్రతిపక్ష నాయకుడిగా విద్యుత్ ఛార్జీలు పెంచమని చెప్పారు. నాలుగేళ్లలో 7 సార్లు ఛార్జీలు పెంపు, అప్పుల తెచ్చి రూ.57 వేల కోట్ల భారాలు వినియోగదారులపై మోపారు.
- 25 మందికి 25 మంది ఎంపీలనిస్తే కేంద్ర మడలు వంచి ప్రత్యేక హెూదా తెస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక తన అవినీతి కేసుల కోసం రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలేశారు.
- అక్క చెల్లెమ్మలకు అన్యాయం జరిగితే గన్ను కంటే ముందు జగన్ ముందువస్తాడని చెప్పారు. నాలుగేళ్లలో మహిళలపై 52,587 నేరాలు జరిగినా ఒక్కరికీ న్యాయం చేయలేదు. మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసుల్లో ఏపీ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది.
- రాష్ట్రంలో ఏడాదికి 5 లక్షల ఇళ్లనిర్మాణం చేపడతామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టారు. నాలుగేళ్లలో నిర్మించింది కేవలం 5 ఇళ్లు మాత్రమేనని కేంద్ర మంత్రి సాధ్వినిరంజన్ జ్యోతి పార్లమెంటు సాక్షిగా చెప్పారు. (పిఎంఎవై రూరల్).
- అమరావతి ప్రాంతం స్మశానం, ఎడారి, నివాసయోగ్యం కాదంటూ అనేక ఆరోపణలు చేసి ఇప్పుడు అదే ప్రాంతంలో సెంటు పట్టాలతో ప్రజలను మభ్యపెడుతున్నాడు.
- తెలుగుదేశం ప్రభుత్వం 37 మంది డీఎస్పీల ప్రమోషన్లు కమ్మ సామాజిక వర్గానికి ఇచ్చారని అబద్ధపు ప్రచారం చేశారు. వాస్తవానికి అందులో ముగ్గురు మాత్రమే కమ్మ సామాజిక వర్గానికి చెందినవారు.
- భూమిపై నిర్మించని రింగురోడ్డులో లింగమనేని రమేష్, నారాయణ కుటుంబీకులకు అయాచిత లబ్ధిచేశారంటూ అబద్ధపు ప్రచారం చేస్తున్నాడు. రింగురోడ్డుకు 5-6 కి.మీ దూరంలో లింగమనేని భూములు ఉన్నాయి.

**జగన్‌రెడ్డి ఖజానా కళకళ... జనం బతుకులు వెలవెల**

# వైసీపీ పాలనపై టిడిపి ప్రజా చార్జ్‌షీట్

## మాటతప్పి, మడమ తిప్పిన జగన్ రెడ్డి

1. మద్యనిషేధంపై మాటతప్పి, మడమ తిప్పాడు
2. వారంలో సీపీఎస్ రద్దు
3. ఇద్దరు పిల్లలకు అమ్మఒడి
4. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ
5. మెగా డీఎస్సీ
6. అమరావతి రాజధానిపై
7. 3ఏళ్లలో కడప స్టీల్ ప్లాంట్ పూర్తి
8. డ్వాక్రా మహిళలకు సున్నావడ్డీ రూ.10 లక్షలకు పెంచుతామని 3 లక్షలకు కుదింపు
9. రైతు భరోసా రూ.12,500 ఇస్తామని రూ.7,500 లకు కుదింపు
10. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా

## జగన్‌రెడ్డి ఖజానా కళకళ... జనం బతుకులు వెలవెల





## జనసంద్రంగా మారిన జమ్మలమడుగు

చైతన్యరథం

# కష్టాలు చూశా.. కన్నీళ్లు తుడుస్తా..

(మొదటి పేజీ తరువాయి)



నారా లోకేష్ పేర్కొన్నారు. జమ్మలమడుగులో నిర్వహించిన భారీ బహిరంగసభలో యువనేత లోకేష్ మాట్లాడుతూ మహానాడు మినీ మ్యానిఫెస్టోకే వైసిపి నాయకులు ప్యాంట్లు తడిపేసుకుంటున్నారు. ఇక పూర్తి మ్యానిఫెస్టో వస్తే వైసిపి దుకాణం బంద్. హామీలు అన్ని ఎలా అమలు చేస్తారని వైసిపి నాయకులు ప్రశ్నిస్తున్నారు. పేటీఎమ్ డాగ్స్ అన్ని రోడ్ల మీదకి వచ్చి అరుస్తున్నాయి. జగన్ అప్పుల అప్పారావు. మా చంద్రన్న సంపద సృష్టికర్త. జగన్ ది దొబ్బే గుణం. చంద్రన్నది పెట్టే గుణం. జగన్ మోసగాడు. చంద్రన్న మొనగాడు. అధికారంలోకి వచ్చాక హామీలన్నీ అమలుచేసి తీరుతారు. మీ కష్టాలు తెలుసుకున్న తరువాత మీ అన్న చంద్రన్న మహాశక్తి పథకం కింద పేరుతో సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించారు. మహాశక్తి పథకం కింద. ఆడబిడ్డ నిధి. 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు. 5 ఏళ్లకు రూ.90 వేలు. తల్లికి వందనం. ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు దీపం పథకం. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం. ఉచిత ప్రయాణం. మహిళలకు ఉచిత ప్రయాణం. జగన్ ఆర్టీసీ టికెట్ ధర పెందితే మీ చంద్రన్న టికెట్ లేకుండా చెయ్యాలని అనుకుంటున్నారు అని వివరించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో అమలు చేసిన అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మైనార్టీల సంక్షేమం కోసం ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తాం. రెడ్డి సోదరులు కూడా ఆలోచించండి. మీరు కోట్లు ఖర్చు చేసి జగన్ ని గెలిపించుకున్నారు. మీకు ఇప్పుడు వైసిపి లో కనీస గౌరవం దక్కుతుందా. ఒక్క టిడిపి లోనే అందరికి గౌరవం దక్కుతుందని చెప్పారు.

### జమ్మలమడుగు అదిరిపోయింది

జమ్మలమడుగు జోష్ అదిరిపోయింది. లోకేష్.. భూపేష్ జోడీ అదిరిపోయింది కదూ. పెన్నా నది నీళ్లలోని పౌరుషం జమ్మలమడుగు ప్రజల్లో ఉంటుంది అని లోకేష్ పేర్కొన్నారు. నారాపుర వెంకటేశ్వరస్వామి ఆలయం, కన్యకాపరమేశ్వరిదేవి ఆలయం, అంబా భవాని దేవాలయం ఉన్న పుణ్యభూమి జమ్మలమడుగు. ఘన చరిత్ర ఉన్న గండి కోటని ఎవడూ టచ్ చెయ్యలేకపోయాడు. అలాగే జమ్మలమడుగు ప్రజల్ని టచ్ చేసే దమ్ము కూడా ఎవడికి లేదు. ఫ్యాక్షన్ ప్రాంతంగా ముద్రపడిన జమ్మలమడుగులో స్వాతంత్ర్య సమరయోధుడు ఎద్దుల. ఈశ్వర్ రెడ్డి గారిని ఎంపీగా గెలిపించారు. చేనేత వర్గానికి చెందిన కుండా రామయ్య గారిని ఎమ్మెల్యేగా గెలిపించారు. మూడు నదులు, మూడు జిల్లాలకు సెంటర్ జమ్మలమడుగు. దమ్మున్న నేల జమ్మలమడుగులో పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం. మోసగాడు జగన్ ఏకంగా సొంత బాబాయ్ నే లేపేసాడు. ఇప్పుడు సీబీఐ మోసగాడు జగన్ అండ్ కో బండారం బయటపెట్టింది. రహస్య సాక్ష్యం తో వణికిపోయి జగన్ ఢిల్లీ పరిగెత్తాడు. బాబాయ్ మర్డర్ కేసు లో అరెస్ట్ కాకుండా కాపాడాలని ఢిల్లీ పెద్దల కాళ్లు పట్టుకున్నాడు అంట. ఎన్ని కాళ్లు పట్టుకున్నా బాబాయ్ ఆత్మ నిన్ను వెంటాడుతుంది మోసగాడు జగన్ అని హెచ్చరించారు.

### మాటతప్పిన మోసగాడు జగన్

ఇచ్చిన ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయని మోసగాడు జగన్. అందుకే పేరు మార్చి మోసగాడు జగన్ అని పేరు పెట్టాను. మోసగాడు జగన్ మహిళల్ని నమ్మించి ముంచేసాడు అని విమర్శించారు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడు. నిషేదం లేకపోగా బూమ్ బూమ్, గోల్డ్ మెడల్, ప్రెసిడెంట్ మెడల్ లాంటి జే బ్రాండ్లు తీసుకొచ్చాడు. ఇప్పుడు ఎం మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు. మోసగాడు జగన్ యువత ఎప్పటికీ పేదరికంలో ఉండాలని కోరుకుంటున్నాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు. గ్రూప్2 లేదు, డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ.77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు అని చెప్పారు.

### అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ భృతి

యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం అని లోకేష్ వెల్లడించారు. మోసగాడు జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. జగన్ పాలనలో ఏపీ రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 3, కౌలు రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 2 లో ఉంది. పుండు మీద కారం జల్లినట్టు రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు. రాయలసీమలో 1000 అడుగుల వరకూ బోర్లు వేస్తే కానీ నీళ్లు రావు.మరి కరెంట్ బిల్లు ఎంత వస్తుందో ఆలోచించండి. మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్లు. రైతుల బాధలు చూసాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం. మోసగాడు జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు. టీచర్లను మద్యం దుకాణాల ముందు నిలబెట్టి అవమానించాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. జీతం ఒకటో తారీఖున వచ్చే దిక్కు లేదు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ. డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది.ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని చెత్త ప్రభుత్వం ఇది అని విమర్శించారు.

### రూ.లక్షకోట్ల ఆస్తి ఉన్నవాడు పేదోడా?

జగన్ సంగనాచి కబుర్లు చెబుతున్నాడు. నేను పేదవాడ్ని అంటూ ప్రజల చెవిలో క్యాలీఫ్లవర్ పెడుతున్నాడు. లక్ష కోట్లు ఆస్తి ఉన్నవాడు పేదవాడా? అని లోకేష్ ప్రశ్నించారు. లక్ష రూపాయల చెప్పులు వేసుకునే వాడు పేదవాడా? వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ తాగేవాడు పేదవాడా? బెంగుళూరులో ప్యాలస్, హైదరాబాద్ లో ప్యాలస్, తాడేపల్లి లో ప్యాలస్, ఇడుపులపాయలో ప్యాలస్, ఇప్పుడు వైజాగ్ లో మరో ప్యాలస్ కడుతున్నాడు. ఇన్ని ప్యాలస్ లు ఉన్నవాడు పేదవాడా? సిమెంట్ కంపెనీలు, పవర్ ప్లాంట్లు, సొంత టివి, ఛానల్ ఉన్నవాడు పేదవాడా? పేదలు పడుతున్న బాధలు యువగళం లో చూసాను. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదాయాన్ని రెట్టింపు చేసి పేదరికం లేని రాష్ట్రం చేస్తామని చెప్పారు.

### కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్ జగన్

మోసగాడు జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా అని విమర్శించారు. మోసగాడు జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 8 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు. మోసగాడు జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. మోసగాడు జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటీన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ మోసగాడు జగన్.

### బిసిల బ్యాక్ బోన్ విరిచాడు

బీసీలకు బ్యాక్ బోన్ విరిచాడు మోసగాడు జగన్ అని లోకేష్ ధ్వజమెత్తారు. పేరుకే బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసారు. నిధులు కేటాయించలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ కట్ చేసి 16,500 మందిని పదవులకు దూరం చేసాడు. బీసీలను అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల అక్రమ కేసులు బీసీల పై పెట్టాడు. బీసీల కష్టాలు తెలుసుకున్నాం. అందుకే బీసీల భద్రత కోసం ప్రత్యేక బీసీ రక్షణ చట్టం తీసుకొస్తాం. బీసీలకు శాశ్వత కుల ధృవ పత్రాలు అందిస్తాం. బీసీలమని ఆరు నెలలకోసారి కుల ధృవపత్రాలు తీసుకోవాల్సిన దుస్థితి లేకుండా చేస్తాం. మొబైల్ లో ఒక్క బటన్ నొక్కగానే ఇంటికి బిసి కుల ధృవ పత్రాలు వచ్చే ఎర్పాటు చేస్తాం.అవి శాశ్వత కుల ధృవ పత్రాలు గా ఉపయోగపడేలా చట్టం లో మార్పులు తీసుకొస్తాం. దామాషా ప్రకారం బీసీ ఉపకులాలకు నిధులు, రుణాలు ఇస్తామని తెలిపారు.

### దళిత ద్రోహి జగన్

మోసగాడు జగన్ దళిత ద్రోహి. డాక్టర్ సుధాకర్ దగ్గర మొదలైంది. ఇప్పుడు డాక్టర్ అచ్చెన్న వరకూ వచ్చింది అని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక అక్రమాలను ప్రశ్నించినందుకు వరప్రసాద్ కి గుండు కొట్టించారు, మాస్క్ పెట్టుకోలేదని కిరణ్ ని కొట్టి చంపారు, జగన్ లిక్కర్ స్కామ్ పై పోరాడినందుకు ఓం ప్రతాప్ కి చంపేసారు. పెద్దిరెడ్డి అవినీతి పై పోరాడినందుకు జడ్జి రామకృష్ణ ని హింసించారు. ఒక్క కేసులో అయినా దళితుల పై దాడి చేసిన వారికి శిక్ష పడిందా? సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుడిని చంపేసిన ఎమ్మెల్సీ అనంతబాబు కి సన్మానం చేసి ఊరేగించారు. వైసిపి పాలనలో దళితులను చంపడానికి జగన్ స్పెషల్ లైసెన్స్ ఇచ్చారు. దళితులకు ఇవ్వాల్సిన 27 సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేసాడు జగన్. టిడిపి గెలిచిన వెంటనే దళితుల 27 సంక్షేమ కార్యక్రమాలు

XIఆ

# కష్టాలు చూశా.. కన్నీళ్లు తుడుస్తా..

( X వ పేజి తరువాయి)

తిరిగి ప్రారంభిస్తామన్నారు.

### మైనారిటీలనూ మోసగించాడు

మైనారిటీలను మోసం చేసాడు మోసగాడు జగన్. దుల్హన్. రంజాన్ తోఫా వంటి పథకాలు రద్దు చేశాడు అని లోకేష్ విమర్శించారు. మసీదు, ఈద్గా, ఖబర్ స్తాన్ ల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించలేదు. ఆత్మహత్య చేసుకోవడం మైనార్టీలు మహా పాపంగా భావిస్తారు. మోసగాడు జగన్ సీఎం అయ్యాక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. కేవలం వైసీపీ నాయకుల వేధింపుల వల్లే వాళ్లు ఆత్మహత్య చేసుకున్నారు. ఇప్పటి వరకూ దోషులకు శిక్షపడలేదు. నంద్యాలలో ఆర్టీఓ వేధింపులు తట్టుకోలేక కరిముల్లా ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు.ముగ్గురు పిల్లలతో కరిముల్లా భార్య పడుతున్న బాధలు జగన్ కి కనపడవు. ఇప్పటి వరకూ దోషులకు శిక్ష పడలేదు. ఇబ్రహీం అనే ముస్లిం నేతను నరసరావుపేటలో దారుణంగా నరికి చంపేశారు. పలమనేరులో మిస్బా అనే పదో తరగతి చెల్లిని వైసీపీ నాయకుడు సునీల్ టీసీ ఇప్పించి, బలవంతంగా వేధించడంతో, చదువుకు దూరం చేయడంతో ఆత్మహత్య చేసుకుంది. కర్నూలు లో హాజీరాని అత్యాచారం చేసి చంపేశారు. ఆమె తల్లి బేగంబీ కి కనీసం పోస్టుమార్టం రిపోర్ట్ ఇవ్వకుండా ప్రభుత్వం వేధించింది. ఇప్పటికీ ఆ తల్లికి న్యాయం జరగలేదు. ఈ కుటుంబాలకు న్యాయం చెయ్యాలి అని పోరాటం చేసింది టీడీపీ. టీడీపీ హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం. హజ్ యాత్రకు సహాయం చేసాం. ఆనాడు బీజేపీ తో పొత్తు ఉన్నా మైనార్టీల పై ఒక్క దాడి జరగలేదు, ఒక్క సంక్షేమ కార్యక్రమం ఆపలేదని చెప్పారు.

### సుధీర్ రెడ్డి సూట్ కేసు కథే వేరు

2019 ఎన్నికల్లో జమ్మలమడుగు జాతకం మార్చేస్తాడు అని భారీ మెజారిటీతో మూలె. సుధీర్ రెడ్డి గారిని గెలిపించారు. సుధీర్ రెడ్డి గారి జాతకం మారింది కానీ జమ్మలమడుగు జాతకం మారలేదు అని లోకేష్ పేర్కొన్నారు. సుధీర్ రెడ్డి ఉదయం రెండు సూట్ కేసులతో బయటకి వెళ్తాడు. ఒకటి ఖాళీ సూట్ కేసు, రెండోవది బీర్ కేసు. సాయంత్రం ఇంటికి వచ్చే సరికి బీర్ కేసు ఖాళీ అవుతుంది, సూట్ కేసు ఫుల్ అవుతుంది. ఎన్నికల ముందు వేసుకున్న చొక్కా బనియన్ నాది కాదు. నేను ఒక చిన్న డాక్టర్ ని అని చెప్పిన సుధీర్ రెడ్డి మాట మార్చాడు. ఇప్పుడు మాది జమిందారీ కుటుంబం అంటున్నాడు. ఇన్ని కోట్ల ఆస్తి సడన్ గా ఎలా వచ్చింది. బాబాయ్ మర్డర్ కేసులో నిందితులకు డబ్బులు ఇవ్వడం దగ్గర నుండి ఇసుక దోపిడీ, గ్రావెల్ దోపిడీ. పరిశ్రమల నుండి నెలనెలా కమిషన్, వెంచర్లు వేసే వాలి దగ్గర కమిషన్లు, ఉద్యోగస్తుల ట్రాన్సఫర్లలో కమిషన్, ఆఖరికి చీప్ గా చికెన్ షాపులు, మినరల్ వాటర్ ప్లాంట్ల దగ్గర కూడా కమిషన్లు. సుధీర్ రెడ్డి చరిత్ర తెలుసుకున్న తరువాత ఆయన పేరు మార్చాను. ఆయన డాక్టర్. సుధీర్ రెడ్డి కాదు యాక్టర్. సుధీర్ రెడ్డి అని విమర్శించారు.

### యాక్టర్ సుధీర్ రెడ్డి వసూళ్ల పర్వం

ఎన్నికల్లో అయిన ఖర్చు మొదటి నెలలోనే నియోజకవర్గంలో ఉన్న సిమెంట్, సోలార్ కంపెనీల నుండి వసూలు చేసాడు యాక్టర్. సుధీర్ రెడ్డి. మున్సిపల్ వర్క్స్ అన్ని యాక్టర్ సుధీర్ తన బినామీలకు ఇప్పించుకొని భారీగా ప్రజాధనం లూటీ చేస్తున్నాడు అని లోకేష్ ఆరోపించారు. నియోజకవర్గంలోని క్వారీలు, గ్రానైట్ పరిశ్రమల నుండి ప్రతి నెలా కప్పం కట్టించుకుంటున్నాడు యాక్టర్. సుధీర్ రెడ్డి. మైలవరం మండలంలోని సోలార్ పార్క్ యాజమాన్యాన్ని బెదిరించి యాక్టర్. సుధీర్ రెడ్డి కమిషన్ వసూలు చేస్తున్నాడు. అంగన్వాడి పోస్టులు కూడా అమ్ముకున్నాడు యాక్టర్.సుధీర్ రెడ్డి. యాక్టర్.సుధీర్ రెడ్డి దోపిడీ డిఫరెంట్ ఏకంగా లంచాన్ని అకౌంట్ లో ట్రాన్స్ ఫర్ చేయించుకున్న ఘనుడు. యాక్టర్.సుధీర్ రెడ్డి దోపిడీకి భయపడి ఎన్నో కంపెనీలు పారిపోయాయి. సోలార్



ఎనర్జీకి సంబంధించి స్ప్రింగ్ ఎనర్జీ కంపెనీ, అయానా కంపెనీ, సాఫ్ట్ బ్యాంక్ కంపెనీ. గండికోట ఆడిషనల్ లిఫ్ట్ ప్రాజెక్టు నిర్మించే కంపెనీ పారిపోయింది. గండికోట టూరిజం రోప్ వే ప్రాజెక్ట్ ఏర్పాటు చెయ్యాల్సిన కంపెనీ పారిపోయింది. నియోజకవర్గంలో పెన్నా నది ఇసుక, గ్రావెల్, ఫ్లైయాష్ ని దోపిడీ చేస్తున్నారు. యాక్టర్.సుధీర్ రెడ్డి ఎంత కక్కుర్తి వాడంటే ఆఖరికి ట్రాన్స్ పోర్ట్ కి వాడే టిప్పర్లు కూడా ఆయనవే వాడాలి అంట. చికెన్ షాపులు, మినరల్ వాటర్ ప్లాంట్లు నిర్వహించే వాళ్లు కూడా యాక్టర్.సుధీర్ రెడ్డికి కప్పం కట్టాలట. పేదలు, అనాథల కోసం ఏర్పాటు చేసిన నైట్ సెంటర్ ఆశ్రమంలో ఒక్కరికి కూడా భోజనం పెట్టకుండా లక్షల్లో బిల్లులు డ్రా చేసుకుంటున్నారు యాక్టర్.సుధీర్ రెడ్డి, ఆయన అనుచరులు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేసే కాంట్రాక్టర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నాడు యాక్టర్.సుధీర్ రెడ్డి. నియోజకవర్గంలో మట్కా, క్రికెట్ బెట్టింగ్ నడిపిస్తుంది ఎవరు? యాక్టర్.సుధీర్ రెడ్డి అనుచరులు. బాబాయ్ హత్య కేసులో నిందితులకు డబ్బులు, షెల్టర్ యాక్టర్.సుధీర్ రెడ్డి ఇచ్చినట్టు ఆరోపణలు కూడా ఉన్నాయని వివరించారు.

### జమ్మలమడుగుకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

జమ్మలమడుగు నియోజకవర్గంలో పాదయాత్ర చేసినప్పుడు జగన్ అనేక హామీలు ఇచ్చాడు. గండికోట రిజర్వాయర్ బాధితులకు రూ.10 లక్షల పరిహారం ఇస్తానని హామీ ఇచ్చాడు. మౌలికవసతులు కల్పిస్తానని హామీ ఇచ్చి మోసం చేసాడు అని లోకేష్ ధ్వజమెత్తారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే పునరావాస కాలనీల్లో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి పక్కాగా అమలు చేస్తాం. సిసి రోడ్లు, గుడి,బడి, త్రాగునీరు, కుటీర పరిశ్రమలు, పాడి పరిశ్రమ ఇలా అన్ని వసతులు కల్పిస్తాం. ప్రభుత్వం వచ్చిన వెంటనే స్టీల్ ప్లాంట్ కడతానని హామీ ఇచ్చాడు. రెండు సార్లు శంకుస్థాపన చేసాడే తప్ప పని ముందుకు సాగడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే స్టీల్ ప్లాంట్ పూర్తి చేస్తాం. ఆర్టిపిపి లో కార్మికులను రెగ్యూలరైజ్ చేస్తామని హామీ ఇచ్చాడు. జీతాలు పెంచుతాం అని హామీ ఇచ్చాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జీతాలు పెంచి కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరిస్తాం. జమ్మలమడుగులో పుట్టా, మా నాన్న ఇక్కడే డాక్టర్ గా పనిచేసారు, పులివెందులకు ధీటుగా జమ్మలమడుగుని అభివృద్ధి చేస్తా అని హామీ ఇచ్చి గుండు సున్నా చేసాడు. పులివెందుల లో బస్ స్టాండ్ కట్టలేని వాడు జమ్మలమడుగుని ఏం అభివృద్ధి చేస్తాడు? రాజోలు ప్రాజెక్ట్ పూర్తి చేస్తానని జగన్ ఇచ్చిన హామీ గాల్లో కలిసిపోయింది. మైలవరంలోని టెక్స్ టైల్స్ పార్క్ ని తెరిపిస్తానని హామీ ఇచ్చి మోసం చేసాడు. అధికారంలోకి వచ్చిన వెంటనే శనగ రైతులను ఆదుకుంటాం అని హామీ ఇచ్చాడు. క్వింటాకి రూ.6500 ఇచ్చి ప్రతి గింజా కొంటాం అని చెప్పి మోసం చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే శనగ రైతుల్ని ఆదుకుంటాం, పత్తి, మిరప రైతులకు పెట్టుబడి తగ్గించి గిట్టుబాటు ధర ఇస్తామని హామీ ఇచ్చారు.

### టిడిపి అధికారంలోకి వచ్చాక స్టీల్ ప్లాంట్ పూర్తిచేస్తాం

జమ్మలమడుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది టిడిపి. గ్రామాల్లో సిసి.రోడ్లు, పేదలకు టిడ్కో ఇళ్లు, తాగు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించింది టిడిపి. పెద్ద ఎత్తున పరిశ్రమలు తెచ్చింది టిడిపి అని లోకేష్ చెప్పారు. పేదల కోసం 1500 ఇళ్లు కడితే మిగిలిన 10 శాతం పనులు పూర్తిచేసి లబ్ది దారులకు ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం జగన్ ది. టిడిపి గెలిచిన వెంటనే టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్దిదారులకు ఇస్తాం. మైలవరం లో మెగా సోలార్ పార్క్ తెచ్చింది టిడిపి. గండికోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసింది టిడిపి. కొండాపురం మండలంలోని గండికోట పునరావాస కాలనీల్లో మౌలిక వసతులు కల్పించింది టిడిపి. సంకేపల్లి బ్రిడ్జ్ నిర్మాణం ప్రారంభించింది టిడిపి. ఆ పనులు నిలిపేసింది వైసిపి. ఎర్రగుంట్ల లో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం, అభివృద్ధి కోసం టిడిపి హయాంలో 109 కోట్లు మంజూరు చేస్తే ఆ పనులు నిలిపేసింది వైసిపి ప్రభుత్వం. ముద్దనూరు లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనుల కోసం నిధులు కేటాయిస్తే ఆ పనులు ఆపేసారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధప్రాతిపదికన స్టీల్ ప్లాంట్ పూర్తి చేస్తామని తెలిపారు.

### యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తాం

సిమెంట్ కంపెనీలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. చేనేత పై జీఎస్టీ భారం లేకుండా చేస్తాం. మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తాం. గతంలో ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తాం. రాజోలి ఆనకట్ట ముంపు బాధితులకు న్యాయం చేస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం లో తాగునీటి కోసం ప్రజలు పడుతున్న కష్టాలు చూసాను. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత వాటర్ గ్రిడ్ పథకం ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. మోసగాడు జగన్ అమ్మ ని బయటకు గెంటేసాడు.. అమ్మ లాంటి కడప జిల్లాని మోసం చేసాడు. సాగునీటి ప్రాజక్టులు, పరిశ్రమలు తీసుకొచ్చి ఉమ్మడి కడప జిల్లాని అభివృద్ధి చేసింది టిడిపి. పులివెందులకు నీళ్లు ఇచ్చిన దమ్మున్న నాయకుడు మన చంద్రన్న. కానీ మీరు ఏమి చేసారు పాలిచ్చే ఆవుని వద్దనుకుని తన్నే దున్నపోతుని తెచ్చారు అని ఆవేదన వ్యక్తం చేశారు.

### మాకు అవకాశమివ్వండి. అభివృద్ధి చేసి చూపిస్తాం

2019 ఎన్నికల్లో అన్ని సీట్లు వైసిపి కి ఇచ్చారు. జగన్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ ఏంటో తెలుసా? ఉన్న ప్రాజెక్టులు నాశనం చేసాడు అని లోకేష్ విమర్శించారు. జగన్ నిర్లక్ష్యం వలనే అన్నమయ్య ప్రాజక్టు కొట్టుకుపోయింది అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 61 మంది చనిపోయారు. ఇప్పటి వరకూ అన్నమయ్య ప్రాజెక్టు బాధితులను ఆదుకోలేని చెత్త సీఎం జగన్. కడప జిల్లా ప్రజలు ఆలోచించాలి అని కోరుతున్నా. టిడిపికి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం. టిడిపి నాయకుల్ని, కార్యకర్తల్ని వేధించారు, కొంత మందిని దారుణంగా చంపారు. ఇబ్బంది పెట్టిన వాళ్లు కడప లో ఉన్నా కంబోడియా పారిపోయినా వదిలిపెట్టను. పట్టుకొచ్చి లోపలేస్తా. కడప జిల్లా లోకి అడుగుపెట్టక ముందే వైసిపి నాయకులు నన్ను అడ్డుకుంటాం అని సవాల్ చేశారు. వారికి ఒకటే చెబుతున్నా భయం నా బయోడేటా లో లేదు. సహకరిస్తే పాదయాత్ర, అడ్డుకుంటే దండయాత్ర అని వెల్లడించారు.

# లండన్‌లో వైభవంగా శకపురుషుని శతజయంతి వేడుకలు













ఎన్ఆర్ఐ టిడిపి యూకే టీమ్ సహకారంతో టీడీపీ యూకే ప్రెసిడెంట్ వేణు మాధవ్ పోపూరి ఆధ్వర్యంలో లండన్ నగరంలో అంబరాన్ని అంటేలా అన్నగారి శతజయంతి సంబరాలు అన్నగారి జీవిత విశేషాలతో ఆహుతుల్ని ఆకట్టుకున్నాయి.. ఈ సందర్భంగా అన్నగారి విగ్రహావిష్కరణ మరియు 100 చదరపు అడుగుల కేక్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.వినాయక శ్లోకంతో మొదలయిన కార్యక్రమం, అన్నగారితో అనుబంధం ఉండి పెద్దయనతో కలిసి పనిచేసిన లండన్ సీనియర డాక్టర్లు సూర్యదేవర ప్రసాద్ రావు గారు, దాసోజు రాములు గారు, వెలగపూడి బాపూజీ రావు గారు జ్యోతి ప్రజ్వలన చేసి అన్నగారితో తమకున్న అనుబంధాన్ని, అనుభవాలని పంచుకున్నారు. ఒక నటుడిగా మొదలయి తెలుగు జాతి ఇలావేల్పుగా అన్నగారు ఎదిగిన ప్రస్థానం లో తమకు ఎదురైన అనుభూతుల్ని పంచు కున్నారు.. 1000 కి మందికి పైగా హాజరైన కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి సాయంకాలం 8 వరకు ఆహుతుల్ని కట్టిపడేసింది.అన్నగారి జీవిత విశేషాలలు,ఆయన సాధించిన విజయాలు, తెలుగు జాతికి అందించిన ఫలాల వివరాలతో కూడిన ప్రెజెంటేషన్ ఆహుతల్ని విశేషంగా ఆకట్టుకుంది...

కార్యక్రమానికి రత్నశ్రీ ఉప్పాల వ్యాఖ్యాతగా వ్యవహరించగా, అన్నగారి పాటలతో కూడిన మెడ్లీ డాన్స్ యువతని ఉర్రూతలూగించింది. తెలుగు సంస్కృతి.సాంప్రదాయాలు ఉట్టిపడేలా చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తెలుగు నేలని లండన్లో ఆవిష్కరింప చేసినట్లుంది. ఎన్టీఆర్ ఆశయాలు, ఆలోచనల్ని నేటి తరానికి పరిచయం చేస్తూ, ఆయన స్ఫూర్తితో నేటి తరం మరిన్ని విజయాల్ని అందుకునే లా ప్రజల్లో చైతన్యం నింపటం కోసం ఎన్ఆర్ఐ టిడిపి యూకే చేపడుతున్న, చేపట్టబోయే కార్యక్రమాల ప్రణాలికని ఈ సందర్భంగా పంచుకున్నారు...అన్నగారు ఇచ్చిన ఆత్మ గౌరవం నుంచి చంద్రబాబు గారి నింపిన ఆత్మ విశ్వాసం వరకు తెలుగుజాతి ప్రస్థానం మీద చేసిన ప్రసంగాలు యువతని ఉర్రూతలూగించాయి..ఈ సందర్భంగా అన్నగారి జీవిత విశేషాలతో ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీ ప్రత్యేక ఆక్షరనగా నిలిచింది...ఈ సందర్భంగా తెలుగు రుచులతో ఏర్పాటు చేసిన విందు భోజనాలు వేడుకలకి మరింత పండగ శోభని అద్దాయి.

తెలుగు ప్రజల అస్తిత్వానికి సూచిక అయిన అన్నగారి శత జయంతి వేడుకలకి యూకే వ్యాప్తంగా ఉన్న తెలుగు సంఘాలు అన్నీ మొట్టమొదటి సారి ఏకతాటి మీదకి రావటం శుభసూచకం. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన.పంజాబీ డోలే నృత్యాలు, బాణా సంచా వేడుకలు, శత జయంతికి సూచికగా 100 ఎన్టీఆర్ ఆకారంలో అభిమానులు చేసిన.మానవహారం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఎన్ఆర్ఐ టిడిపి యూకే టీమ్ తో సహకారంతో టీడీపీ యూకే ప్రెసిడెంట్ వేణు మాధవ్ పోపూరి ఆధ్వర్యంలో లండన్ నగరంలో అన్నగారి శతజయంతి వేడుకలు, టీడీపీ మినీ మహానాడు వేడుకలు అంబరాన్ని అంటాయి.

# మేనిఫెస్టోపై విమర్శలు చేయడం ఓర్వలేనితనం

"మంత్రులు, మాజీమంత్రులు, వైసీపీనేతలంతా పనిగట్టుకొనిమరీ టీడీపీ మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టోపై విమర్శలు చేయడం, వారిలోని భయానికి, అభద్రతా భావానికి నిదర్శనమని, భవిష్యత్‌పై రాష్ట్రప్రజలకు భరోసాఇస్తూ చంద్రబాబు మాట్లాడితే, ఎందుకు కడుపుమంటతో కిందామీదా పడుతున్నారో, ఎందుకు ఓర్వలేక పోతున్నారో జగన్ అండ్ కో సమాధానం చెప్పాలని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలెన్ని, అధికారంలోకి వచ్చాక నెరవేర్చినవి ఎన్నో మంత్రులు ప్రజలకు చెప్పాలి. 45ఏళ్లు నిండిన మహిళలకు 3వేలపింఛన్, అవ్వాతాతలకు రూ.3 వేలు, మద్యపాననిషేధం, రైతులకు సబ్సిడీపై యాంత్రీకరణ, డ్రిప్ పరికరాలు, ట్రాక్టర్లిస్తానన్న హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. "జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికలకు ముందు ఇచ్చినహామీలు, వాటిని అమలు చేయలేని వైసీపీప్రభుత్వ అసమర్థతపై ఇప్పుడు మాట్లాడుతున్నవాళ్లంతా ఏం సమాధానం చెబుతారని ప్రశ్నిస్తున్నా. 45ఏళ్లునిండిన మహిళలకు రూ.3వేల పింఛన్ ఇస్తానన్న జగన్ హామీఎక్కడుంది? జగన్ హామీప్రకారం 4ఏళ్లలో ఒక్కోమహిళకు రూ.1.44.000లు రావాల్సిఉంటే, కేవలం రూ.36వేలు ఇచ్చి చేతులుదులుపుకున్నారు. అవ్వాతాతలకు ఇస్తానన్న రూ.3వేల పింఛన్ సంగతిఏమైందో మంత్రులు చెప్పాలి. జగన్ అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన మద్యపాననిషేధం హామీఏమైందన్నారు. 98.8 శాతంహామీలను జగన్ నెరవేర్చా డని సిగ్గు,ఎగ్గులేకుండా అబద్ధాలు చెబుతున్నారు. రాష్ట్రవ్యవసాయరంగాన్ని, అవినీతితో అతలాకుతలం చేసిన జగన్ చేతగానితనాన్నికప్పిపుచ్చుతూ, ఇరిగేషన్ మంత్రిగా ఒక్కఎకరాకు కొత్తగానీరివ్వడం చేతగానిఅంబటిరాంబాబు మాట్లాడటం నోటికిపనిచెప్పడం తప్పమరోటికాదు. నోరుందని ఏదిపడితే అది మాట్లాడితే అవన్నీ నిజాలుకావని అంబటి గ్రహించాలి. పోలవరంప్రాజెక్ట్‌ని పూర్తిచేసి 2020నాటికి జాతికి అంకితం చేస్తానన్న జగన్ రెడ్డి హామీ ఏమైందో అంబటి సమాధానంచెప్పాలి. రివర్స్ టెండరింగ్ ద్వారా అంబటి, జగన్మో హన్ రెడ్డి ఏంసాధించారో ప్రజలకు సమాధానం చెప్పాలి. పులిచింతల డ్యామ్ గేటు ఊడిపోతే, అదిబిగించలేని రాంబాబు కూడా టీడీపీ గురించి, చంద్ర బాబు గురించి మాట్లాడితే ఎలా అని దుయ్యబట్టారు. అకాల వర్షాలకు నష్టపోయి, తీవ్రకష్టాల్లోఉన్న రైతులవద్దకు వెళ్లి, వారిని పలకరిం చి, వారికష్టసుఖాలు తెలుసుకోలేని కాకాణి గోవర్ధన్ రెడ్డి, చంద్రబాబుగారిని విమ ర్శించడం చూస్తుంటే, నవ్వొస్తోంది. జగన్ తీసుకొచ్చిన రైతుభరోసా కేంద్రాలు రంగులకే పరిమితమయ్యాయి తప్ప, తమకష్టాలుతీర్చడానికి కాదని వాపోతున్న రాష్ట్ర రైతాంగానికి ఏంసమాధానం చెబుతాడని కాకాణిని ఈ సందర్భంగా నిలదీ స్తున్నా, వైసీపీ సానుభూతిపరులైన రైతులుకూడా రైతుభరోసాకేంద్రాలతో తమకు ఒరిగిందేమీలేదని వాపోతున్నారు. జగన్ తీసుకొచ్చిన బీసీఫెడరేషన్లు కేవలం అప్పులకోసమే, టీడీపీప్రభుత్వం బీసీలకు ఇచ్చిన రాజకీయరిజర్వేషన్లకు కోతపెట్టి, వారికి 18వేలపదవులు దూరంచేసిన జగన్ బీసీలద్రోహికాక ఏమవుతాడు? టీడీపీఆవిర్భవించిందే బీసీలకోసం. బీసీలకు రాజకీయంగా పదవులిచ్చి, వారిని ఆర్థికంగా.సామాజికంగా అభివృద్ధిచేసింది స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబులే. బీసీల బ్రాండ్ అంబాసిడర్ తెలుగుదేశంపార్టీ, బీసీలకు మాపార్టీ అమలుచేసిన పథకాలను జగన్ కాపీకొట్టాడు. కానీ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చీరాగానే బీసీలకు టీడీపీప్రభుత్వం కల్పించిన రాజకీయరిజర్వేషన్లకు కోతపెట్టి, వారికి 18వేలపదవుల్ని దక్కకుండా చేశాడు. అలాంటివాడు బీసీలద్రోహికాక ఏమవుతా డు? జగన్ తీసుకొచ్చిన బీసీ ఫెడరేషన్లు వెనుకబడినవర్గాలకు దేనికి పనికిరాకుండా పోయాయి. కేవలం అప్పులు తెచ్చుకోవడానికే జగన్ బీసీ ఫెడరేషన్లుపెట్టాడు. సంక్షేమంముసుగులో అన్నివర్గాల ప్రజల్ని చావు దెబ్బ కొట్టిన ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి చరిత్రలోనిలిచిపోతాడు. 17 మంత్రపదవులు బీసీలకు ఇచ్చిన జగన్, వారిపై పెత్తనాన్నిమాత్రం రెడ్లకు ఎందుకు అప్పగించాడో జోగిరమేశ్ సహా, ఇతరబీసీమంత్రులు చెప్పాలి. టీడీపీ ట్రయల్ మేనిఫెస్టోకే ప్రభుత్వం, మంత్రులుఇలా అయిపోతే, అసలు మేనిఫెస్టో వస్తే అయిపులేకుండా పోతారేమో!17మంది బీసీలకు మంత్రిపదవులు ఇచ్చామంటున్నవారు, సజ్జలరామకృష్ణా రెడ్డి, విజయసాయిరెడ్డి, వై.వీ.సుబ్బారెడ్డి వారిచేతిలో కీలుబొమ్మలుగా మారింది నిజంకాదా? రాష్ట్రాన్ని పాలిస్తున్నది ఎవరో జోగిరమేశ్ సమాధానంచెప్పాలి. తన శాఖకు సంబంధించి స్వతంత్రంగా ఒక్కనిర్ణయమైనా తీసుకునే అధికారం స్వేచ్ఛ రమేశ్‌కు ఉన్నాయా? బీసీల అభ్యున్నతికోసం చంద్రబాబు ప్రత్యేకబడ్జెట్ ప్రవేశపెడితే, నాలుగేళ్లనుంచి బడ్జెట్లో బీసీలకు కేటాయిస్తున్ననిధుల్నివారికి తెలియకుండా పక్కదారి పట్టిస్తున్నది జగన్ కాదా? ఆదరణపథకాన్ని జగన్ ఎందుకు రద్దుచేశాడో ప్రభుత్వంలోని బీసీమంత్రులు సమాధానంచెప్పాలి. వైనాట్ 175 అనివిర్రవీగుతున్నవారంతా, ఆదేనినా దాన్ని పచ్చబొట్లరూపంలో చేతులపై వేసుకుంటే, భవిష్యత్ లో చూసుకొని ఏడవడానికి పనికొస్తాయని సూచిస్తున్నా. జగన్మోహన్ రెడ్డిపై నిజంగా మంత్రులకు నమ్మకమే ఉంటే పచ్చ బొట్లు వేయించుకోవాలి. చంద్రబాబు ట్రయల్‌గా మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టోదెబ్బకే ప్రభుత్వం, మంత్రులు ఇలామాట్లాడుతున్నారే, అసలైన మేనిఫెస్టోచూస్తే అయిపు లేకుండా పోతారేమోనన్న సందేహం కలుగుతోంది.

సమాజంలో వచ్చేమార్పులు, భవిష్యత్ పరిణామాలకు అనుగుణంగా చంద్రబాబు ఆలోచిస్తుంటే, కేసులభయంతో రాష్ట్రాన్ని, ప్రజల్ని తాకట్టు పెట్టేదిశగా జగన్మోహన్ రెడ్డి ఆలోచిస్తు న్నాడు. సమాజ విధ్వంసకులుగా, అభివృద్ధి నిరోధకులుగా మారిన జగన్ అతని మంత్రివర్గం పనితీరు ప్రజల జీవితాల్ని తలకిందులు చేసింది.

నాడు-నేడు పేరుతో జగన్ విద్యారంగాన్ని ఉద్ధరిస్తే, ఏపీవిద్యార్థులు తెలంగాణలో ఎంసెట్ రాసి, అక్కడే చదువుకు ఎందుకు సిద్ధమయ్యారో మంత్రులు చెప్పాలి. చంద్రబాబు తీసుకొచ్చిన బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు, గురుకులపాఠశాలలు, స్టడీ సర్కిళ్లు, అంబేద్కర్ విదేశీవిద్య పథకాల్ని జగన్ ఎందుకు రద్దుచేశాడో మంత్రులు చెప్పాలి. నాడు-నేడుపథకం పేరుతో రాష్ట్రవిద్యారంగాన్ని ఉద్ధరించామని గొప్పలు చెప్పు కుంటున్నారు. ఏపీ విద్యార్థులు తెలంగాణలో ఎంసెట్ రాసి, అక్కడే విద్యాభ్యాసం కొనసాగిస్తామని చెప్పడమేనా జగన్ ఈ నాలుగేళ్లలో విద్యారంగంలో సాధించిన పురోగతి? విదేశీ విద్యాదీవెన పథకానికి అంబేద్కర్ పేరుతీసేసి, జగన్ పేరు పెట్టినప్పుడే విద్యారంగంపై ఈముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమైంది. రాష్ట్రంలోని సహజవనరుల్ని దోచుకుంటూ, ప్రజల్ని తిప్పల పెడుతూ, రాష్ట్రాన్నిఅప్పుల్లో ముంచిన జగన్ అతని ప్రభుత్వం, అమ్మఒడిపేరుతో విద్యార్థుల జీవితాల్ని రోడ్డునపడేసింది. ఒకఇంట్లో ఎంతమంది చదువుకుంటే అంతమందికి అమ్మఒడి కిందఆర్థికసాయం చేస్తానన్న జగన్, అధికారంలోకి వచ్చాక ఒక్కరికే ఇస్తాననిచెప్పడం విద్యార్థుల్ని, వారితల్లుల్ని మోసగించడం కాదా? చంద్రబాబు దళితవిద్యార్థులు, యువతకోసం తీసుకొచ్చిన బెస్ట్ అవైల బుల్ స్కూళ్లు, గురుకులపాఠశాలలు, స్టడీసర్కిళ్లు, అంబేద్కర్ విదేశీ విద్య వంటి పథకాల్ని రద్దుచేసినప్పుడే జగన్ విద్యకు, దళిత బిడ్డలభవిష్యత్ కు ఇస్తున్న ప్రాధాన్యత ఏమిటో అర్థ మైంది. పీజీవిద్యార్థులకు ఫీజురీయింబర్స్ మెంట్ ఎందుకు ఆపేశాడో జగన్ సమాధానం చెప్పాలి? విదేశీవిద్యపథకం కింద 4ఏళ్లలో ఎందరు దళితబిడ్డలను విదేశాలకు పంపాడో జగన్ సమాధానంచెప్పాలి.

విదేశీ విద్యపథకంకింద ఎందరు బీసీ, మైనారిటీ, కాపు విద్యార్థుల్ని జగన్ విదేశాలకు పంపాడో, ఎందరికి ఆర్థికసాయంచేశాడో వాస్తవాలతో తక్షణమే శ్వేతపత్రం విడుద లచేయాలని డిమాండ్ చేస్తున్నాం. అన్నాక్యాంటీన్లు, విదేశీవిద్యపథకం, బీసీకార్పొరేషన్లకు రుణాలు, చంద్రన్నబీమా, దళితులకు సంబంధించిన 27పథకాల్ని ఎందుకు రద్దుచేశాడో జగన్ సమాధానం చెప్పాలి. రైతులకు జగన్ ఇస్తానన్న పంటలబీమా, గిట్టుబాటుధర, సబ్సిడీపై యాంత్రీకరణ పరికరాలు ఏమయ్యాయో కాకాణి గోవర్ధన్ రెడ్డిసమాధానం చెప్పా లి. మహానాడులో స్వర్గీయఎన్టీఆర్ ను చంద్రబాబుగౌరవించలేదు అంటున్న మంత్రులు, వైసీపీనేతలు జగన్ తనతల్లిని, చెల్లిని ఎంతగా గౌరవిస్తున్నాడో చెప్పా లి.


మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

4ఏళ్లలో ఢిల్లీనుంచి జగన్ రాష్ట్రానికి ఏంతీసుకొచ్చాడో తెలియచేస్తూ వాస్తవాలతో శ్వేతపత్రం విడుదలచేసే దమ్ము, ధైర్యం ఈ ప్రభుత్వానికి ఉందా? చంద్రబాబుపై దాడిచేయడం, టీడీపీపనితీరుని తప్పుపట్టడంతప్ప ప్రభుత్వానికి మంత్రులకు మరోపనిలేదు. ప్రజలగురించిన ఆలోచనలేదు. మహానాడులో స్వర్గీ య ఎన్టీఆర్ ను గౌరవించలేదంటున్న నీతిమాలినవ్యక్తులు, రాష్ట్రంలో మాతృభాష కు జగన్ చేస్తున్న తీరనిద్రోహం, అన్యాయంపై ఎందుకు మాట్లాడరు? తనతల్లిని, చెల్లిని జగన్ ఎంతబాగా గౌరవిస్తున్నాడో, ఆదరిస్తున్నాడో ఎందుకు సమాధానం చెప్పరు. రాష్ట్రాన్ని మాఫియాలకు కేంద్రంగా మార్చి, దీపం ఉండగానే ఇల్లుచక్కబెట్టుకోవాలనే ధోరణిలో పదవుల్ని అడ్డంపెట్టుకొని అవినీతిలో, అక్రమ సంపాదనలో మునిగి తేలుతున్న వారు టీడీపీమేనిఫెస్టోపై, చంద్రబాబుపై విమర్శలుచేయ డం హాస్యాస్పదంగా ఉంది. బాబాయ్ హత్య వ్యవహారంలో అబ్బాయి పాత్రేమిటో ఈ మంత్రులు సమాధానంచెప్పగలరా? వివేకానందరెడ్డిని ఎవరుచంపారో, అవినాశ్ రెడ్డి అరెస్ట్ కాకుండా జగన్ ఎందుకు అడ్డుపడుతున్నాడో మంత్రులు మాట్లా డాలి. అప్పుడే వారివిశ్వసనీయత ఏమిటో ప్రజలకు తెలుస్తుంది. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలోతొక్కి, చట్టాల్నిపాతరేసి, దుర్మార్గపు పాలనచేస్తున్నవారు తగుదనమ్మా అనినీతులుచెప్పడం సిగ్గుచేటు. ముఖ్యమం త్రి ఢిల్లీవెళ్లింది రాష్ట్రప్రయోజనాలు, ప్రజలకోసమా? పోలవరం నిర్మాణంచేయలేని వారు, నిర్వాసితులకు న్యాయంచేయలేనివారు, ప్రత్యేకహోదా తీసుకురాలేని అసమర్థులు అర్ధరాత్రి కేంద్రమంత్రులతో మంతనాలు జరపడం రాష్ట్రంకోసమంటే ప్రజ లు నమ్మాలా? కేంద్రమంత్రి షెకావత్‌ను జగన్ ఇప్పుడు దేనికి కలిశాడు? పోలవరంపై చర్చించడానికి ఏనాడూ ఏమంత్రిని కలవని జగన్ కు ఇప్పుడే పోలవరం గుర్తొచ్చిందా?

జగన్ ఎప్పుడు ఢిల్లీవెళ్లినా కేంద్రంలోని పెద్దలకాళ్లకు మొక్కడం తప్ప, రాష్ట్రానికి సాధించిందేమీ లేదు. ప్రత్యేకహోదా సహా కేంద్రం నుంచి జగన్ ఈ నాలుగేళ్లలో రాష్ట్రానికి సాధించి న వాటిపై శ్వేతపత్రం విడుదలచేసే దమ్ము, ధైర్యం ఈప్రభుత్వానికి ఉన్నాయా" అని ఆలపాటి సవాల్ చేశారు.

# జగన్ దుర్మార్గపు పాలనకు బలైన ప్రజలను ఆదుకునే దిశగా టిడిపి

"మహానాడు వేదికగా చంద్రబాబు నాయుడు ప్రజల, రాష్ట్ర భవిష్యత్‌కు గ్యారెంటీ పేరుతో విడుదలచేసిన మేనిఫెస్టోపై వైసీపీనేతలు, ప్రభుత్వపెద్దలు, మంత్రు లు గావుకేకలు పెడుతున్నారని, వైసీపీ ప్రభుత్వ పాదాలకింద, జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలనకు బలైన ప్రజల్ని ఆదుకునే దిశగా, టీడీపీ ప్రకటించిన భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన పేపర్లు చింపుతూ గంగవెర్రులెత్తుతున్నారని టీడీపీ సీనియర్ నేత, మాజీశాసన సభ్యులు ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ టీజర్ పై 15మంది మంత్రులు నోటికి పనిచెప్పడం, పాలకుల ప్రభుత్వ భయానికి నిదర్శనమనే చెప్పాలి." మహానాడులో టీడీపీవదిలిన టీజర్ పై ఇప్పటికే దాదాపు 15మంది మంత్రులు నోళ్లకు పనిచెప్పారంటే, అది ముమ్మాటికీ ప్రభుత్వ, పాలకులభయానికి నిదర్శనమనే చెప్పాలి. రాష్ట్రంలో4ఏళ్లుగా వైసీపీప్రభుత్వపాలనతో సర్వంకోల్పోయిన ప్రజల్ని ఆదుకునే దిశగా చంద్రబాబుగారు భవిష్యత్ కు గ్యారంటీ పేరుతో కొన్ని పథకాలు ప్రకటించారు. 18నుంచి 59ఏళ్ల మహిళలందరికీ మహాశక్తిపథకం కింద ప్రతి ఒక్కరికీ నెలకు రూ.1500లు ఇస్తానని చంద్రబాబుగారు ప్రకటించారు. అలానే తల్లికి వందనం పేరుతో చదువుకునే ప్రతిబిడ్డకు సంవత్సరానికి రూ.15 వేలు. గ్యాస్ సిలిండర్లధరలు పెరిగి మహిళలు ఇబ్బందులు పడుతున్నం దున ఉచితంగా సంవత్సరానికి 3 సిలిండర్లు ఇస్తామనిచెప్పారు. మహిళలకు జిల్లా పరిధిలో ఆర్టీసీ బస్సుల్లో ఉచితప్రయాణ సౌకర్యం కల్పించారు. ఇవన్నీ మహిళల మహాశక్తిలో భాగమే. నిరుద్యోగసమస్యతో జీవితాలు వెళ్లదీస్తున్న యువతను ఆదుకోవడానికి వారికి భవిష్యత్ పై భరోసా కల్పించడానికి 20లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించారు. ఉద్యోగాలు లేనివారికి నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతి ఇస్తామని చంద్రబాబు మహానాడు సాక్షి గా ప్రకటించారు. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలోనిలిపిన జగన్ రెడ్డి నిర్వాకంతో రాష్ట్ర వ్యవసా యరంగం పూర్తిగానిర్వీర్యమైపోయే పరిస్థితి ఏర్పడింది. రైతులకు అండగా నిలిస్తే నే. వ్యవసాయం నిలబడుతుందని భావించిన చంద్రబాబుగారు. ప్రతిరైతుకి ఏటా రూ.20వేల ఆర్థికసాయం అందిస్తానని చెప్పారు. వైసీపీప్రభుత్వ అరాచకాలకు బలైపోతున్న బడుగు, బలహీనవర్గాలవారి రక్షణకోసం ప్రత్యేకచట్టం తీసుకొస్తా మని టీడీపీ అధినేతచెప్పడంజరిగింది. ప్రతిఇంటికీ తాగునీటి కొళాయి సౌకర్యం కల్పిస్తామని. పేదల్ని ధనవం తులుగా చేస్తామని చంద్రబాబు చెప్పారు. టీడీపీకి 23సీట్లే అని హేళన చేసేమంత్రులు. వైసీపీ ఎమ్మెల్యేలు చంద్రబాబు వదిలిన టీజర్ కే ఎందుకింతలా బట్టలు చింపుకుంటున్నారన్నారు. చంద్రబాబు మహానాడులో ప్రకటించింది కేవలం టీజర్ మాత్రమే. దానికే వైసీ పీప్రభుత్వంలోని పెద్దలు, మంత్రులు పిచ్చెక్కినట్లు మాట్లాడుతున్నారు. టీడీపీ మినీ మేనిఫెస్టోకు సంబంధించిన కాగితాలుచింపేస్తూ, ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. 4ఏళ్లలో రాష్ట్రాన్ని దోచుకోవడం, ప్రజల్ని వంచించడం తప్ప జగన్. అతని ప్రభుత్వం చేసిందేమీలేదు. టీడీపీకి 23సీట్లే వచ్చాయని హేళనగామాట్లాడే అధికారపార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రతిపక్షం వదిలిన టీజర్‌కి ఎందుకింతలా బట్టలు చింపుకుంటున్నారు? అంబటి ఇరిగేషన్ మంత్రి అయ్యాకే బహుళార్థ సాధక ప్రాజెక్ట్ పోలవరం బ్యారేజ్ గా మారింది. పోలవరం ఎప్పుడుపూర్తవుతుందో చెప్పలేని అసమర్థ అంబటికి. చంద్రబాబు గురించి మాట్లాడే నైతికత ఎక్కడుంది? టీడీపీ మినీ మేనిఫెస్టోపై మంత్రి అంబటి రాంబాబు నోరువేసుకొని ఇష్టమొచ్చినట్లు మాట్లాడాడు. ఆయన ఇరిగేషన్ మంత్రి అయ్యాక రాష్ట్రజీవనాడి అయిన పోలవ రం ప్రాజెక్ట్ బ్యారేజ్ గా మారింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోలవరంపై జగన్ అతని పరివారంచేసిన అవినీతిఆరోపణలు అన్నీ అబద్ధాలని కేంద్రమే పార్లమెంట్ సాక్షిగాచెప్పింది. పులిచింతల ప్రాజెక్ట్ గేటుఊడిపోతే దాన్ని బిగించలేకపోయా డు. పోలవరంఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేని అసమర్థ ఇరిగేషన్ శాఖామంత్రికి చంద్రబాబు గురించి మాట్లాడే నైతికఅర్హతలేదు. రాష్ట్రంలో అత్యధిక డబ్బు జగన్మోహన్ రెడ్డి, వైసీపీనేతల వద్దే ఉంది. క్యాష్ వారివద్ద ఉంటే, ప్రజలు మావైపు ఉన్నారని మంత్రులు గ్రహిస్తే మంచిది. చనిపోయేవారికిచ్చే జిమాసొమ్ములో కూడా కమీషన్లు అడిగిన అంబటి సిగ్గులేకుండా చంద్రబాబుపై విమర్శలు చేయ డం విడ్డూరంగా ఉంది. తనపై ఉన్న అక్రమమైనింగ్ కు సంబంధించిన కేసులపై అంబటి ఏం సమాధానం చెబుతారు? తనఇరిగేషన్ శాఖగురించి తప్ప అన్నిశాఖ లగురించి, అందరి గురించి సిగ్గులేకుండా అంబటి మాట్లాడతాడు. చంద్రబాబుని, టీడీపీని ఇష్టమొచ్చినట్లు తిట్టినాకూడా తనమంత్రి పదవి జగన్ ఎందుకు పీకేశాడో నానీ చెప్పాలి. చంద్రబాబు ఇచ్చిన బిఫామ్ వల్లే నానీ నేడు నోరుతెరవ గలుగుతున్నాడు. తనమంత్రి పదవి జగన్ ఎందుకు పీకేశాడో కొడాలినాని సమాధానం చెప్పాలి. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, బొత్స సత్యనారాయణల పదవులు ఉంచిన జగన్, నానీ మంత్రిపదవి ఎందుకు పీకేశాడు? నానీ అసమర్థు డు. దోపిడీదారుకాబట్టే జగన్ అతనిపదవి పీకేశాడు. రోజా టీడీపీని, చంద్రబాబు ని ఇష్టమొచ్చినట్లు తిట్టినా కూడా నానీని ముఖ్యమంత్రి నమ్మలేదు. నానీ మంత్రి గా ఉన్నప్పుడు తనశాఖకు సంబంధించి పత్రికల్లో వేసిన ప్రకటనల ఫొటోల్లో ఎప్పుడైనా జగన్ ఫోటోపక్కన నానీ ఫోటో ఉందా? ప్రభుత్వం తరుపున పత్రికల్లో వచ్చే ప్రకటనలన్నింటిలో నానీఫొటో లేని సందర్భాలు అనేకసార్లు చూశాం. అతని పేరు మాత్రమే ఎక్కడో ఆ ప్రకటనల చివర ఉంటుంది. అదీ నానీకి జగన్ ఇచ్చే గౌరవం, మర్యాద. అలాంటి వ్యక్తి టీడీపీ మేనిఫెస్టోగురించి, ఎన్టీఆర్ ఫొటోల గురించి మాట్లాడటం అతని అజ్ఞానానికి నిదర్శనం. చంద్రబాబు బీఫామ్ ఇవ్వబట్టే నానీ నేడు రాజకీయాల్లో ఉన్నాడు. జగన్ ఏలుబడిలో బీసీలపైదాడులు, హత్యలు జరిగినప్పుడు మాట్లాడని జోగి రమేశ్, ఇప్పుడు టీడీపీ మినీమేనిఫెస్టో చింపడానికి పోటీపడుతున్నాడు. జగన్మోహన్ రెడ్డి ఏలుబడిలో రాష్ట్రంలో బీసీలపై దాడులుజరిగినప్పుడు, వారిని హత్య చేసినప్పుడు, వారిపై తప్పుడు కేసులుపెట్టినప్పుడు ఏనాడూస్పందించని జోగిరమేశ్, ఇప్పుడు టీడీపీమేనిఫెస్టో పత్రాలు చింపుతున్నాడు. రాష్ట్రగృహ నిర్మాణశాఖమంత్రిగా ఉన్న రమేశ్ తనశాఖ, రాష్ట్రంలోని పేదలకు ఎన్నిఇళ్లు కట్టించిందో చెప్పగలడా? 4ఏళ్లలో జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజనపథకం కింద 5ఇళ్లుకూడా కట్టలేదని కేంద్ర ప్రభుత్వమేచెప్పింది. అదీ జోగిరమేశ్ సమర్థత. గతంలో పోలీసులఅండతో జోగిరమేశ్ చంద్రబాబుగారి ఇంటిపైకి వెళ్లాడు. ఆనాడే మానాయకుడు ఊ అంటే టీడీపీ కార్యకర్తలే రమేశ్‌ను తన్నితగలేసేవారు. జోగిరమేశ్ చంద్రబాబు ఇంటిపైకివెళ్లాడనే జగన్ అతనికి పిలిచిమరీ మంత్రిపదవి ఇచ్చాడు. గురుకులాల్లో విద్యార్థుల బాధలు, ఎస్సీఎస్టీలపై జగన్ చేయిస్తున్న దుర్మార్గాలపై నోరుమెదపని మేరుగ నాగార్జున చంద్రబాబుని తిట్టడానికి మాత్రం నోరుతెరుస్తాడు. సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగనాగార్జున టీడీపీని, చంద్రబాబుని తిట్టడం మానేసి, గురుకులపాఠశాలలపై దృష్టిపెడితే మంచిది. గురుకులాల్లో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు నాగార్జునకు కనిపించడంలేదా? డాక్టర్ సుధాకర్ ని జగన్ ప్రభుత్వం పొట్టనపెట్టుకున్నప్పుడు, దళితయువకుల్ని అన్యాయంగా హతమార్చినప్పుడు నాగార్జున ఎప్పుడూ నోరుతెరవలేదు. సబ్ ప్లాన్ చట్టాన్ని ఉల్లంఘించి ఎస్సీలకు దక్కాల్సినసొమ్ముని జగన్ దుర్వినియోగంచేస్తుంటే ఒక్కరోజు కూడా నాగార్జున మాట్లాడలేదు. తన నియోజకవర్గంలో జరిగే ఇసుక దోపిడీపై నాగార్జునకు తెలియదా?

**కాకాణి వ్యవసాయమంత్రి కావడం రైతుల దౌర్భాగ్యం :** రాష్ట్రరైతాంగం అకాల వర్షాలకు హాలక్ష్మణా అని విలపిస్తుంటే, వారిని పట్టించుకోని వ్యవసాయశాఖ మంత్రి టీడీపీ మేనిఫెస్టోపై విమర్శలు చేస్తున్నాడు. తనకు పదవి ఉంది చంద్రబాబుని తిట్టడానికే అన్నట్టు కాకాణి గోవర్థన్ రెడ్డి మాట్లాడటం నిజంగా రాష్ట్ర రైతాంగం పాలిట దౌర్భాగ్యమనే చెప్పాలి. వ్యవసాయరంగాన్ని నిలబెట్టి, రైతుల్ని ఆదుకో వడం అంటే, కోర్టుల్లోని ఫైళ్లు మాయంచేసినంత తేలిక కాదని ఇప్పటికైనా గోవర్ధన్ రెడ్డి తెలుసుకుంటేమంచిది. మంత్రి అయ్యాక భూములు, దేవాదాయ శాఖ సొమ్ము, భక్తులవిరాళాలు కొట్టేసి కొట్టేసి 'కొట్టు' కోట్లకు పడగలెత్తాడు. దేవాదాయశాఖమంత్రిగా ఉన్న కొట్టుసత్యనారాయణకు తనశాఖలో జరిగే అవినీ తి తప్ప రాష్ట్రంలోనిఅన్ని విషయాలు కావాలి. మంత్రి అయ్యాక సత్యనారాయణ దాదాపు రూ.1000కోట్లు కాజేశాడని ఆయన నియోజకవర్గవాసులే చెబుతున్నా రు. లిటిగేషన్ ల్యాండ్స్ ని సెటిల్మెంట్ చేసే పేరుతో సత్యనారాయణ కొట్టేసిన భూములకు లెక్కేలేదు. దేవాదాయశాఖకు భక్తులు ఇచ్చే విరాళాలసొమ్మును కాజేయడం, దర్శనంటిక్కెట్లు ఎక్కువధరకు అమ్ముకోవడం ఇవీ సత్యనారాయణకు తెలిసింది. జగన్ మెప్పుకోసం ఇటీవల విజయవాడలో ప్రభుత్వసొమ్ముతో యాగాలు, యజ్ఞాలు నిర్వహించిన కొట్టుసత్యనారాయణ, ప్రజల్ని బలవంతంగా బస్సుల్లో తరలించి తనస్వామిభక్తిని చాటుకున్నారు. చంద్రబాబుకి భద్రత ఎందుకంటున్న తమ్మినేని, పోలీసులు భద్రతాసిబ్బంది లేకుండా ఒక్కరోజు ప్రజల్లోకి వెళ్లగలడా? అతనికి అంతధైర్యముందా? దొంగసర్టిఫికెట్లు, దొంగడిగ్రీలతో స్పీకర్ స్థానం పరువుతీసిన వ్యక్తిగా తమ్మినేని చరిత్రలో నిలిచిపోతాడు. స్పీకర్ స్థానంపరువుతీసిన వ్యక్తిగా తమ్మినేని సీతారాం రాష్ట్రచరిత్రలో నిలిచిపో తాడు. చంద్రబాబుగారికి ఎన్.ఎస్.జీ కమెండోలు ఎందుకు అంటున్న తమ్మినేని ఒక్కరోజు తనచుట్టూ భద్రతాసిబ్బంది లేకుండా తననియోజకవర్గంలో తిరగగల డా అని ప్రశ్నిస్తున్నాం. 98శాతంహామీలు నెరవేర్చాము. ప్రజల్ని ఉద్ధరించాము అంటున్న జగన్మోహన్ రెడ్డి, అతని ఎమ్మెల్యేలు, మంత్రులకు నిజంగా దమ్ము, ధైర్యముంటే ఎలాంటి పోలీస్ బందోబస్తు, భద్రతా సిబ్బంది లేకుండా ప్రజల్లోకి వెళ్లి వారితో నేరుగా మాట్లాడగలరా అని సవాల్ చేస్తున్నాం. పోలీసులులేకుండా ఈ ప్రబుద్ధులు ప్రజల్లోకి వెళ్తే తన్నితరిమేయకపోతే చూడండి. సుభాషితాలు మాట్లా డే తమ్మినేని ఏంచదివాడు? తనఎన్నికల మేనిఫేస్టోలో తాను బి.ఏ డిస్ కంటి న్యూ చేశానని చెప్పి, లా ఎలాచదివాడో చెప్పాలి. ఎల్.ఎల్.బి చదవాలంటే మూడేళ్ల డిగ్రీ పూర్తికావాలి. డిగ్రీలేకుండానే తాను ఎల్.ఎల్.బి అడ్మిషన్ ఎలా పొందాడో తమ్మినేని చెప్పాలి. దొంగ సర్టిఫికెట్ తో దొంగచదువులు చదివిన తమ్మినేని చంద్ర బాబు గురించి మాట్లాడటం చూశాక ఛీ అనక ఏమనాలి? టీడీపీ టీజర్‌కే మంత్రులకు మతిపోయింది. అసలు సినిమా వస్తే జగన్మోహన్ రెడ్డి సహా అందరూ పెట్టాబేడా సర్దుకోవాల్సిందే. టీడీపీ ప్రజలకోసం ప్రకటించిన మినీమేనిఫెస్టోపై సోకాల్డ్ పెద్దమనుషులు, మేథా వులు, పనికిరాని మంత్రులు, ప్రజల్నిదోచుకోవడమే పనిగా పెట్టుకున్నవారు ఎందుకింతలా పిచ్చిప్రేలాపనలు పేలుతున్నారు? వారి రాజకీయ జీవితం ముగిసిపో యేలా చంద్రబాబు విడుదలచేసిన టీజర్ ఉందికాబట్టే, వారిలో భయం మొదలైంది. జగన్మోహన్ రెడ్డి అరాచకానికి, విధ్వం సానికి ప్రజలు ముగింపుపలికే రోజులు దగ్గరపడ్డాయి. టీడీపీ టీజర్ కు మం త్రులకే మతిపోయింది. పూర్తిసినిమా వస్తే జగన్మోహన్ రెడ్డి పెట్టాబేడా సర్దుకోవాల్సిందే." అని ధూళిపాళ్ల తేల్చి చెప్పారు.



మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

## వీధిఅరుగు ఆధ్వర్యంలో

# అత్యద్భుతంగా శకపురుషుని శతజయంతి వేడుకలు





















"వీధి అరుగు, నార్వే" ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా 100 కి పైగా తెలుగు సాహిత్య సాంస్కతిక సంస్థల భాగస్వామ్యముతో నిర్వహించిన విశ్వవిఖ్యాత నటసార్వభౌమ కీ. శే. నందమూరి తారకరామారావు గారి శతవసంతోత్సవాలు ఎన్టీఆర్ గారిని ఒక ప్రత్యేకమైన రీతిలో గుర్తుచేసుకునే విధంగా అపూర్వముగా 27 మే 2023 నాడు అద్భుతంగా జరిగాయి. వందకు పైగా తెలుగు సంఘాలు పరిచయమైన ఈ వేదిక అనేక నక్షత్రాలను కలిపిన పాలపుంతలా తోచిందని పలువురు అభిప్రాయ పడ్డారు. ఎన్టీఆర్ గారికి అంజలి ఘటిస్తూ ఘనంగా జరుపుకున్న "శకపురుషుని శతవసంతాలు" కార్యక్రమంని ప్రపంచ వ్యాప్తంగా వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా ఇప్పటివరకు 25-30కే మంది వీక్షించారు.

ముఖ్య అతిథులుగా భారత పూర్వ ఉపరాష్ట్రపతి వర్యులు మాన్యశ్రీ వెంకయ్యనాయుడు ముప్పవరపు గారు విచ్చేసి అందరికి శుభాశీస్సులు అందించారు. భారత పూర్వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు గారు మాట్లాడుతూ "విలువలతో కూడిన రాజకీయాలకు నిజమైన నిర్వచనం ఎన్టీఆర్ అనీ, ఆయన వ్యక్తిత్వం భావి తరాలకు మార్గదర్శనం అని దివంగత ఎన్టీఆర్ కు నివాళులు అర్పించారు. తెలుగు భాష పరిరక్షణకు ప్రపంచంలో ఉన్న తెలుగువారందరూ పునరంకితం కావాలని వారు పిలుపునిచ్చారు. తెలుగు వారి హృదయాలపై చెరగని ముద్ర వేసిన శ్రీ నందమూరి తారకరామారావు శత జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా పలు తెలుగు సంఘాలు భాగస్వామ్యం వహించటం అభినందనీయమని, ఎన్టీఆర్ అంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి ఉన్న ఎల్లలు లేని అభిమానానికి ఇది నిదర్శమన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా వచ్చిన రామారావు కుమార్తె శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ అద్భుతమైన ఈ కార్యక్ర మం నిర్వహించినందుకు వారిని కూడా ఇందులో భాగం చేసినందుకు గాను హర్షం వ్యక్తం చేశారు. ప్రముఖ చలన చిత్ర నటుడు శ్రీ మాగంటి మురళీ మోహన్, ప్రముఖ చలనచిత్ర నిర్మాత శ్రీ చలసాని అశ్వనీదత్, శ్రీమతి నారా బ్రాహ్మణి, శ్రీ కె. లక్ష్మీనారాయణ, డా. విజయభాస్కర్ దీర్ఘాశి, శ్రీ గుమ్మడి గోపాలకృష్ణ, డా. శంకర నారాయణ తదితర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. వీధిఅరుగు ఆధ్వర్యంలో కార్యక్రమం మొదలు పెట్టినప్పటికీ, 40 దేశాల నుండి తెలుగుసంస్థలు అందిం చిన సహకారం వెలకట్టలేనిది. ముఖ్యం గా, వివిధసంస్థల నుంచి అనేక మంది చిన్నారులు, పెద్దలు ఎన్టీఆర్ నటించిన సినిమాల నుండి పద్యాలు, పాటలు, నృత్యాలు చేసి కార్యక్రమం అద్భుతంగా రావడంలో పెద్ద పాత్ర పోషించారు. అంతర్జాలంలో అంతర్జాతీయంగా 14 గంటల పాటు నిర్విరామంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ఎన్టీఆర్ గారి గొప్పతనాన్ని ముందు తరాలకు తెలియజేసేందుకు ఒక వారధి కాగలదని వీధిఅరుగు వ్యవస్థాపకులు శ్రీ వెంకట్ తరిగోపుల తెలియచేసారు. ఈ కార్యక్రమం సమన్వయకర్తలుగా వ్యవహరించినవారు శ్రీ సుధాకర్ రావు కుదరవల్లి, శ్రీ విక్రమ్ సుఖవాసి, శ్రీమతి పావని రాగిపాని, శ్రీ నవీన్ సామ్రాట్ జలగడుగు, శ్రీ లక్ష్మణ్ వెన్నెపురెడ్డి, శ్రీ వై. భార్గవ్, శ్రీమతి లక్ష్మి రాయవరపు, శ్రీమతి శిరీష తూనుగుంట్ల, శ్రీ రాజగోపాల్ మోహన్ ఆరేటి, శ్రీ అశోక్ కుమార్ పారా. ఈ కార్యమానికి తోడ్పాటు అందించిన ప్రసార మధ్యమ సంస్థలకు, మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు. చరిత్ర పుటల్లో నందమూరి తారక రామారావు పేరు స్వర్ణాక్షరాలతో నిలిపోయేలా అపూర్వమైన అద్భుతమైన "శకపురుషుని శత వసంతాలు" అంతర్జాల కార్యక్రమాన్ని సంకల్పించి అందరికీ భాగస్వామ్యం కల్పించి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వెంకట్ తరి గోపుల గారికి, అలుపెరగకుండా పనిచేసిన ఆయన బృందానికి వివిధ సంస్థల అధినేతలు అభినందనలు తెలియజేశారు.

చైతన్యరథం

# ఎందులో చరిత్ర సృష్టించారు?



నీరుకొండ ప్రసాద్

ఈ నాలుగేళ్ల పాలనలో చరిత్ర సృష్టించాం అని.జగన్ ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చారు.సంక్షేమం.అభివృద్ధి అంటే ఏమిటో సియం జగన్ చేసి చూపించారని సకల శాఖామంత్రి సజ్జల ప్రగల్భాలు పలుకుతున్నారు. నాలుగేళ్ల జగన్ పాలన ఎలా ఉందంటే మేకల మందకు తోడేళ్ళు కాపాలా కాసినట్లు వుంది. పరిపాలనలో విఫల పాలకుడిగా చరిత్ర కెక్కిన ఘనత సియం జగన్ రెడ్డిదే అని దేశమంతా కోడై కూస్తుంటే. తాము ఏదో నాలుగేళ్లలో చరిత్ర సృష్టించామని చెప్పు కోవడం సిగ్గు చేటు. నాలుగేళ్లుగా జగన్ రెడ్డి విధ్వంస పాలనా నిర్వాహకాలు రాష్ట్ర గుండెలపై పెనుకుంపట్లుగా మండుతున్నాయి. అసమర్ధ.అరాచక. అవినీతి.విధ్వంస పరిపాలన రాష్ట్రాన్ని పెను సంక్షోభంలోకి నెట్టింది. జగన్ మూర?ఫు పాలన ఆంధ్రప్రదేశ్ ని అధోగతి పాలుచేసింది. కోటి ఆశలు కల్పింది అధికారంలోకి వచ్చిన జగన్ తన నాలుగేళ్ల పాలనలో ప్రజలకు చేసిన మంచి పని ఒక్కటీ చూపగలరా సజ్జలా?గత నాలుగేళ్లలో 95 శాతం పైగా హామీలు అమలు చేసి నట్లు చెప్పుకోవడం మీ బరితెగింపు అబద్దాలకు నిదర్శనం.నాలుగేళ్ల పాలనపై వైసీపీ నేతలు మాత్రమే సంబరాలు జరుపుకుంటున్నారు తప్ప.ప్రజలెవ్వరూ సంబరాలు చేసుకో లేదు.సజ్జల చరిత్ర సృష్టించామని చెప్పుకోవడం చూస్తే గురివింద సామెత గుర్తుకు వస్తుంది. సంక్షేమ పథకాల ద్వారా జగన్ ప్రజల ఖాతాల్లో లక్షా 90 వేల కోట్లు వేశానని గొప్పలు చెప్పుకుంటున్నారు. మరి ఆస్తి పన్నునుంచి.చెత్త పన్నువరకు.విద్యుత్తు చార్జీలు నుండి.ఆర్టీసీ చార్జీలు ధరలు వరకు. నిత్యవసర ధరలు భారాలు మోపి ప్రజల నడ్డి విరిచి రూ 90 వేలకోట్ల రూపాయలు పన్నులు వేసి ప్రజలను దోపిడీ చేసినందుకు ఎం సమాధానం చెబుతారు?నాలుగేళ్ల పాలనలో ఏ రంగం.ఏ వర్గం అభివృద్ధి చెందిందో చెప్పగలరా?రూ 10 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారు ఒక్క ప్రాజెక్టు అయినా పూర్తి చేశారా?ఒక్క ఎకరం భూమి సాగులోకి తెచ్చారా? ప్రధాన రంగాలు పారిశ్రామిక. వ్యవసాయ. సాగునీటి రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేశారు. అమరావతి రెక్కలు విరిసారు. పూర్తి కావచ్చిన పోలవరాన్ని పుట్టి ముంచారు.పోలవరం నిర్వాసితుల నుగాలికి వదిలేశారు. అయినా సిగ్గు లేకుండా చరిత్ర సృష్టించాం అని చెప్పు కొంటున్నారు. నాలుగేళ్ల పాలనలో జగన్ సాధించిన ఘనకా ర్యం ఏమిటని సగటు వ్యక్తి కూడా ప్రశ్నిస్తున్నారు. అసమర్ధ. అసంబద్ధ. అలసత్వ.అహంకార విధానాల ద్వారా ఆంధ్రప్రదేశ్ ని అదః పాతాళానికి నెట్టడంలో చరిత్ర సృష్టించారా ? టక్కుటమారా విద్యలతో.దగాకోరు విన్యాసాలతో మోసపూరిత ప్రకటనలు ఇస్తూ ప్రజాధనం సొంత మీడియాకు దోచిపెట్టడంలో చరిత్ర సృష్టించారా? కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెచ్చి వందలాది పరిశ్రమలు ఏర్పాటు చేసి లక్షలాది మందికి ఉధ్యోగ అవకాశాలు కల్పిస్తామని నిరుద్యోగ యువతని మోసం చేసి అధికారంలోకి వచ్చి కేసుల కోసం ప్రత్యేక హోదా తాకట్టు పెట్టడంలో చరిత్ర సృష్టించారా? నాలుగేళ్లలో రూ 10 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి ఆంధ్రప్రదేశ్ ను అప్పుల్లో దేశంలో మొదటి స్థానంలో నిలపడంతో చరిత్ర సృష్టించారా? వారం.వారం హస్తిన చుట్టూ.ఆర్ధిక వ్యవస్థల చుట్టూ తిరుగుతూ అప్పుల కోసం బిచ్చం ఎత్తు కొవడంలోచరిత్ర సృష్టించారా? నాలుగేళ్లుగా హైకోర్టు. సుప్రీం కోర్టులతో దాదాపు 300 లకు పైగా చివాట్లు తినడంలో చరిత్ర సృష్టించారా? మీ పాలన లో మహిళల భధ్రత గాలిలో దీపమై అత్యాచారాలకు. సామూహిక అత్యాచారాలకు. అఘాయిత్యాలకు ఆంధ్రప్రదేశ్ ను అడ్డాగా మార్చడంలో చరిత్ర సృష్టించారా? చట్టం కాకుండా దిశ బిల్లు.దిశ పోలీస్ స్టేషన్ .దిశ వాహనాలు.దిశయాప్ లు అంటూ మహిళలను మభ్యపెట్టడంలో చరిత్ర సృష్టించారా? 8 సార్లు విద్యుత్తు చార్జీలు పెంచి ప్రజలపై రూ 50 వేల కోట్లకి పైగా భారం వెయ్యడంలో చరిత్ర సృష్టించారా? అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలులోకి తెస్తామని ఉధ్యోగులను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక అవగాహన లేక హామీ ఇచ్చామని ఉద్యోగులను వంచించ డంలో చరిత్ర సృష్టించారా? ప్రజా స్వామ్యాన్ని. రాజ్యాం గాన్ని కాల రాస్తూ. చీకటి జీవో తెచ్చి భావ ప్రకటనా స్వేచ్ఛను.పౌరహక్కులను ఉక్కుపాదం తో అణచి వేయ్యడంలో చరిత్ర సృష్టించారా? , కొన్ని మీడియా వ్యవస్థల పై వివక్షత చూపిస్తూ సొంత మీడియాకు ప్రకటనల ద్వారా రాష్ట్ర ఆదాయం దోచి పెట్టడంలో చరిత్ర సృష్టించారా? అమరావతి పై పగపట్టి అయిదు కోట్ల ప్రజల కలల రాజధాని అమరావతికి మరణశాసనం రాసి మూడు రాజధానులు పేరుతొ మూడు ముక్కల ఆట ఆడి చివరికి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయ్యడంలో చరిత్ర సృష్టించారా? అదనపు అప్పులకోసం వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగించి ఉచిత విద్యుత్తు పదకానికి మంగళం పాడుతూ రైతుల మెడకు వురి బిగించడంలో చరిత్ర సృష్టించారా? ప్రాధాన్యతా రంగమైన వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టడంలో.రైతు ఆత్మహత్యల్లో ఆంధ్ర ప్రదేశ్ ను దేశం మూడో స్థానంలో.కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలో రెండవ స్థానంలో నిలవడంలో. అరకొర రైతు బరోసా ఇచ్చి సమస్త రైతు సమస్యలు పరిష్కరించినట్లు పత్రికా ప్రకటనలు ఇస్తూ రైతులను మభ్యపెట్టడంలో చరిత్ర సృష్టించారా? అభివృద్ధి పథంలో పయనిస్తున్న రాష్ట్రంలో అభివృద్ధిని నిలిపి వేసి తరోగమన బాట పట్టించడంలో.కక్ష పూరితంగా.అక్కసు తో పాలిస్తూ రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి ఒక్కరు కూడా రాకుండా. వచ్చిన పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు పారిపోయ్యేలా చెయ్యడంలో చరిత్ర సృష్టించారా? నాలుగేళ్లుగా రాష్ట్రంలో వైసిపి గుండాలు.రౌడీ షీటర్లు. హంతకులు. వైన్ మాఫియా.మైన్ మాఫియా.శాండ్ మాఫియా అందరు కల కలిసి పొలిటికల్ మాఫియాగా ఆవిర్భవించి ప్రజా సంపదను కొల్లగొట్టడంలో చరిత్ర సృష్టించారా? అంచె. లంచెలుగా మద్యనిషేధం చేస్తామని హామి ఇచ్చి అధికారంలోకి వచ్చాక నాసిరకం మద్యంతో ముంచెత్తి సామాన్యుల ఇల్లు. వల్లు గుల్ల చేస్తూ ఖజానా నింపుకోవడంలో. స్టార్ హోటళ్ల లో తప్ప మద్యం ఎక్కడా అందుబాటులో ఉండదని ఊదరగొట్టి అధికారంలోకి వచ్చి ప్రస్తుత ప్రజలు తాగే మద్యమే కాకుండా భవిష్యత్‌లో తాగబోయే మద్యాన్ని కూడా తాకట్టు పెట్టి వేలకోట్లు అప్పు తెవడంలో చరిత్ర సృష్టించారా? అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీ గా వున్న 2.30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తానని. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని యువతీ. యువకులను ఋలిపించి అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అయినా ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయకు ండా నిరుద్యోగులను వంచించడంలో చరిత్ర సృష్టించారా ? నాలుగేళ్లుగా ఉపాధి. ఉద్యోగ అవకాశాలూ లేక నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం హైదరాబాద్. బెంగళూరు. చెన్నైకి వెళ్లడంలో చరిత్ర సృష్టించారా? రాజధా నికి అక్కడ భూములు పనికి రావని. ముంపునకు గురి అయ్యే ప్రాంతమని. అది ఒక శ్మశానం అని.ఎడారి అని. కమ్మరావతి అని. అవినీతి అని. బ్రమరా వతి విమర్శించి .ఇప్పుడు ఏకంగా ఆర్-5 జోన్ తెచ్చి రాజధాని మాసర్ ప్లాన్ నే ద్వంసం చెయ్యడంలో చరిత్ర సృష్టించారా? పదుల సంఖ్యలో వందల ఎకరాల్లో రాజప్రాసాదాలు నిర్మించు కున్నారు. పేదలకు మాత్రం. కట్టే ఇళ్లు స్మశానాల్లో. కొండల్లో.గుట్టల్లో సెంటు భూమిలో నివాసయోగ్యంకాని ఇళ్లు స్థలాలు ఇచ్చి వారిని అవమానించడం లో చరిత్ర సృష్టించారా? సొంత బాబా యి వివేకానంద రెడ్డిని గొడ్డలితో నరికి చంపి మొదట గుండె పోటుగా చిత్రిం చి.తర్వాత మాట మార్చి చంద్ర బాబు చంపించారని సొంత మీడియాలో నారాసుర రక్త చరిత్ర అంటూ సొంత మీడియాలో అబద్దాల కథనాలు రాయడంలో చరిత్ర సృష్టించారా? కేసుల నుండి బయట పడెందుకు రాష్ట్ర ప్రయో జనాలు కేంద్రానికి తాకట్టు పెట్టడంలో చరిత్ర సృష్టించారా? చెప్పండి సజ్జల ఎందులో చరిత్ర సృష్టించారో. నాలు గేళ్లుగా రాష్ట్రాన్ని సంపూర్ణంగా సర్వ నాశనం చేసి కూడా చరిత్ర సృష్టించామని సజ్జల చెప్పుకోవడం సిగ్గు చేటు.

## మంత్రులు కాదు రాజ్యాంగేతర శక్తులు

**ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆగ్రహం**

మహానాడు వేదికగా చంద్రబాబు టీడీపీ తొలిదశ మ్యానిఫెస్టో విడుదల చేసిన క్షణం నుండి వైసిపికి మతిభ్రమించి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని. టిడిపి రాజకీయ బిక్షతో ఎదిగిన తమ్మినేని సీతారాం చట్ట సభను నడిపే స్థాయిలో ఉండి విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయటం. బ్లాక్ కమెండోలను తొలగిస్తే చంద్రబాబు ను ఫినిష్ చేస్తామంటూ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో పేట్రేగుతు న్న రాజ్యంగేతర శక్తులకు నిదర్శమని. స్పీకర్ తమ్మినేని వ్యాఖ్యల్లో కుట్ర కోణం ఉందని. చంద్రబాబు నాయుడుకి మరింత భద్రత పెంచాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. దళితుల మీద జరుగుతున్న దాడులు. అత్యాచారాలు. అక్రమ కేసులు మంత్రి మేరుగ నాగార్జున కి కనపడటం లేదని ఎస్సీలకు 28 పథకాలు తొలగించి న జగన్ మోహన్ రెడ్డిని నిలదీసే దమ్ములేదని. నాలుగేళ్ళ లో ఒక్క దళితుడికి అయినా వైసిపి ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇచ్చిందా అని టిడిపి మ్యానిఫెస్టో తొలిదశ మాత్రమేనని ఇంకా చాలా అంశాలున్నాయని అన్నీ అమలు చేసే సత్తా ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడని. దమ్ముంటే ఏడాది ముందు అసెంబ్లీ రద్దు చేసి చూడాలని. గెలిచి పదకాల అమలు చేసి చూపిస్తా మని. మేరుగ నోరు అదుపులో ఉంచుకొని మాట్లాడాలని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య హెచ్చరించారు. టిడిపి ఎన్ టి ఆర్ జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి వెంకట రాధాకృష్ణ మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు



బీసీ నాయకుడు కింజరాపు అచ్చెన్నాయుడు , బుచ్చయ్య చౌదరి మరికొంత నాయ కుల మీద శాసన సభ్యుడు బియ్యం మధుసూదన రెడ్డి వ్యాఖ్యలు జగన్ రెడ్డి ఫ్యాక్షన్ రాజకీయాలకు నిదర్శన మని ఒక సెంటున్నర భూమిలో 15 మంది టిడిపి నాయ కులను పూడ్చి పెడతామంటూ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యల ను తీవ్రంగా ఖండిస్తున్నామని. జగన్ఇచ్చిన హామీలైన అమరావతిలో పది ఎకరాల యాదవ భవన్ నిర్మాణం. ఏడాదికి 15 వేల కోట్ల బీసీ నిధులు హామీ అటక ఎక్కించారని. బీసీల మీద దండయాత్ర చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి చెంచాలను మట్టు బెడతామని రాధాకృష్ణ హెచ్చరించారు.

ప్రత్యేకం

చైతన్యరథం

# డెన్మార్క్‌లో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు





డెన్మార్క్ లో ఘనంగా జరిగిన అన్న ఎన్టీఆర్ శత జయంతి వేడుకులు, మహా నాడు వేడుక లు ఘనంగా జరిగాయి. తెలుగు ప్రజలందరూ అక్కడ ఒక్కటి గ వచ్చి ఆ మహానీయుడు గురించి నెమరువేసుకున్నారు. తెలుగు వాడి ఆత్మగౌరవం మన అన్న గారు అని కొని యాడారు. మహిళామతల్లులు కూడా భారీసంఖ్యలో పాల్గొన్నారు. అలానే అన్న గారు ఆడవారికి సమన హక్కు కలిగించ టం మరియు వివిధ సామజిక అసమాన తలు తొలగించటం, పేదవారికి కూడు గుడ్డ నీడ లాంటి మంచి పథకాలు తీసు కుని రావటం, వెరసి అయన కారణ జన్ముడు అయ్యాడు అని కొనియాడారు. తెలుగు యువత, తెలుగు మహిళా, మరియు వివిధ విభాగాలకు సంబంధిం చిన అందరు ఈ కార్యక్రమా నికి అటెండ్ అయి, చాల చక్కగా జరుపుకున్నారు. ముందుగా కార్ ర్యాలీ తో ఆరంభించారు కార్యక్రమాన్ని ఆ తరువాత వివిధ ప్రసంగాలు అలానే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులని ఆకట్టుకున్నాయి. అన్నగారి సంక్షేమం, రెండు రూపాయలకీ కిలో బియ్యం పథకం, ఒకటేమిటి అయన ఏది చేసిన శ్రీరామా రక్షా ప్రజలకి అని కొనియాడారు. తెలుగు దేశం ఎప్పుడు అధికారం లో వున్నా ప్రజలకి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు లాగా చూసుకునేవారు అని చెప్పారు. ప్రజలకి మొదటి సరిగా పింఛన్ పథకం అన్న గారు తెచ్చారు అని అది ఇప్పుడు అన్ని రాష్ట్రాలు కీ ఒక దిక్సుచి అయింది అని అన్నారు. మహానాడు లో భాగంగా డెన్మా ర్క్ తెలుగు యువత సభ్యులు తీర్మానాలు ప్రవేశపెట్టారు వాటిని టీడీపీ డెన్మార్క్ కార్యవర్గ సభ్యులు ఆమోదించారు. రాబోయే రోజుల్లో నారా చంద్రబాబు సీఎం కావాలి అని అలానే ఆంధ్రులు భవిషత్తు , యువత భవిషత్తు బాగుండాలి అని. మున్ముందు విదేశీ విద్య పథకం ప్రవేశ పెట్టి విద్యార్థులని ఆదుకో వాలి అని పిలుపు ఇచ్చారు. నారా లోకేష్ యువనాయకత్వం లో మన రాష్ట్రానికి ఉజ్వల భవిషత్తు రాబోతుంది అని. యువగలం స్పందన చూస్తుంటే అది అర్థం అవుతుంది అని అన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అద్భుతం గ వుంది అని, అన్ని వర్గాల ప్రజల నుంచి అపూర్వమైన స్పందన వస్తుంది అని పలువురు ఎన్ఆర్ఐలు కొనియాడారు. సైకో పాలన పోయి సైకిల్ పాలనా వచ్చి రాష్ట్రము అభిరుద్ది లో అలానే యువత కీ అవకాశాలు వచ్చి రాష్ట్రము సుభిక్షం గ ఉండాలి అని ముక్త కంఠంతో నినదించారు.

# దక్షిణ ఆస్ట్రేలియాలోని అడిలైడ్ నగరంలో నందమూరి కుటుంబసభ్యుల సమక్షంలో శతజయంతి వేడుకలు











అడిలైడ్ నగరం లో ఎన్ఆర్ఐ టిడీపీ సెల్ ఆధ్వర్యంలో శత జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలు గా నందమూరి వసుంధర దేవి , విశిష్ట అతిధి గా బాలకృష్ణ చిన్న కుమార్తె,నందమూరి ఆడపడుచు తేజస్విని గారు హాజరయ్యారు. వేడుక గా జరిగిన ఈ కార్యక్రమం లో స్థానిక తెలుగువారు అధిక సంఖ్యలో పాల్గొన్ని ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా శత జయంతి ని పురస్కరించుకొని టీడీపీ అడిలైడ్ వారు ప్రత్యేకంగా రూపొందించిన మ్యాగజైన్ ని తేజస్విని కమిటీ సభ్యులు తో కలిసి ఆవిష్కరించారు. అందరికి జ్ఞాపకం గా ఉండేలా ఎన్ఆర్ఐ టీడీపీ సెల్ అడిలైడ్ వారిచే ప్రత్యేకంగా తయారు చేయబడ్డ 6 గ్రాముల వెండి నాణెం ని వసుంధర దేవి రిలీజ్ చేసారు. విశేషమైన ఆలోచన తో ఈ ప్రయత్నం చేయడం పట్ల ఆర్గనైజర్స్ ను అభినందించారు. యువత ఉత్సాహం, సంబరం గా జరుగుతున్న కార్యక్రమం లో..అభిమానులు కోరిక మేరకు వసుంధర దేవి వెంటనే బాలకృష్ణ కి ఫోన్ చేయడం తో కొద్దీ సేపు అయినా వీడియో కాల్ ద్వారా అందరని ఉద్దేశించి ప్రసంగించారు.. స్థానికం గా ఉన్న తెలుగువారు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నడం పట్ల ధన్యవాదములు తెలుపుతూ.. ఇదే ఉత్సాహం తో అందరూ కలిసికట్టుగా ఉంటూ మన రాష్ట్ర భవిష్యత్ గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది అని ఎన్ఆర్ఐ లకు గుర్తు చేసారు. ఈ వేడుక సందర్భంగా నిర్వహించిన పలు సంప్రదాయ సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. చివరిగా అతిధులును ప్రత్యేకంగా తయారు చేయించిన వెండి నాణేలు తో కూడుకున్న మోమెంటం తో పాటు శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా చేసిన ప్రత్యేక అలంకరణ ఏర్పాట్లు . ఎన్టీఆర్ జీవిత ముఖ్య విశేషాలు తో ఏర్పాటు చేసిన గ్యాలరి చూపరలు ను ఆకట్టుకున్నాయి. అన్ని కమిటీల సభ్యులు,వాలంటీర్స్ కష్టం వల్లనే నగరం లో ఎప్పుడు లేని అంత అంగరంగ వైభవం గా శత జయంతి వేడుకను నిర్వహించాం అని టీడీపీ దక్షిణ ఆస్ట్రేలియా ప్రెసిడెంట్ నవీన్ నేలవల్లి తెలిపారు.. ఈ సందర్భంగా సహకరించిన సభ్యులు కు కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియజేసారు.

# జగన్ నాలుగేళ్ల పాలనలో జరిగిన వైఫల్యాలు

## విధ్వంసాలు, విద్వేషాలు, అబద్ధాలమయం : వర్ల రామయ్య



జగన్మోహన్ రెడ్డిగారు 2019 మే30న రాష్ట్రముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. 4ఏళ్లపాలన పూర్తిచేసుకొని 5వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు. ఆయన నాలుగేళ్ల పాలన చూస్తే ఏమున్నది గర్వకారణం? ఎటుచూసినా నేరాలు-ఘోరాలు, లూటీలు, విధ్వంసాలు, విద్వేషాలు, అబద్ధాలు. వీటన్నింటిని కలిపి తననివాసంలో బిక్కుబిక్కుమంటూ గడిపేపరిస్థితి తనకుతానే తీసుకొచ్చుకు న్నారు ముఖ్యమంత్రి. ఎటునుంచి పోలీసులు వస్తారో, సీబీఐవస్తుందో, న న్ను, నాశ్రీమతిని ప్రశ్నిస్తారేమోనన్న అభద్రతాభావంతో అయనఉన్నారు. ముఖ్యమంత్రి ఎందుకు ఈ ఖర్మతెచ్చుకున్నారనే ప్రశ్నకు ఆయనే సమాధానం చెప్పాలి. ఎప్పుడైతే సీబీఐ వివేకాహత్యకేసు అఫిడవిట్లో జగన్మోహన్ రెడ్డిగారి పేరు ప్రస్తావించిందో అప్పుడే ఆయన ముఖ్యమంత్రి పదవికి అనర్హుడని తేలిపోయింది. తాను ముఖ్య మంత్రి కావడానికి ఒకప్రణాళికవేసుకొని 2019 మార్చి 15న ఆయన చేసిన ఒక కార్యక్ర మమే. 4ఏళ్లపాలనతర్వాత కూడా బిక్కుబిక్కు మంటూ ఇంట్లో కూర్చునే విషాదకరమైన పరిస్థితికి కారణమైంది. "వివేకానందరెడ్డి హత్యకేసు జగన్మోహన్ రెడ్డిగారికి ముందేతెలుసు. ఒకఅజ్ఞాతసాక్షి మాదగ్గరఉన్నాడు" అని సీబీఐ హైకోర్ట్ లో అఫిడవిట్ వేసినప్పుడే, నైతికవిలువలు అనేవి ఉండిఉంటే జగన్మోహన్ రెడ్డిగారు ముఖ్యమంత్రిపదవికి రాజీనామాచేసి ఉండేవారు. ఆయన స్థానంలో ఆయనతండ్రిగారు ఉన్నా రాజీనామాచేసి ఉండేవారు.నీలంసంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సిటీబస్సుల్ని జాతీయంచేశారు. ఆ వ్యవహారంపై హైకోర్టుతీర్పుచెబుతూ ఈ విషయంముందేచెప్పి ఉంటేబాగుండేది అని అన్నం దుకు సంజీవరెడ్డి గారు నైతికబాధ్యతవహిస్తూ రాజీనామాచేశారు.

## నాలుగేళ్లలో జగన్ అపరకుబేరుడయ్యాడు : బోండా ఉమామహేశ్వరరావు



" జగన్మోహన్ రెడ్డి తన 4ఏళ్లపాలనలో దేశంలోనే అత్యంత ధనవంతుడైన ముఖ్య మంత్రిగా ఖ్యాతిగడించాడు. 4ఏళ్లలో జగన్ నిర్వాకాలదెబ్బకు రాష్ట్రంలోని పేదలు తిండికోసం పాకులాడే దుస్థితికి దిగజారిపోయారు. జగన్ 4ఏళ్లలో రాష్ట్రంలోని ఒక్కోవ్యక్తిపై రూ.2.40లక్షల అప్పుల భారంమోపాడు. 4ఏళ్లలో ఒక్కోకుటుంబం నుంచి పన్నులరూపంలో రూ.1,51, 450లు లాక్కున్నాడు. ఒక్కోకుటుంబంపై రూ.3.94లక్షల అప్పులభారం మోపాడు. మొత్తంగా జగన్ 4ఏళ్లలో చేసిన దోపిడీదెబ్బకు ఒక్కోకుటుంబం7,86,400రూపాయల అప్పుల్లో మునిగిపో యిం ది. ఒక్కఛాన్స్ అని ప్రజల్ని మోసగించి అధికారంలోకి వచ్చిన జగన్ అపర కుబేరుడు అయ్యాడు. రాష్ట్రంలో 2వేలనోటు కనిపించకపోవడానికి కారణం జగన్మోహన్ రెడ్డే. జగన్ దయతో ఊహించినదాని కంటే ఎక్కువే సంపాదించా మన్న ఆనందంతోనే వైసీపీఎమ్మెల్యేలు, మంత్రులు సంబరాలు చేసుకుంటున్నారు.

## మహిళల మానప్రాణాలకు రక్షణలేకుండా చేశాడు : పంచుమర్తి అనురాధ



4ఏళ్ల జగన్ పాలనపై సంబరాలుచేసుకుంటున్న వారంతా కొన్నిప్రశ్నలకు సమాధానంచెప్పాలి. ఏపీ మహిళలు ఎన్ని కష్టాలు పడుతున్నారో చూసి సంబరాలు చేసుకుంటు న్నారా? కల్తీమద్యంతో మహిళలమానప్రాణాలతో చెలగాటమాడు తున్నందుకు చేసుకుంటున్నారా? లేనిదిశచట్టంతో మహిళల జీవితాల్ని గాలికి వదిలేసినందుకు చేసుకుంటున్నారా? ముఖ్యమంత్రి, మహిళామంత్రులు, మహి ళా ఎమ్మెల్యేలు సాటి ఆడబిడ్డల జీవితాలతో ఆటలాడటం ఎంతవరకు సమంజ సం? దళితమహిళ రాజమహేంద్రవరంలో దిశాపోలీస్ స్టేషన్ ఎదుటే అత్యాచారానికి గురైతే నేటికీ ఎందుకు చర్యలు తీసుకోలేదు? మతిస్థిమితంలేని యువతిపై ప్రభు త్వ ఆసుపత్రిలో అత్యాచారంచేసిన వారిని ఎందుకు శిక్షించలేకపోయారు?దాచే పల్లిలో మైనారిటీబాలికపై ఎమ్మెల్యే అనుచరుడు అత్యాచారంచేస్తే, ఆ బాలికకు ఈ ప్రభుత్వం ఏంన్యాయంచేసింది? జగన్మోహన్ రెడ్డి తల్లిని, చెల్లిని కూడా తరిమేశా డు. ఒకచెల్లి న్యాయంకోసం ఢిల్లీవీధుల్లో, కోర్టులచుట్టూ ఎందుకు తిరుగుతోందో సమాధానం చెప్పండి. శాండ్, ల్యాండ్, మైనింగ్, గంజాయిమాఫియాతో రాష్ట్రాన్ని నాశనంచేసింది నిజంకాదా? యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా వారిజీవితాల్ని గంజాయిమత్తులో ముంచడమేనా వారిని ఉద్ధరించడం? మాటతప్పను, మడమతిప్పను అనిచెప్పిన పెద్దమనిషి మద్యపాననిషేధంలో మాటతప్పాడు. సీపీఎస్ రద్దుపై మడమతిప్పాడు. ఒకఇంట్లో ఎంతమంది చదు వుకునే పిల్లలుంటే, అందరికీ అమ్మఒడి ఇస్తాననిచెప్పి, అధికారం లోకి వచ్చాక ఒక్కరికే ఇస్తాననడం తల్లుల్ని మోసగించడంకాదా? 2.30లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాననిచెప్పి మాటతప్పింది ఈ ముఖ్యమంత్రికాదా? డీఎస్సీ అమలువిషయం లో మాటతప్పింది మీరుకాదా? అమరావతిలో ఇల్లుకట్టు కుంటున్నా ము. డ్వాక్రామహిళలకు సున్నావడ్డీ కింద రూ.10లక్షల రుణమిస్తామనిచెప్పి ఎందుకు మాటతప్పారు? రైతుభరోసాకింద ప్రతిరైతుకి ఏటారూ.12,500లు ఇస్తామ నిచెప్పి రూ.7,500లే ఇస్తూ మాటతప్పారు. కేంద్రం మెడలువంచి తెస్తామన్న ప్రత్యేక హెూదా ఏమైందో సమాధానంచెప్పాలి. కడపఉక్కఫ్యాక్టరీ ఎప్పుడుపూర్తవు తుందో ప్రజలకు చెప్పాలి."

## ఏడాదిలో రాష్ట్రానికి పట్టిన పీడ విరగడైపోతుంది : నక్కా ఆనంద్‌బాబు



"2019 మే 30.. రాష్ట్రానికి చీకటిఅధ్యాయం మొదలైన రోజు. సిగ్గులేకుండా జగన్ ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు, మంత్రులు కేకులుకట్ చేసి సంబరాలు చేసుకుంటు న్నారు. విద్వేషాలు, విధ్వంసాలు, లూటీలు, కుట్రలు, కుయుక్తులుతప్ప ఈ 4 ఏళ్లలో రాష్ట్రానికి ఏం ఒరిగిందని ప్రశ్నిస్తున్నాం. 72శాతం పూర్తైన పోలవరం ప్రాజె క్ట్ ఆగిపోయింది. ప్రతిపక్షాలపై తప్పుడుకేసులు. ప్రశ్నించేవారిపై దాడులు. ప్రజా రాజధాని అమరావతి నాశనం. ప్రజావేదికకూల్చివేతతో మొదలైన ప్రభుత్వం, ప్రాంతాలు, కులాలు, మతాలమధ్య విద్వేషాలు రాజేయడానికే పరిమితమైంది. సంక్షేమపాలన అంటూ బూటకపుసంక్షేమంతో ప్రజలనోళ్లు కొడుతున్నారు. గతం లో ఉన్నపథకాలకే మసిపూసి మారేడుకాయచేస్తూ ప్రజల్ని వంచిస్తున్నారు. ఇ చ్చినమాట ఏవిధంగా తప్పారో చూస్తున్నాం.దశలవారీ మద్యపాననిషేధం అనిచెప్పి, మద్యంవ్యాపారం చేస్తున్న ముఖ్యమంత్రి గా జగన్ చరిత్రలో నిలిచిపోయాడు.కోడికత్తి డ్రామాతో దళితబిడ్డ శ్రీనివాస్ ను జైల్లో మగ్గేలాచేశారు. ఎన్నికలషెడ్యూల్ విడుదలయ్యాక బాబాయ్ హత్య అనే అంత:పురకుట్రతో అధికారంలోకి వచ్చారు.

## అబద్ధాలు, దుష్ప్రచారంలో ఘనుడు : పరుచూరి అశోక్‌బాబు



అబద్ధాలు, దుష్ప్రచారం, మాటతప్పడంపై ప్రపంచంలో ఎక్కడైనా పోటీలుజరిగి తే, జగన్మోహన్ రెడ్డి, అతనిప్రభుత్వమే తొలిస్థానంలో నిలుస్తుంది. దుర్మార్గపు ప్రచారానికి జగన్, వైసీపీ పెట్టిందిపేరు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతికి జైకొట్టి, ముఖ్యమంత్రి అయ్యాక మూడురాజధానులు అనడం జగన్ కే చెల్లింది. రాజధానిలో ఇన్ సైడర్ ట్రేడింగ్ అని దుష్ప్రచారంచేసి, అధికారంలోకి వచ్చాక ఏమీతేల్చలేక చతికిలబడ్డారు. ఉద్యోగులకు సంబంధించిన సీ.పీ.ఎస్ వారంలో రద్దుచేస్తానన్న వ్యక్తి ఇప్పుడు జీ.పీ.ఎస్ అంటు న్నాడు. ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాను.. 2.30లక్షల ప్రభుత్వఉద్యోగాలు భర్తీచే స్తానన్న జగన్, 4ఏళ్లలో ఒక్క ఉద్యోగం ఇచ్చిందిలేదు. యువతజీవితాల్ని నిరాశా నిస్పృహల్లో ముంచేశాడు. తన అధికారాన్ని, ప్రజల్ని, రాష్ట్రాన్ని తాకట్టుపెట్టిమరీ ఒకవ్యక్తిని కాపాడటానికి ఇంతగా దిగజారిపోయిన ముఖ్యమంత్రిని ఇప్పుడే చూస్తు న్నాం. వివేకాహత్యలో చంద్రబాబుప్రమేయం ఉందని, కేసు విచారణను సీబీఐకి అప్పగిం చాలని గగ్గోలుపెట్టి, కోర్టులో పిటిషన్ వేసిన జగన్, ముఖ్యమంత్రి అయిన వెంటనే పిటిషన్ వెనక్కు తీసుకున్నాడు. ఇది మాటతప్పడంకాదా? ఇప్పటికీ అవినాశ్ రెడ్డిని అరెస్ట్ కాకుండాచూడటానికి జగన్ పడుతున్నపాట్లు ప్రపంచక్రిమినల్ చరి త్రలో మరెక్కడా చూడలేము. విజయ్ మాల్యా, నీరవ్ మోదీలకు రెడ్ కార్నర్ నోటీసు లు వచ్చినా, వారు జగన్మోహన్ రెడ్డిలాగా దిగజారిపోలేదు. తన అధికారాన్ని, రాష్ట్రా న్ని, ప్రజల్ని తాకట్టుపెట్టిమరీ ఒకవ్యక్తిని కాపాడటానికి జగన్ లా వారు పాకు లాడ లేదు. ఆఖరికి తనస్వార్థంకోసం తల్లిని, చెల్లిని దూరంపెట్టాడు.అటు కుటుంబం లో, ఇటుపరిపాలనలో అబద్ధాలు, మాటతప్పడం, దుష్ప్రచారం చేయ డమే తననైజమని జగన్ నిరూపించుకున్నాడు. మద్యనిషేధం చేస్తాననిచెప్పి, మద్యం అమ్మకాలపైవచ్చే ఆదాయం 15ఏళ్లకు తాకట్టుపెట్టి, రూ.25వేలకోట్ల అప్పులు తెచ్చాడు.

## ప్రజలకు కోతలు, వాతలే మిగిల్చాడు : మహమ్మద్ నసీర్



ప్రతిపక్షనేతహెూదాలో తనమేనిఫెస్టో బైబిల్, ఖురాన్, భగవద్గీత అనిచెప్పిన జగన్మోహన్ రెడ్డి, ముఖ్యమంత్రి అయ్యాక ప్రతిహామీని తుంగలోతొక్కుతున్నాడు. ఒక్కఅవకాశమిస్తే ప్రజలతలరాతలు మారుస్తానన్న జగన్, 4ఏళ్లపాలనలో ప్రజల కు కోతలువాతలే మిగిల్చాడు. సామాన్యప్రజల జీవనప్రమాణాలు పెంచేచర్యలు తీసుకోకుండా, 4ఏళ్లుగా వారిపై బాదుడుచర్యలకే పరిమితమయ్యాడు. రాష్ట్రంలో 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచాడు. ఆర్టీసీఛార్జీలు పెంచాడు. నిత్యావసరాల ధరలు పెంచాడు. దేశంలో ఏరాష్ట్రంలో లేనివిధంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాడు. చెత్తపరిపాలనతో చెత్తపైపన్నువేశాడు. జనాల్ని మభ్యపెడుతూ, వారిని దోచు కోవడానికే పరిమితమయ్యాడు. రాష్ట్రాన్ని స్మగ్లర్లు, రేపిస్టులు, హంతకులకు అడ్డాగామార్చి, వారికి ముఖ్యమంత్రి పెద్దదిక్కుగా ఉంటున్నాడు. సొంత బాబా య్ ని చంపేస్తే, సిగ్గులేకుండా దాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించాడు. దళితులు, మైనారిటీలు, బీసీలపై దాడులుచేయిస్తూ, పోలీసులసాయంతో దాడిచేసినవారిని కాపాడుతున్న దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. మైనారిటీలకు 4ఏళ్లుగా రూపాయి సాయం చేయకుండా వారికోసం గతప్రభుత్వం అమలుచేసిన అనేకపథకాల్ని రద్దుచేశాడు. 4ఏళ్లుగా దోచుకోవడం, దాచుకోవడం తప్ప రాష్ట్రానికి ఏమీచేయని ముఖ్యమంత్రి పాలనపై ప్రజలువిసిగిపోయారు. తన అనుచరులు, అనుమాయులతో గంజాయి, ఇసుక, మద్యం అమ్మకాలు సాగిస్తూ, ప్రజలసొమ్మును యథేచ్ఛగా దోచుకుంటున్నాడు. యువతపెడదారి పట్టడానికి జగన్మోహన్ రెడ్డే కారణం. టీడీపీ విడుదలచేస్తున్న ఛార్జ్ షీట్ ప్రజల్ని అప్రమత్తం చేయడానికే అని స్పష్టంచేస్తున్నాం."

# సంపాదకీయం

పార్టీ పాటలు

## సాగునీటిపై జగన్ సర్కార్ అలసత్వం

జల వివాదాల్లో జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న అలసత్వ ధోరణి. అస్తవ్యస్త విధానాలతో ముఖ్యంగా రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు వివాదాల సుడిగుండంలో చిక్కుకున్నాయి. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న సరికొత్త వ్యూహాలతో ఏపీ ఎదురుదెబ్బలు తింటూ గింగరాలు తిరుగుతున్నది. పాలమూరుబి రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి తెలంగాణ ప్రభుత్వం నికర జలాలను కేటాయిస్తూ విడుదల చేసిన 246 జీవో ఇందుకు ప్రత్యక్ష తార్కారణంగా చెప్పుకోవాలి. వాస్తవంలో. అయితే తెలంగాణ సాగునీటి పురోగతిని ఆంధ్రప్రదేశ్ తో ఏమాత్రం పోల్చలేము. ఈ రంగంలో ఆ రాష్ట్రం ఎంత ముందు ఉందని చెప్పవచ్చు. తెలంగాణలో ఆ రంగంలో పనిచేసి విశ్రాంతి తీసుకుంటున్న ఇంజనీర్ల అసోసియేషన్ ఎప్పటికప్పుడు కేసీఆర్ కు సలహాలు ఇస్తూ ఉంటుంది. వాటిని కేసీఆర్ కూడా ఎంతో శ్రద్ధగా అమలు చేస్తుంటారు. ఉద్యమ కాలం నుంచి తెలంగాణలో ఇదే పరిస్థితి కొనసాగుతోంది. కానీ ఆంధ్రప్రదేశ్‌లో భిన్నమైన పరిస్థితి నెలకొని ఉంది. చెప్పేందుకు ఎవరు సిద్ధంగా లేరు, అంతకంటే ముందు వినే పరిస్థితి లేదు. ఎంతోమంది సలహాదారులను నియమించు కొని ప్రజాధనాన్ని వృధా చేస్తున్న సర్కార్ సాగునీటి రంగంలో ఎవరిని సలహాదారులుగా నియమించుకో లేదా ఉన్నా వారు చెప్పే సలహాలు ప్రభుత్వ పెద్దలు ఆలకిస్తున్నారు లేదో తెలియదు. 2019లో జగన్ అధికారంలోకి వచ్చాక రాయలసీమ వాసుల్లో కొత్త అసలు చివరించాటి. కెసిఆర్, జగన్ చట్టపట్ట లేసుకొని వ్యవహారాల సాగిస్తున్నందున అంతరాష్ట్ర వివాదాలు సామరస్యంగా పరిష్కారం అవుతాయని అంతా భావించారు. కేసీ కెనాల్ ఆయకట్టు రైతులకు జీవనాడి అయిన గుండ్రేవుల రిజర్వాయర్ పాటు సిద్ధేశ్వర అలుగు, పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ విస్తరణ పనులు చురుకుగా కొనసాగుతాయని ఆశించారు. రాజశేఖర్ రెడ్డి హయంలో టెండర్లు పిలిచి కుంటి నడక సాగించిన ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన గాలేరుబి నగరి రెండో దశ పథకానికి సంబంధించిన పలు టెండర్లు ఒక్క కలంపోటుతో రద్దయి మూడే ళ్లు అవుతున్న పట్టించుకున్న దాఖలాలు లేవు. బచావత్ ట్రిబ్యునల్ తన తీర్పులో మైనర్ ఇరిగేషన్ కింద తెలంగాణ ప్రాంతానికి 89.11 టీఎంసిలు, దిగువన ఉన్న ఏపీకి 22.17 టీఎంసీలు కేటాయించింది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం తనకు కేటాయించిన నీటి నుంచి 45 టీఎంసీలు నికర జలాలను పాలమూరుబి రంగారెడ్డి పథకానికి మళ్ళించింది. పోలవరం పనులు మొదలై నప్పటి నుంచి కృష్ణలో కలిసే 80 టీఎంసీల్లో ఎగు భాగంలోని రాష్ట్రాలకు 35 టీఎంసీలు వాడుకోవాలని, మిగిలిన 45 టీఎంసీలు సాగర్ ఉన్న ఉమ్మడి ఏపీ వినియోగించుకోవాలని గోదావరి ట్రిబ్యునల్ తీర్పు చెప్పినందున రాష్ట్ర విభజన తర్వాత తమది ఎగువ రాష్ట్రమని, అందువల్ల మొత్తం 45 టీఎంసీల సాగునీ రు తనకే దక్కాలంటూ వాటిని పాలమూరు రంగారెడ్డి పథకానికి నికరజలా లుగా మొత్తం టిఎంసిలు చూపించి డిపిఆర్ సమర్పించింది. ఇంత జరిగిన తర్వాత గాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మేల్కొనలేదు. అయితే తెలంగాణ కేటా యింపు చేసుకోవడం సరికాదని బ్రిజేష్ ట్రిబ్యునల్ ముందు మధ్యంతర దాఖ లు చేసింది మార్చిలో జరిగిన ట్రిబ్యునల్ విచారణలో తాను మధ్యంతర అఫిడ విట్ ను పరిగణనలోకి తీసుకోలేమని తేల్చి చెబుతూ నీటి కేటాయింపులు జరిగిపోయాయని, తన బాధ్యత కేవలం పంపిణీ పంపిణీ కాకుండా మిగిలి ఉన్న జనాలను కేటాయించడమేనని తేల్చి చెప్పేసరికి ఏపీ అధికారులు కళ్ళు తేలేశారు.

## జగన్ క్విడ్ ప్రోకో..విద్యుత్ రంగం రివర్స్

ఒక రాష్ట్రం లేదా దేశ పురోగతిలో ప్రధానంగా ఇంధన రంగం, విద్యుత్ రంగం, జల వనరులు, రవాణా వంటి మౌలిక వ్యవస్థలలో అభివృద్ధి ప్రముఖ పాత్ర పోషిస్తుంది. విద్యుత్ రంగాన్ని తరచుగా పారిశ్రామిక రంగానికి సహాయక వ్యవస్థగా చూస్తారు. విద్యుత్తు ప్రాముఖ్యత పరిశ్రమల వల్ల మాత్రమే కాదు, సామాన్య ప్రజలకు కూడా నిత్య జీవితంలో విద్యుత్ నిరంతర అవసరం. విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడపాలంటే విద్యుత్ రంగంలో పురోగతి సాధించడం ఆవశ్యకం అనే లక్ష్యంతో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు రెండవ తరం విద్యుత్ సంస్కరణలు ప్రారంభించి రాష్ట్ర విభజన సమయంలో ఉన్న 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ లోటును వంద రోజులలో అధిగమించిన విజనరీ చంద్రబాబు నాయుడు. కేంద్రం ప్రవేశపెట్టిన ఉదయ్ పథకం అమలు చేసి అప్పుల్లో కూరుకు పోయిన డిస్కంల అప్పుల భారం తగ్గించారు. పునరుత్పాదక ఇంధన రంగాలైన పవన, సౌర విద్యుత్ ను పెంచేందుకు ఏపి సోలార్ పవర్ పాలసీ-2015, ఏపి విండ్ పవర్ పాలసీ - 2015 ప్రవేశపెట్టి ఉత్పత్తిదారులకు అనేక రాయితీలు ఇచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ పార్క్ ను రాయలసీమలో ఏర్పాటు చేశారు. రూ 36 వేల కోట్ల పెట్టుబడులు సాధించి ఏపిలో విద్యుత్ ఉత్పత్తి సామ ర్థ్యం 9529 మెగావాట్ల నుండి 19080 మెగావాట్లకు పెంచగలిగారు. ఏపి చరిత్ర లో ఇరవై మంది ముఖ్యమంత్రుల హయాంలో 7 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగితే చంద్రబాబు నాయుడు హయాంలో 15 వేల మెగావాట్ల ఉత్పత్తి జరిగింది. ఇన్ని సంస్కరణలు అమలు చేసినా, సబ్సిడీలు ఇచ్చినా 2014 - 2019 మధ్య ఐదేళ్లలో ఒక్క పైసా కూడా విద్యుత్ చార్జీలు పెంచకుండా, నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసి. ఈ రంగంలో 60 పైగా జాతీయ అవార్డులు సాధించిన ఘనత మాత్రం చంద్రబాబు ప్రభుత్వానిదే.

విద్యుత్ రంగాన్ని స్వంత ఆదాయ వనరుగా భావించే జగన్మోహన రెడ్డి 2019 లో అధికారం చేపట్టే నాటికి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మిగులు రాష్ట్రంగా ఉంది. ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి మారుగా టిడిపి హయాంలో చేసుకున్న విద్యుత్ ఒప్పందాల్లో అవినీతి జరిగిందని వాటిని అమలు చేయాల్సిన బాధ్యత తన ప్రభుత్వానికి లేదని విచిత్ర వాదన జగన్ తెరపైకి తెచ్చారు. యూనిట్ రూ 4.20 కి థర్మల్ విద్యుత్ లభిస్తుంటే రూ 4.84 లకు ఒప్పందం చేసుకోవడం ఏమిటని అసెంబ్లీ సాక్షిగా విమర్శిం చారు. రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం కాకుండా రివర్స్ టెండరింగ్ పేరుతో యూనిట్ రూ 2.58 కు ఇవ్వాలని షరతు విధిం చారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాల నుండి వైదొలగడానికి రాష్ట్రానికి అనుమతి ఇవ్వాలని 25 జూలై 2019 న జగన్ ప్రధాని మోడీకి లేఖకు సమాధానంగా కేంద్ర ఇంధన శాఖా మంత్రి ఆర్ కే సింగ్ సవివరంగా తిరిగి లేఖ రాశారు. అందులో డిస్కం ల పరిస్థితినీ పునరుత్పాదక రంగానికి ఆపాదించకూడదని, భూమి విలువ, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, గాలి వేగం వంటి వివిధ కారణాల వలన రాష్ట్రాల మధ్య విద్యుత్ కొనుగోలులో తేడా ఉంటుందని కూడా పేర్కొన్నారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు 25 సం లకు చేసుకోవడం వలన రాష్ట్రానికి లాభమే కానీ నష్టం లేదని, ఒప్పందం ప్రకారం రూ 4.84 కే 25 ఏళ్లపాటు విద్యుత్ లభిస్తుందని, కానీ బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ ప్లాంట్ల నుండి ప్రస్తుతం యూనిట్ రూ 4.20 కి లభిస్తున్నా ప్రతి పది సంవత్సరాలకు రెట్టింపు చెల్లించాలని కూడా తెలిపారు. పి పి ఏ లను ఉల్లంఘిస్తే అంతర్జాతీ యంగా భారత్ విశ్వసనీయత దెబ్బ తింటుందని కూడా హితవు పలికినా వినకుండా విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు ఇవ్వాల్సిన రాయితీలు, బకాయిలను కూడా నిలిపివేసిన ప్రభుత్వ ధోరణి వలన పునరుత్పాదక విద్యుత్ సంస్థలు విద్యుత్ ఉత్పత్తిని సగానికి తగ్గించేశారు. థర్మల్ పవర్ ప్లాంట్ల లో విద్యుత్ ఉత్పత్తి తగ్గించేసారు. వై ఎస్ ఆర్ పాలనలో యూనిట్ రూ 16 కు కొని డిస్కంలకు రూ 6600 కోట్లు నష్టం కలిగించిన బాటలోనే సాగు తోంది జగన్ విధానం. కేవలం చంద్ర బాబును దోషిగా నిలబెట్టాలనే లక్ష్యంతో విజ్ఞత మరచి థర్మల్ పవర్ రూ. 0.64 చౌకగా లభిస్తోందని పిపిఏల మీద, చంద్రబాబు మీద దుష్ప్రచారం చేసిన జగన్ రెడ్డి మిగులు విద్యుత్ రాష్ట్రంలో కృత్రిమ కొరత సృష్టించి 2019-22 మధ్య బహిరంగ మార్కెట్లో సగటున యూనిట్ రూ.8.77 చొప్పున (డిస్కం ల సగటు కొనుగోలు రేటు రూ.4.75) కొనుగోలు చేయడం ద్వారా అదనంగా రూ.6 వేల కోట్లు చెల్లించారు. యూనిట్ రూ. 4.84 కొనుగోలు ఒప్పందం అవినీతి అని నానాయాగీ చేసిన ముఖ్యమంత్రి సెంట్రల్ గవర్నమెంట్ స్టేషన్స్‌లో సగటు యూనిట్ ధర రూ.5.77 చొప్పున 12,843 మిలియన్ యూనిట్లు అందుబాటులో ఉండగా, యూనిట్ రూ. 8.77 ప్రకారం బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేయడంలో ఔచిత్యం ఏమిటో, ఎంత అవినీతి జరిగిందో, ఎంత కమిషన్ దక్కిందో చెప్పగలరా? అధికారంలోకి వస్తే ఒక్క పైసా కూడా విద్యుత్ చార్జీలు పెంచనన్న ఎన్నికల హామీని తుంగలో తొక్కి ఇప్పటికి ఏడు సార్లుగా చార్జీల పెంపు, అదనపు డిపాజిట్ల పేరుతో, స్లాబ్ ల మార్పుతో రూ 10642 కోట్లు, ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ పేరుతో రూ.700 కోట్లు, విద్యుత్ కొను గోళ్ల సర్దుబాటు పేరుతో రూ.3082 కోట్లు, 2014-19 ట్రూఅప్ చార్జీల పేరుతో రూ.3669 కోట్లు, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ 36,261 కోట్లు మొత్తం రూ. 54,354 కోట్ల రుణ భారం ప్రజలపై మోపారు జగన్ రెడ్డి. ఇప్పుడు గృహ,వాణిజ్య, పారిశ్రామిక, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు పేరుతో అవినాష్ రెడ్డి బినామీ కంపెనీ షిర్డీ సాయి ఎలక్ట్రికల్ నుండి రూ.18 వేల విలువగల స్మార్ట్ మీటర్లను రూ. 30 వేలకు కొనుగోలు చేస్తూ దాదాపు రూ.12 వేల కోట్లు కమిషన్ దండు కుంటున్నారన్న విపక్షాల ఆరోపణలకు సమాధానం లేదు. ఇదే కాకుండా సుప్రీం కోర్టు, ఏపిఈఆర్సి నుండి ఎటువంటి ఆదేశాలు లేకున్నా, హిందూజా సంస్థ దాఖలు చేసిన పిటిషన్ పై ఆప్టెల్ ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా హిందూజా నేషనల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ కు ఉత్పత్తి చేయని విద్యుత్ కు స్థిర చార్జీల రూపేనా రూ.2,834 కోట్లు ప్రజాధనాన్ని దోచిపెట్టడం వెనుక క్విడ్ ప్రోకో ఉందని ప్రధాన ప్రతిపక్షం టిడిపి విమర్శిస్తోంది. సెకి నవంబర్, డిసెంబర్ 2020 లో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకి టెండర్లు పిలిస్తే యూనిట్ విద్యుత్ రూ.2 కి, గుజరాత్ ప్రభుత్వం పిలిచిన టెండర్లలో యూనిట్ రూ.1.99 ధరకే బిడ్లు దాఖలు కాగా, అదే సెకీతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యూనిట్ రూ.2.49 కి రాజస్థాన్‌లో స్థాపించిన అదానీ సంస్థ నుండి కొను గోలు చేసేందుకు ఒప్పందం చేసుకో వడం అనేక విమర్శలకు తావిచ్చింది. యూనిట్ విద్యుత్ రూ 2.49 కి కొన్నట్లు ప్రభుత్వం చెబుతున్నా డిస్కం లకు చేరేసరికి దాని ధర రూ.3.50 నుండి రూ.4.50 వరకు పడుతుందని, దీని వలన వచ్చే 25 ఏళ్లలో రాష్ట్ర ప్రజలపై రూ 1.20 లక్షల కోట్ల అదనపు భారం పడుతుందని ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు.



లింగమనేని శివరామప్రసాద్

# ప్రజావాణి

చైతన్యరథం
https://www.telugudesam.org/

వైసీపీ నాలుగేళ్ల పాలనలో అన్ని వర్గాలు తీవ్రస్థాయిలో విసుగెత్తిపోయాయి. మోసపోయిన ఆంధ్రుడికి ఆశాదీపం... పేదవారిని ధనవంతులుగా మార్చే తెలుగుదేశం మహత్తర మానిఫెస్టో... పూర్ టు రిచ్ పథకం కింద పేదలందరికీ భవిష్యత్తు ముఖచిత్రం మారబోతుంది. - వంగలపూడి అనిత



## జగనే అసలైన పెత్తందారు: కొల్లు



రాష్ట్రంలో జగన్‌ను మించిన పెత్తందారు మరెవరూ లేరన మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. తన దోపిడీ లక్షణాన్ని ఎదుటివారికి అంటగట్టడం జగన్ నైజమన్నారు. దేశంలోనే రిచెస్ట్ సి.ఎం అని 'ది ప్రింట్ మ్యాగజైన్' పేర్కొన్నదన్నారు. భారతీ సిమెంట్స్, సండూర్ పవర్, సరస్వతీ పవర్, సాక్షి మీడియా లాంటి 16 భారీ కంపెనీలతో పాటు మరో 50కు పైగా బినామీ షెల్ కంపెనీలు ఉన్నాయన్నారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, ఇడుపులపాయ, పులివెందుల, తాడేపల్లిలలో ఇంద్రభవనాలు లాంటి 6 ప్యాలెస్ లు ఉన్నాయన్నారు. 2004 లో రూ.1.73 కోట్ల ఆస్తి కలిగి హైదరాబాద్‌లో ఉన్న ఇల్లు సైతం అమ్ముకునే స్థితిలో ఉన్న జగన్ 18 ఏళ్లలోనే 3 లక్షల కోట్లకు పడమంత్రంగా పెరగడం పెత్తందారీతనం కాక మరేమిటీ? అని ప్రశ్నించారు. జగన్ రెడ్డిపై 40 క్రిమినల్ కేసులుండగా అందులో 24 సెక్షన్లు 420 కేసులే అన్నారు. కడప ఎంపీ సీటుపై భిన్నాభిప్రాయం వ్యక్తం చేసిన బాబాయిపై గొడ్డలివేటు వేయించడం, నరహంతకుల్ని కాపాడటం పెత్తందారితనం కాక మరేమౌతుంది? తండ్రి ఆస్తిలో న్యాయమైన వాటా అడిగిన తల్లిని, చెల్లిని తరిమేయడం పెత్తందారితనం కాదా? ఎంపీ రఘురామకృష్ణంరాజును కస్టోడియల్ టార్చర్ చేయించి ఆ వీడియో చూసి ఎంజాయ్ చేయడం పెత్తందారీతనం కాదా? ప్రజావ్యతిరేక విధానాలు, కుంభకోణాలు, ప్రశ్నించిన నేతల ఇళ్లను ధ్వంసం చేయించడం, పార్టీల కార్యాలయాలు దగ్ధం చేయించడం పెత్తందారీతనం కాదా? పంచాయతీలు, పురపాలక సంఘాల తీర్మానాలు లేకుండా ఆ సంస్థలకు చెందిన రూ.12 వేల కోట్ల నిధులు దారిమళ్లించడం పెత్తందారీతనం కాదా? అని సూటిగా ప్రశ్నించారు. జగన్‌ను మించిన పెత్తందారు, గజదొంగ దేశంలో మరెవరున్నారు? తన దోపిడీతనాన్ని కప్పిపెట్టుకునేందుకు ఇతరులపై నిందలు వేయడం మానుకోవాలి. దోచుకో, పంచుకో, తినుకో పేటెంట్ జగన్ రెడ్డిదే అన్న విషయాన్ని గుర్తించాలన్నారు.

## వైసీపీకి కాలం చెల్లింది: పంచుమర్తి



వైసిపికి కాలం చెల్లిందని, దుకాణం బంద్ చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఎద్దేవా చేశారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ మహానాడులో చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోతో వైసీపీ నేతలు గింగిరాలు తిరుగుతున్నారన్నారు. అందుకే చంద్రబాబు, లోకేష్ పై పిచ్చి వాగుడు వాగుతున్నారని విమర్శించారు. మాయల ఫకీర్ కారుమూరి నాగేశ్వరరావు తన పని సక్రమంగా చేయకుండా పిచ్చిమాటలు మాట్లాడుతున్నారన్నారు. టిష్యూ పేపర్ వైసీపీ మేనిఫెస్టోనే, ప్రజలు వైసీపీ మేనిఫెస్టోను ఏనాడో చించేశారన్నారు. మంత్రిగా అంబటి రాంబాబు ఏం చేశారన్నారు. మృతుల కుటుంబాలదగ్గర వాటాలు అడిగిన నీచచరిత్ర అంబటిదన్నారు. మంత్రిగా ఏనాడైనా ఏ ప్రాజెక్టు దగ్గరకైనా వెళ్లి సమీక్ష చేశారా? అని ప్రశ్నించారు. పోలవరానికి ఎన్ని గేట్లుంటాయో తెలుసా? సుజల స్రవంతి అడ్రస్ ఎక్కడుందో తెలుసా? అని సూటిగా ప్రశ్నించారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ. 64 వేల కోట్లు ఖర్చు చేసింది చంద్రన్న అని గుర్తు చేశారు. పేదల్ని ధనవంతుల్ని చేస్తామంటే వైసీపీ నేతలు ఎందుకు భయపడుతున్నారని నిలదీశారు. చంద్రబాబు నాయుడి కట్టిన ఇళ్లను పేదలకు పంచకుండా పాడుపెట్టిన నీచుడు జోగి రమేష్ అన్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయంపై నోరెత్తలేని జోగి రమేష్ మా మేనిఫెస్టో గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఒక్క చాన్స్ పేరుతో ప్రజల్ని కోలుకోలేని ఛాన్స్ లేకుండా చేసిన వ్యక్తి జగన్ అన్నారు. మా మ్యానిపెస్టో వెబ్ సైట్‌లో లేదంటున్నారు, మా మ్యానిపెస్టో పేద ప్రజల గుండెల్లో ఉందన్నారు.

## కుట్రదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### డిజిపికి లేఖ రాసిన వర్ల రామయ్య



ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడుపై జరుగుతున్న రాజకీయ కుట్రల్లో భాగమైన దాడులపై సమగ్ర విచారణ చేయించాలని కోరుతూ టిడిపి నేత వర్ల రామయ్య డీజీపీకి లేఖ రాశారు. వైకాపా గూండాల చేత చంద్రబాబు నాయుడిపై దాడిచేసేలా రెచ్చగొడుతున్నారని, ప్రతిపక్షనేతపై దాడులు జరుగుతున్నా పోలీసులు విగ్రహాల్లా చూస్తూ కూర్చుంటున్నారని పేర్కొన్నారు. " చంద్రబాబు నాయుడిపై మొదట దాడి చేస్తామని బెదిరిస్తారు. రెండవ దశలో ఆయన టూర్ రూట్ మ్యాప్ ను ఆధారం చేసుకుని చివరి నిముషంలో కౌంటర్ ప్రోగాంలకు ప్లాన్ చేస్తారు. మూడవ దశలో వైసిపి రౌడీలను, గూండాలను, అసాంఘిక శక్తులను కూడగట్టి చంద్రబాబు నాయుడి కాన్వాయ్‌ను వెంబడించి గందరగోళం సృష్టిస్తారు. నాలుగవ దశలో వైసిపి గూండాలతో చంద్రబాబు నాయుడు కాన్వాయ్, తెలుగుదేశం పార్టీ మద్దతుదారులపై రాళ్ల దాడి చేయిస్తారు. చివరి దశలో పోలీసులు టిడిపి నాయకులు, కార్యకర్తలపై బలమైన సెక్షన్లు ప్రయోగించి కేసులు పెడుతారు." అని లేఖలో పేర్కొన్నారు.

తాజాగా మే 29 న గౌరవ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం శ్రీకాకుళం, ఆముదాల వలస మీటింగ్ లో చంద్రబాబు నాయుడికి ప్రాణహాని ఉందని బెదిరించారన్నారు. స్పీకర్ తమ్మినేని హెచ్చరికల వెనుక చంద్రబాబు నాయుడిపై పెద్ద కుట్రకు ప్లాన్ చేశారని అర్థమౌతోందన్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షనేత భద్రతపై సునిశిత నిఘా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



ఎన్.ఆర్.ఐ టీడీపీ యూకే టీం సహకారంతో టీడీపీ యూకే ప్రెసిడెంట్ వేణు మాధవ్ పోపూరి ఆధ్వర్యంలో శకపురుషుని శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లండన్‌లో 100 చదరపు అడుగుల భారీ కేక్‌కు కట్ చేశారు టిడిపి శ్రేణులు.




## టిడిపి మేనిఫెస్టో చరిత్రలో నిలిచిపోతుంది: వైవీబీ

పేదల, మహిళల, రైతుల, యువత కోసం నారా చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో చరిత్రలో నిలిచిపోతుందని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వైవీబీ.రాజేంద్రప్రసాద్ అన్నారు. రాజమహేంద్రవరం మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టోకి మద్దతుగా ఉయ్యూరులోని సుందరమ్మ పేట నుంచి మెయిన్ సెంటర్లోని రింగ్ వరకు భారీ తెలుగుదేశం జెండాలు చేతపట్టి వై.వి.బి. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. చంద్రబాబు నాయకత్వం, రాజేంద్రప్రసాద్ నాయకత్వం వర్ధిల్లాలని, మేనిఫెస్టో వర్ధిల్లాలని నినాదాలు చేశారు. చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ అక్క చెల్లెమ్మల కోసం, రైతుల కోసం, యువత కోసం, పేద,బడుగు, బలహీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ



చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టో చూస్తుంటే జగన్, వైసిపి నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, తెలుగుదేశం పార్టీ పేదల పక్షపాతని ఈ మేనిఫెస్టో ద్వారా మరోసారి రుజువైందన్నారు. కేవలం ఈ మేనిఫెస్టో ఇంటర్వెల్ ముందు పార్టేనని, రేపు దసరాకి విడుదల చేయబోయే మేనిఫెస్టో వైసీపీ నాయకుల దిమ్మ తిరిగిపోయే విధంగా ఉంటుందని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు మండల పార్టీ మాజీ అధ్యక్షులు వేమూరి శ్రీను, తెదేపా సీనియర్ నాయకులు కుప్పాల అంజిబాబు, ఎలమంచిలి చిన్నబ్బాయి, బీసీ సగర సాధికార రాష్ట్ర అధ్యక్షుడు జంపన వీర శ్రీనివాస్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి రాజులపాటి ఫణి, ఉయ్యూరు మండల తెలుగు యువత అధ్యక్షులు కోడె హరీష్, తెదేపా నాయకులు గుర్రం నాని, జయరాజు,ఆకునూరు సర్పంచ్ వసంత కుమార్, తెదేపా సీనియర్ నాయకులు జంపాన శీను, బొర్రా సుబ్బారావు, మాజీ ఎంపీటీసీ మోదుగు మూడు కుటుంబరావు, నడిమింటి పైడయ్య, అనిల్, షఫీ,గపూర్,రఫీ,దాంద్ భాషా,సాంబశివరావు,బాలాజీ,లంకె అప్పలనాయుడు, జగరోతు లక్ష్మణ, జంపాన తేజ,శ్యామల రావు, సలీం మరియు పెద్ద ఎత్తున తేదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



“ మహా వికాస్ అఘాడి అగ్ర నేతలు రానున్న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నాయి. దీనికి మేము మద్దతిస్తున్నాం. మహా వికాస్ అఘాడిలో ఉన్న పార్టీలు ఒంటరిగా ఎన్నికల్లో పోటీ చేసి గెలవలేవన్నది వాస్తవమని, దీన్ని మనమందరం అంగీకరించాలి. - పవార్

# మా పతకాలను గంగలో కలిపేస్తాం.. రెజ్లర్ల హెచ్చరిక

భారత రెజ్లర్ల సమాఖ్య మాజీ అధ్యక్షుడు, ఎంపీ బ్రిజ్ భూషణ్‌కు వ్యతిరేకంగా ఆందోళన కొనసాగిస్తున్న రెజ్లర్లను ఇటీవల పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆదివారం కొత్త పార్లమెంటు భవనం వద్దకు ర్యాలీగా వెళ్లేందుకు సిద్ధం కాగా వారిని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు.. దీక్ష కోసం ఇకపై జంతర్ మంతర్ వద్దకు అనుమతించబోమని ఢిల్లీ పోలీసులు స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ఆదివారం నాటి పరిణామాలపై ఆవేదన వ్యక్తం చేస్తూ.. రెజ్లర్లు మంగళవారం కీలక ప్రకటన చేశారు. తాము సాధించిన పతకాలకు ఎటువంటి అర్థం లేకుండా పోయిందని.. వాటిని నేటి సాయంత్రం హరిద్వార్‌లోని 'గంగా నది'లో కలిపేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఇండియా గేట్ వద్ద ఆమరణ




నిరాహార దీక్షకు కూర్చుంటామని హెచ్చరించారు. 'మే 28న జరిగిన పరిణామాలను అందరూ చూశారు. శాంతిపూర్వకంగా నిరసన చేపడుతున్న మాపై పోలీసులు దారుణంగా వ్యవహరించారు. పైగా మాపైనే కేసు బనాయించారు. మహిళా క్రీడాకారులు తమకు న్యాయం చేయాలని కోరడం తప్పా? దేశం తరఫున తాము పతకాలు ఎందుకు సాధించామా? అని అనిపిస్తోంది. ఇప్పుడు వాటికి ఎటువంటి అర్థం లేకుండా పోయింది. వాటిని తిరిగి ఇవ్వడం మరణంతో సమానం.

కానీ, ఆత్మాభిమానాన్ని చంపుకొని బతకడం కష్టం. రాష్ట్రపతి, ప్రధానికి పతకాలను తిరిగి ఇచ్చేద్దామన్నా.. మనసు ఒప్పుకోవడం లేదు. వారిద్దరూ మా సమస్యలను పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో సాయంత్రం హరిద్వార్ వద్ద పవిత్ర గంగా నదిలో వాటిని కలిపేయనున్నాం. ఈ పతకాలే మా ప్రాణం.. ఆత్మ. అందుకే.. వాటిని గంగలో కలిపేశాక ఇండియా గేట్ వద్ద ఆమరణ నిరాహార దీక్షకు దిగుతాం' అని రెజ్లర్ బజరంగ్ పునియా ఓ ట్వీట్ చేశారు.

# పుణ్య తీర్థానికి వెళ్తూ పుణ్యలోకాలకు!

**లోయలో పడిన బస్సు, 10 మంది మృతి**

**వైష్ణోదేవి ఆలయ సందర్శనకు వెళ్తున్న యాత్రికులు**

**57 మందికి గాయాలు, ఇద్దరి పరిస్థితి విషమం**

**యాత్రికుల్లో బిహారీలు ఎక్కువమంది**

జమ్ము-కశ్మీర్‌లో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వైష్ణోదేవి యాత్రికులతో వెళ్తున్న డబుల్ డెక్కర్ బస్సు జారిపడి రైలింగ్‌లోకి దూసుకెళ్లి లోయలో పడింది. ఈ దుర్ఘటనలో పదిమంది యాత్రికులు మృతిచెందారు. మరో 57 మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ శశిసూదన్ తెలిపారు. దీంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశమున్నదిని అధికారులు అంటున్నారు. అమృత్‌సర్ నుంచి కత్రాకు వెళ్తున్న బస్సు ఝజ్జర్ కోట్లీ ప్రాంతంలో ప్రమాదానికి గురైందని అధికారులు తెలిపారు. కత్రా త్రికూట కొండలపై ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రాన్ని సందర్శించే యాత్రికుల కోసం ఒక బేస్ క్యాంప్. 'ఝజ్జర్ కోట్లీ వంతెన వద్ద ప్రమాదం జరిగిందని, పదిమంది మరణించారని, సంగతి తెలియగానే సహాయక బృందాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయని జమ్మూ సీనియర్ పోలీసు సూపరింటెండెంట్ చందన్ కోహ్లీ తెలిపారు. స్థానికులు, సీఆర్పీఎఫ్, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన 57 మందిని జమ్మూలోని జీఎంసి ఆసుపత్రిలో చేర్పించారు. మరణించిన పదిమందిలో ఎనిమిది మంది అక్కడికక్కడే మృతిచెందగా, ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగా మరణించారని ప్రిన్సిపాల్ సూదన్ తెలిపారు. ఉదయం 6.30 నుంచి 7 గంటల మధ్య జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై నుంచి జాజర్ కోట్లీ వద్ద నల్లాపై ఉన్న



వంతెనపై నుంచి బస్సు అదుపు తప్పి బోల్తా పడిందని అధికారులు తెలిపారు. చాలా మంది ప్రయాణికులు బిహార్‌లోని లఖిసరాయ్‌కు చెందిన వారని, వారి పిల్లల మతపరమైన కార్యక్రమం కోసం మాతా వైష్ణో దేవికి తీర్థయాత్రలో ఉన్నారని వారు చెప్పారు. ప్రయాణికుల్లో ఒకరైన రవీందర్ పాండే మాట్లాడుతూ బస్సును ఏదో ఢీకొన్నట్లు తాము భావిస్తున్నామని చెప్పారు. బస్సు శిథిలాల కింద మృతదేహాలు చిక్కుకోవడంతో ప్రమాద స్థలం భయంకరంగా కనిపించింది. ప్రమాదాన్ని వివరిస్తూ, బస్సు ఎడమ లేన్‌లో ఉందని, అయితే డ్రైవర్ అదుపు తప్పి బ్రిడ్జి రెయిలింగ్‌ను ఢీకొనడంతో అది కుడి వైపునకు దాటిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ముందు చక్రాలు ఊడిపోయి బ్రిడ్జి ప్యారపెట్‌లో ఇరుక్కుపోయాయి. కత్రాకు ప్రయాణానికి. ఉత్తరప్రదేశ్ (యుపి 81 సిటి 3537) రిజిస్ట్రేషన్ నంబర్‌ను కలిగి ఉన్న వాహనం. ప్రమాదం జరిగిన ప్రదేశానికి దాదాపు రెండు కిలోమీటర్ల ముందు ఎడమవైపు మలుపు తీసుకోవాలి. అయితే డ్రైవర్ దిశను కోల్పోయినట్లు అనిపించిందని ప్రయాణికులు తెలిపారు. బహుశా హైవేకి ఉధంపూర్-శ్రీనగర్ వైపు వెళుతూ ఉండవచ్చు. కాగా, మే 21న జమ్మూ కశ్మీర్‌లోని రియాసి జిల్లాలో మాతా వైష్ణో దేవి యాత్రికులతో రాజస్థాన్‌కు వెళ్తున్న బస్సు బోల్తా పడడంతో 27 ఏళ్ల మహిళ మరణించగా, 24 మంది గాయపడ్డారు.

## సాక్ష్యాలను తారుమారు చేయవచ్చు

**మనీష్ సిసోడియా బెయిల్‌కు ఢిల్లీ హైకోర్టు తిరస్కృతి**



దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఎక్సైజ్ పాలసీ కుంభకోణానికి సంబంధించిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) కేసులో ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాకు ఢిల్లీ హైకోర్టు మంగళవారం బెయిల్ నిరాకరించింది. జస్టిస్ దినేష్ కుమార్ శర్మతో కూడిన సింగిల్ జడ్జి ధర్మాసనం ఈ తీర్పును వెలువరిస్తూ, ప్రభావవంతమైన పదవిని బట్టి సాక్షుల్లో ఎక్కువ మంది ప్రభుత్వ సేవకులే కాబట్టి సాక్ష్యాలను తారుమారు చేయడాన్ని తోసిపుచ్చలేమని పేర్కొంది. ఇప్పుడు రద్దు చేయబడిన ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22 రూపకల్పన, అమలులో అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలపై మనీష్ సిసోడియాను సీబీఐ అరెస్టు చేసింది. సిసోడియాపై వచ్చిన ఆరోపణలు చాలా తీవ్రమైనవని గమనించిన కోర్టు, సాక్షుల ప్రభావాన్ని తోసిపుచ్చలేమని పేర్కొంది. వాదనల సమయంలో సిసోడియా దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను సీబీఐ వ్యతిరేకించింది. 'దరఖాస్తుదారు (సిసోడియా) కార్యనిర్వాహక, కార్యాలయాలు, బ్యూరోక్రాట్‌లతో సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉన్నారు. ఆయన ప్రభావం, పలుకుబడి స్పష్టంగా ఉంది. ఆయన పార్టీ సహోద్యోగులు ఉన్నత పదవుల్లో ఉన్నవారు దర్యాప్తును ప్రభావితం చేయడానికి, దరఖాస్తుదారుని రాజకీయ ప్రతీకారానికి బాధితుడిగా పేర్కొంటూ వాస్తవంగా తప్పుడు వాదనలు చేస్తూనే ఉన్నారని సీబీఐ వాదించింది.

## షిండే వర్గంలోని ఎమ్మెల్యేలో అసంతృప్తి? ఉద్ధవ్ వర్గం

ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యుబిటి) మంగళవారం ప్రత్యర్థి శివసేనకు చెందిన 22 మంది ఎమ్మెల్యేలు, తొమ్మిది మంది ఎంపిల పట్ల బిజెపి 'సవతి తల్లిగా వ్యవహరించడం' కారణంగా ఒత్తిడికి లోనవుతు న్నారని, వారు త్వరలోనే వైదొలగవచ్చని పేర్కొంది. శివసేన ఎంపీ గజానన్ కీర్తికర్ తన పార్టీకి సవతి తల్లిగా వ్యవహరిస్తోందంటూ చేసిన వ్యాఖ్యపై శివసేన (యుబిటి) మౌత్ పీస్ 'సామ్నా' సంపాదకీయం షిండే గ్రూపు ఎమ్మెల్యేలు, ఎంపీలను భారతీయ జనతా పార్టీలో ఖైదీలుగా అభివర్ణించింది. ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (అప్పుడు అవిభక్త) బిజెపితో (2019లో) బంధాన్ని తెంచుకున్నట్లు అదే 'సవతి తల్లి చికిత్స' కారణంగా భరించలేనిదిగా మారిందని, దాని భద్రత, ఆత్మగౌరవం కోసం కూడా పేర్కొంది.

## మణిపూర్ పోలీస్ ఆపరేషనల్ కమాండర్ రాజీవ్ సింగ్!

1993 బ్యాచ్ ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్) అధికారి రాజీవ్ సింగ్, మణిపూర్ పోలీస్ ఆపరేషనల్ కమాండర్‌గా నియమితులయ్యే అవకాశం ఉంది. అతని కేడర్‌ను పత్యేక కేసుగా మార్చడం ద్వారా హింసతో దెబ్బతిన్న ఈశాన్య రాష్ట్రానికి బదిలీ చేయాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశించింది. న్యూఢిల్లీలోని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ప్రధాన కార్యాలయంలో ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఆపరేషన్స్)గా నియమితులైన సింగ్, త్రిపుర క్యాడర్ అధికారిగా ఐపీఎస్‌లో చేరారు. మణిపూర్ పోలీస్ ఆపరేషనల్ కమాండర్‌గా సింగ్ బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. మే 3న రాష్ట్రంలో హింస చెలరేగిన తర్వాత మణిపూర్ పోలీస్ చీఫ్ పి డౌంగెల్ ఇళ్లు .. ఇతర ఆస్తులు ధ్వంసమయ్యాయి.

చైతన్యరథం
https://www.telugudesam.org/

కేవలం ఏడాది కాలానికి బ్రిటన్ వచ్చే రీసెర్చ్, పీహెచ్‌డీ విద్యార్థుల కోసమే వీసా నిబంధనలను కఠినతరం చేశాం. అండర్ గ్రాడ్యుయేషన్ విద్య, పరిశోధనల కోసం వచ్చే విద్యార్థులను యూకే ఎల్లప్పుడూ స్వాగతిస్తుంది. చట్టపరమైన వలసలతో బ్రిటన్‌ను ప్రయోజకరమే. - తారిఖ్ అహ్మద్



# మాస్కోపై డ్రోన్ల పిడుగులు!

ఉలిక్కిపడిన రష్యా

భవనాలు ధ్వంసం

కైవ్‌పై దాడిలో ముగ్గురు మృతి

మాస్కోపై సోమవారం డ్రోన్ దాడులు జరగడంతో రష్యా ఉలిక్కిపడింది. అనూహ్యంగా మాస్కోపై డ్రోన్ పిడుగులతో కైవ్ చేసిన దాడితో రష్యా దళాలు అప్రమత్తమయ్యాయి. కైవ్‌కు 755 కిలోమీటర్లు (469 మైళ్లు) దూరంలో ఉన్న మాస్కోపై డ్రోన్ దాడులను రష్యా అసలు ఊహించలేదు. డ్రోన్ల దాడులతో మాస్కో భవనాలు దెబ్బన్నాయని మేయర్ ధ్రువీకరించారు. మంగళవారం రెండుదేశాలు పరస్పరం డ్రోన్ల దాడులతో రెండు దద్దరిల్లాయి. కైవ్‌పై రష్యా దాడులు రోజూ వింటున్నవే అయినా, మాస్కోపై కైవ్ దాడులకు తెగబడడం మాత్రం అనూహ్యమైనది. కాగా, గత 24 గంటల్లో కైవ్‌పై జరిగిన మూడో దాడిలో ఒకరు చనిపోయారు. మంగళవారం ప్రారంభంలో కైవ్‌పై రష్యా డ్రోన్ దాడులు ప్రారంభించింది. సోమవారం పగలు, రాత్రి-సమయ దాడులు జరిపిన



గంటల తర్వా డ్రోన్లు మాస్కోపై గురిపెట్టడం రష్యాను ఉలిక్కిపడేలా చేసింది. అయితే ఈ దాడుల్లో ఎవరికీ గాయాలుగానీ, ప్రాణనష్టంగానీ సంభవించలేదు. కేవలం భవనాలు మాత్రం కొంతమేరకు ధ్వంసమయ్యాయి. మంగళవారం ఉక్రెయిన్‌లోని కైవ్‌ను లక్ష్యంగా చేసుకున్న కనికరంలేని బాంబు పేలుళ్లలో బహుళ అంతస్తుల అపార్ట్మెంట్ భవనం దెబ్బతింది. యార్డ్‌లో పార్కుచేసి ఉన్న కార్లు దెబ్బతిన్నాయి. కాగా, డ్రోన్లు మాస్కోలోని అనేక భవనాలను ఢీకొట్టడంతో స్వల్ప నష్టం సంభవించిందని రష్యా రాజధాని మేయర్ మంగళవారం ప్రారంభంలో చెప్పారు.

నగరంలోని అన్ని అత్యవసర సేవలు సంఘటనలు జరిగిన ప్రదేశంలో ఉన్నాయని మేయర్ సెర్గీ సోబ్యానిన్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరం దక్షిణాన ఉన్న మాస్కో వీధిలో ఉన్న భవనంలోని కొంతమంది నివాసితులను ఖాళీ చేయించారు. మంగళవారం తెల్లవారుజామున నాలుగు నుంచి 10 డ్రోన్లు కాల్చినట్లు రష్యా నివేదించింది. కాగా, కైవ్‌పై దాడి 24 గంటల్లో మూడో దాడిలో ప్రాణభయంతో వీధుల్లో పరుగులు తీస్తున్న ప్రజలు కనిపించారు.

## పాక్ చెరలో మరో మత్స్యకారుడు మృతి

పాకిస్తాన్ జైలులో శిక్ష అనుభవిస్తున్న భారతీయ మత్స్యకారుడు మరణించాడు. పాక్ కస్టడీలో ఒక నెలలో మరణించిన మూడో భారతీయ మత్స్యకారుడు, రెండు నెలల్లో నాలుగోవాడు. పాకిస్థాన్‌లో ఉన్న మరో ముగ్గురు భారతీయ మత్స్యకారుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఖైదీలు శిక్షలు పూర్తిచేసిన తర్వాత కూడా పాకిస్తాన్ తన జైళ్లలో 400 మందికి పైగా భారతీయ ఖైదీలు అక్రమ నిర్బంధంలో ఉన్నారు. సరిహద్దుకు ఇరువైపులా ఉన్న మత్స్యకారుల కథనాన్ని అనుసరిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ జతిన్ దేశాయ్ ఇండియా టుడే టీవీతో మాట్లాడుతూ, 'ఇది విచారకరమైన పరిస్థితి. పాకిస్తాన్ చెరలో ఉన్న భారత జాలర్ల కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. కమ్యూనికేషన్ లేనప్పుడు, పాకిస్తాన్ జైళ్లలో ఉన్న తమ సన్నిహితుల గురించి వారు ఎల్లప్పుడూ ఆందోళన చెందుతారని అన్నారు. భారత్, పాక్ ఖైదీలను తనిఖీ చేయడానికి, విదేశీ వైద్యసాయానికి అనుమతించాలని దేశాయ్ సూచించారు.

## కఠిన చట్టాల అమలులో ఉగాండా

ఉగాండా అధ్యక్షుడు యోవేరి ముసెవెని ప్రపంచంలోని అత్యంత కఠినమైన ఎల్‌జీబీటీక్యు వ్యతిరేక చట్టంపై సంతకం చేశారు. ఇందులో 'తీవ్రమైన స్వలింగసంపర్కానికి' మరణశిక్ష, పాశ్చాత్య ఖండించడం, సహాయ దాతల నుండి ఆంక్షలు విధించడం వంటివి ఉన్నాయి. 30 కంటే ఎక్కువ ఆఫ్రికన్ దేశాల్లో మాదిరిగా స్వలింగ సంబంధాలు ఇప్పటికే ఉగాండాలో చట్టవిరుద్ధమైనవిగానే ఉన్నాయి. అయితే కొత్త చట్టం మరింత ముందుకు వెళుతుంది. ఇది చట్టానికి విరుద్ధంగా 'వరుస నేరస్థులకు' మరణశిక్షను నిర్దేశిస్తుంది. స్వలింగ సంపర్కం ద్వారా హెచ్‌ఐవీ/ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధి గురించి ప్రచారం చేస్తుంది. స్వలింగ సంపర్కాన్ని ప్రమోట్ చేసినందుకు 20 సంవత్సరాల శిక్షను కూడా ఈ చట్టం డిక్రీ చేస్తుంది.

## ఎర్డోగాన్ చారిత్రక విజయం

టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ మళ్లీ అధ్యక్షుడిగా విజయం సాధించారు. తన రెండు దశాబ్దాల పాలనను మరో ఐదేళ్లకు ఆయనకు అధికారాన్నిస్తూ టర్కీ ప్రజలు ఎర్డోగాన్‌కు మద్దతిచ్చారు. తాజా ఎన్నికల ఫలితాలను చూస్తే 2028 వరకు ఆయన అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. టర్కీలో సుదీర్ఘకాలం పనిచేసిన నాయకుడు ఆదివారం నాటి ఓటింగ్‌లో సెక్యులర్ ఛాలెంజర్ కెమల్ కిలిక్‌డరోగ్లును ఓడించడానికి ఆయన ఎంతో శ్రమించాల్సి వచ్చింది. ఫిబ్రవరిలో వినాశనకరమైన భూకంపంతో దేశం అతలాకుతలం కాగా, ఆర్థిక సంక్షోభం దేశాన్ని మరింత కుంగదీసిన నేపథ్యంలో శక్తిమంతమైన ప్రతిపక్షంతో పోరాడడం ఎర్డోగాన్‌కు కత్తిమీద సామేనని భావించారు.

## ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం: ఇమ్రాన్ ధ్వజం



పాక్ ప్రభుత్వం చట్టబద్ధమైన పాలనను తుంగలో తొక్కిందని, ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తోందని మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మండిపడ్డారు. తన పార్టీ పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ)ను నాశనం చేసే ఏకైక ఎజెండాతో పాలక పాకిస్తాన్ ముస్లిం లీగ్ (ఎన్) సంకీర్ణ ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ 'ఫ్రీ పతనం'లోకి వెళుతోందని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం అందించిన చట్ట ప్రభుత్వ పాలనను చెత్తబుట్టలో పడేసిందని, ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని ఇమ్రాన్‌ఖాన్ మండిపడ్డారు. ఈ ప్రకటన ద్వారా ఆయన తన పార్టీ ఎదుర్కొంటున్న ఇక్కట్లు కంటే దేశం పరిస్థితులకే ఎక్కువ ప్రాధాన్యమిచ్చారనే భావం కలిగించేలా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి. నగదు కొరతతో ఉన్న పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ విధ్వంసపు అగాధంలోకి పడిపోతోందని ఆయన అన్నారు.

బహిరంగ మార్కెట్‌లో డాలర్‌ను రూ.315కు విక్రయిస్తున్నారని, గుర్తింపుకార్డు లేని వారికి రూ.320 నుంచి రూ.325కు లభిస్తోందని, అధికారిక, ఓపెన్‌ల మధ్య డాలర్‌కు 30 రూపాయల వ్యత్యాసం ఉందని ఖాన్ చెప్పారు. కాగా, పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ చర్చల ప్రతిపాదనను పాలక కూటమి తిరస్కరించింది.

## 23 మంది ఐఎస్ జీహాదీలకు మరణశిక్ష



భయంకర నేరాలకు పాల్పడిన 23 మంది ఇస్లామిక్ స్టేట్ కార్యకర్తలకు లిబియా మిస్రాటాలోని కోర్టు మరణశిక్ష విధించింది. 320 మంది ఆరోపించిన ఐఎస్ జిహాదీలను విచారించి శిక్ష విధించిన మొదటి బృందం ఇదే. నియంత మోమర్ కడాఫీ పతనం తరువాత ఏర్పడిన గందరగోళంలో ఉత్తర ఆఫ్రికా దేశంలో ఇస్లామిక్ స్టేట్ గ్రూపుతో పోరాడినందుకు దోషులుగా తేలిన 23 మంది జిహాదీలకు లిబియన్ కోర్టు సోమవారం మరణశిక్ష విధించిందని ప్రాసిక్యూటర్ కార్యాలయం తెలిపింది. 2015లో సెంట్రల్ కోస్ట్ సిటీ సిర్టేను ఐఎస్ స్వాధీనం చేసుకుంది. ఆ సమయంలో అధికారంలో ఉన్న ట్రిపోలీ ఆధారిత నేషనల్ అకార్డ్ ప్రభుత్వానికి విధేయు లైన బలగాల ద్వారా మరుసటి సంవత్సరం తరిమివేయడానికి ముందు బలమైన కోటను ఏర్పాటు చేసింది. పశ్చిమ నగరం మిస్రతాలో గత ఆగస్టులో ప్రారంభమైన విచారణ తర్వాత పద్నాలుగు మంది నిందితులకు జీవిత ఖైదు విధించినట్లు ప్రాసిక్యూషన్ ప్రకటన తెలిపింది. నిందితులు పాలస్తీనియన్లు, సూడానీస్, లిబియన్లు. అందరూ డిసెంబర్ 2016 నుంచి కస్టడీలో ఉన్నారు. ఉగ్రవాద గ్రూపులో చేరి హత్యలకు పాల్పడ్డారు. అదే ఆరోపణలకు సంబంధించి మరో తొమ్మిది మందిని కోర్టు దోషులుగా నిర్ధారించింది. వారికి మూడు, 12 సంవత్సరాల మధ్య జైలు శిక్ష విధించింది. ఐదుగురిని నిర్దోషులుగా విడుదల చేసినట్లు ప్రాసిక్యూషన్ ప్రకటన తెలిపింది. అదనంగా కోర్టు ముగ్గురు మైనర్లకు ఒక్కొక్కరికి 10 సంవత్సరాల జైలు శిక్ష విధించింది, సిర్టే కోసం జరిగిన యుద్ధంలో మరణించిన ఐఎస్ వ్యతిరేక యోధుల కుటుంబాలకు ప్రాతినిధ్యం వహించిన న్యాయవాది లోట్ఫీ మోహైచెమ్ చెప్పారు.

## ఫ్లోరిడాలో కాల్పులు: 9మందికి తీవ్ర గాయాలు

### హాలీవుడ్ బీచ్‌లో హాహాకారం

ఫ్లోరిడాలోని హాలీవుడ్ బీచ్‌లో సోమవారం జరిగిన కాల్పుల ఘటనలో ముగ్గురు మైనర్లు సహా తొమ్మిది మంది తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారని, ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారని, సామూహిక కాల్పులు జరిగిన ఎన్. బోర్డ్‌వాక్‌లోని 1200 బ్లాక్‌లో ఒక వ్యక్తి ఇంకా పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు. బాధితులను మెమోరియల్ రీజినల్ హాస్పిటల్, జో డిమాగియో చిల్డ్రన్స్ హాస్పిటల్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. హాలీవుడ్ బీచ్ ఫోర్ట్ లాడర్‌డేల్‌కు దక్షిణాన 17 కిలోమీటర్లు, మయామికి ఉత్తరాన 32 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక ప్రసిద్ధ బీచ్ గమ్యస్థానం. మెమోరియల్ డే సెలవుదినం కారణంగా బీచ్‌కు సాధారణం కంటే ఎక్కువ మంది సందర్శకులు రావడం సహజం.